మీడియాకు సంబంధించిన అన్ని విషయాల కోసం 9246213493
సహాయ
మీడియా సర్వీసు రి.
3-7-255,మన్సూరాబాద్,ఎల్బీనగర్,హైదరాబాద్-68

www.navabhoomi.in | epaper.navabhoomi.in | RNI No:TELTEL:82083

# నవభూమి

అనుక్షణం
ANUKSHANAM
NAVABHOOMI TELUGU DAILY
నవతరం తెలుగు దినపత్రిక
Published from Hyderabad and Vijayawada
ఎడిటర్ : అజీద్

హైదరాబాద్ | 11 శుక్రవారం | అక్టోబర్ 2024 | పేజీలు 8-12 | వెల: రూ.6 | సంపుటి:3 సంచిక: 25


Navabhoomi daily fallows..




# రూ. 3745 కోట్లు

## తెలంగాణకు పన్నుల వాటా విడుదల

- కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు పన్నుల వాటా కింద రూ.1,78,173 కోట్లు
- విడుదల చేసినట్లు కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ వెల్లడి
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రూ.7,211కోట్లు,యుపీకి రూ.31, 962కోట్లు



**న్యూదిల్లీ-నవభూమిబ్యూరో**

కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు పన్నుల వాటా కింద గురువారం నిధులు విడుదల చేసింది. మొత్తం రూ.1,78,173కోట్లు విడుదల చేసినట్టు కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ వెల్లడించింది. ఈ నిధులు ఆయా రాష్ట్రాల్లో అభివృద్ధి ,మూలధన వ్యాయానికి ఊతమిస్తాయని కేంద్రం అభిప్రాయపడింది. కేంద్రం ముందస్తు వాటా రూ.89,086,.50కోట్లతో కలిపి రూ.1,78,173కోట్లు విడుదల చేసింది. ఇందులో తెలంగాణ రాష్ట పన్నుల వాటా రూపంలో రూ.3,745కోట్లు దక్కనున్నాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రూ.7,211కోట్లు విడుదలయ్యాయి.

అత్యధికంగా ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి రూ.31, 962కోట్ల మేరకు కేంద్ర ప్రభుత్వం పన్నుల వాటాగా కేటాయించింది. ఆ తర్వాత బీహార్ రాష్ట్రానికి రూ.17,921కోట్లు కేటాయించింది. మధ్యప్రదేశ్‌కు రూ.13987కోట్లు, మహారాష్ట్రకు రూ.11255కోట్లు కేటాయించింది. ఒడిశాకు రూ.8068కోట్లు, రాజస్థాన్‌కు రూ.10737కోట్లు కేటాయించింది. తమిళనాడుకు రూ.7268కోట్లు, పశ్చిమ బెంగాల్‌కు రూ.13404కోట్లు కేటాయించింది. మిగతా రాష్ట్రాలకు కూడా ఆయా రాష్ట్రాల పన్నుల వాటా మేరకు నిధులు కేటాయించింది.

# మళ్లీ టాప్‌లో భారతీయ కుబేరుడు

- ఫోర్బ్స్ ఇండియా సంపన్నుల జాబితాలో ముకేశ్ టాప్!
- అంబానీ సంపద నికర విలువ ట్రిలియన్ డాలర్లు
- అంబానీ సంపద 108.3 బిలియన్ డాలర్లు
- 2వ స్థానంలో 116 బిలియన్ డాలర్లతో గౌతమ్



**ముంబై-నవభూమి:** ప్రముఖ పారిశ్రామికవేత్త ముకేశ్ అంబానీ మళ్లీ ఇండియా సంపన్నుల జాబితాలో మొదటి స్థానానికి చేరుకున్నారు. ఫోర్బ్స్ ఇండియా విడుదల చేసిన టాప్-100 సంపన్నుల్లో ప్రథమ స్థానంలో నిలిచారు. ఆయన సంపద నికర విలువ ట్రిలియన్ డాలర్లు దాటిందని ఫోర్బ్స్ నివేదిక పేర్కొంది. ప్రస్తుతం ముకేశ్ అంబానీ సంపద 108.3 బిలియన్ డాలర్లుగా ఉంది. కాగా 116 బిలియన్ డాలర్లతో గౌతమ్ అదానీ రెండో స్థానంలో ఉన్నారు. సావిత్రి జిందాల్ మూడో స్థానంలో, శివ నాడార్ నాలుగో స్థానంలో, దిలీఫ్ షంఘ్వీ ఐదో స్థానంలో ఉన్నారు.

## సాహిత్యంలో హాన్ కాంగ్‌కు

# నోబెల్ పురస్కారం



**స్వీడన్-నవభూమి:** సాహిత్యంలో ఈ ఏడాది నోబెల్ బహుమతి దక్షిణ కొరియా రచయిత్రి హాన్ కాంగ్‌ను వరించింది. మానవ జీవితంలోని దుర్బలత్వంతోపాటు చారిత్రక విషాదాలను ఆమె.. తన రచనల్లో కళ్లకు కట్టారని రాయల్ స్వీడిష్ అకాడమి గురువారం వెల్లడించింది. ఇప్పటికే వైద్య రంగంతోపాటు రసాయన, భౌతిక శాస్త్రాల్లో నోబెల్ బహుమతుల విజేతల పేర్లను నిర్వాహకులు ప్రకటించారు.రసాయన శాస్త్రంలో ఈ ఏడాది నోబుల్ బహుమతి ముగ్గురిని వరించింది. యూఎస్‌కు చెందిన డేవిడ్ బేకర్‌తోపాటు బ్రిటన్‌కు చెందిన డెమిస్ హస్సాబిస్, జాన్ జంపర్‌కు ఈ పురస్కారం దక్కింది. ప్రోటీన్ల ఆవిష్కరణలో వీరు చేసిన కృషికి ఈ పురస్కారానికి ఎంపిక చేసినట్లు రాయల్ స్వీడిష్ అకాడమి బుధవారం వెల్లడించిన సంగతి తెలిసిందే.ఇక ఈ ఏడాది భౌతిక శాస్త్రంలో నోబెల్ బహుమతి జాన్ హెూప్‌ఫీల్డ్, జెఫ్రీ హింటన్‌లకు దక్కింది. వీరిద్దరు కృత్రిమ నాడీ వ్యవస్థలతో మెషీన్ లెర్నింగ్‌ను సాధ్యం చేసేలా సిద్ధాంతపరమైన ఆవిష్కరణలకు రూపకల్పన చేశారు. దీంతో వీరిని భౌతిక శాస్త్రంలో నోబెల్ బహుమతికి నిర్వాహకులు ఎంపిక చేశారు.అమెరికాకు చెందిన శాస్త్రవేత్తలు విక్టర్ ఆంబ్రోస్, గ్యారీ రువ్‌కున్‌లకు నోబెల్ పురస్కారం దక్కింది. మైక్రో ఆర్ఎన్ఏ ఆవిష్కరణతోపాటు జన్యు నియంత్రణలో దాని పాత్రను వీరిద్దరు వివరించారు.

# బెంగళూరు తరహాలో హైడ్రా

- ప్రజలందరి భాగస్వామ్యంతోనే చెరువులకు పునరుజ్జీవనం
- పర్యావరణ పరిరక్షణకు చెరువు తల్లి లాంటిది
- తాగు, సాగు నీరందించే చెరువులు పట్టణీకరణతో కనుమరుగు
- బెంగుళూరులో 35 చెరువుల పునరుద్ధరణ తరహాలో హైడ్రా

2




**హైదరాబాద్-నవభూమిబ్యూరో**

ప్రజలందరి భాగస్వామ్యంతోనే చెరువులకు పునరుజ్జీవనం కల్పిస్తామని హైడ్రా కమిషనర్ ఏ.వి.రంగనాథ్ స్పష్టం చేశారు. పర్యావరణానికి చెరువలే ఆదరువు అని స్పష్టం చేశారు. పర్యావరణ పరిరక్షణకు చెరువు తల్లి లాంటిదని ఆయన అభివర్ణించారు. తాగు, సాగు నీరందించే చెరువులు పట్టణీకరణతో

# మీ జమిలి మాకొద్దు

- జమిలి ప్రతిపాదన అప్రజాస్వామికం
- జమిలి ఎన్నికలు మానుకోవాలి
- కేంద్రాన్ని కోరిన కేరళ అసెంబీ
- రాష్ట్ర అసెంబ్లీ తీర్మానం ఆమోదం

2



**తిరువనంతపురం-నవభూమిబ్యూరో**

ఒకే దేశం , ఒకే ఎన్నికలు (జమిలి ఎన్నికలు) నిర్ణయం మానుకోవాలని కేరళ అసెంబ్లీ కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు గురువారం రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం ఆమోదించారు.

జమిలి ఎన్నికలపై ఏర్పాటు అయిన కోవింద్ కమిటీ నివేదికను ఇటీవలే కేంద్ర ప్రభుత్వం ఆమోదించింది. ఈ మేరకు సాధ్యాసాధ్యాలను సానుకూలం చేసుకుని జమిలి నిర్వహణకు కేంద్రంలోని మోడీ ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఈ దశలోనే వామపక్ష కూటమి ప్రభుత్వం నుంచి జమిలి నిర్ణయం ఉపసంహరణకు తీర్మానం వెలువడటం కీలకం అయింది. జమిలి ప్రతిపాదన అప్రజాస్వామికం అని అసెంబ్లీ తీర్మానంతో స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి పినరయి విజయన్ తరపున అసెంబ్లీలో ఈ తీర్మానాన్ని రాష్ట్ర అసెంబ్లీ వ్యవహారాల మంత్రి ఎంబి రాజేష్ ప్రవేశపెట్టారు. దేశంలోని సమాఖ్య విధానానికి ఈ జమిలి ప్రతిపాదన అడ్డంకిగా మారుతుందని తీర్మానంలో ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర అసెంబ్లీలో బిజెపికి ఇప్పుడు ఎమ్మెల్యేల ప్రాతినిధ్యం లేదు. అన్ని పక్షాల మద్దతుతో జమిలి వ్యతిరేక తీర్మానం ఆమోదం పొందింది. జమిలి ఎన్నికలను వ్యతిరేకిస్తూ తీర్మానం వెలువరించిన తొలి రాష్ట్ర అసెంబ్లీ కేరళనే అయింది. దేశంలోని వైవిధ్యపు సామాజిక, సాంస్కృతిక, రాజకీయ అంతర్లీన లక్షణాలకు జమిలి ప్రక్రియ గండికొడుతుంది. ఎన్నికల వ్యయ భారం తగ్గించేందుకు జమిలి తీసుకువస్తున్నట్లు కేంద్రం ప్రకటించడం అసంబద్ధం అని తీర్మానంలో తెలిపారు. ఎన్నికల వ్యయాన్ని



## కొండా సురేఖపై కెటిఆర్

# పరువు నష్టం దావా

- నాంపల్లి క్రిమినల్ కోర్టులో కెటిఆర్ తరపు న్యాయవాది పిటిషన్ దాఖలు
- బిఆర్ఎస్ నేతలు బాల్క సుమన్, సత్యవతి రాథోడ్, తుల ఉమ, దాసోజు శ్రవణ్‌లను సాక్షులు నమోదు
- దురుద్దేశపూర్వకంగా, అడ్డగోలు వ్యాఖ్యలు చేసిన మంత్రి కొండా సురేఖపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని కేటీఆర్ పిటిషన్

2

**హైదరాబాద్-నవభూమిబ్యూరో**

మంత్రి కొండా సురేఖపైన బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.టి. రామారావు పరువు నష్టం దావా వేశారు. ఈ మేరకు గురువారం నాంపల్లి క్రిమినల్ కోర్టులో కెటిఆర్ తరపు న్యాయవాది పిటిషన్ దాఖలు చేశారు.

బిఆర్ఎస్ నేతలు బాల్క సుమన్, సత్యవతి రాథోడ్, తుల ఉమ, దాసోజు శ్రవణ్‌లను సాక్షులుగా పేర్కొన్నారు. ఎలాంటి ఆధారాలు లేకుండా కేవలం దురుద్దేశపూర్వకంగా, అడ్డగోలు వ్యాఖ్యలు చేసిన మంత్రి కొండా సురేఖపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని, తగిన శిక్ష వేయాలని కోర్టులో కెటిఆర్ తన న్యాయవాదుల ద్వారా కేసు దాఖలు చేశారు. ఇప్పటికే కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలపైన పరువు నష్టం దావా వేస్తానని కెటిఆర్ లీగల్ నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిందే. వారం రోజులలోగా బహిరంగ క్షమాపణ చెప్పాలని కెటిఆర్ తన లీగల్ నోటీసులలో పేర్కొన్నారు. అయితే లీగల్ నోటీస్ గడువు తీరిన నేపథ్యంలో చట్ట ప్రకారం గురువారం కొండా సురేఖ పైన కెటిఆర్ క్రిమినల్ డెఫమేషన్ కేసు నమోదు చేశారు.కొండా సురేఖ గతంలో కూడా అసత్య

# ఈవీఎంలపై పోరు

- ఈవీఎంలపై పోరాటానికి జగన్ సై
- అవసరమైతే కాంగ్రెస్‌తో కలుపుకొని ముందుకు
- కాంగ్రెస్‌ను కుంగదీసిన హర్యానా ఫలితాలు
- ఈసీకి ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ నేతలు
- కాంగ్రెస్‌కు చేరువయ్యేందుకు వైసీపీ మద్దతు

2



**అమరావతి-నవభూమిబ్యూరో**

ఈవీఎంల మీద పోరులో జగన్ కాంగ్రెస్ ఒక్కటవుతారా ? దాంతో ఏదో జరిగింది అంటూ కాంగ్రెస్ పెద్దలు డౌట్లు వ్యక్తం చేయడం మొదలెట్టారు. కాంగ్రెస్ పార్టీ హర్యానాలో అనూహ్యంగా ఓటమి పాలు అయింది. మధ్యాహ్నం వరకూ ఫలితాల తీరు ఒకలా వచ్చి ఆ తరువాత ట్రెండ్ పూర్తిగా మారిపోయింది. ఏకంగా 18 సీట్ల నుంచి బీజేపీ 48కి ఎగబాకి అక్కడ ఫిక్స్ అయింది. కాంగ్రెస్ అయితే మొదట్లో 55 పై దాటి నంబర్ కనిపించింది. ఇక చివరికి చూస్తే 37 దగ్గర ఫిక్స్ అయింది. దాంతో ఏదో జరిగింది అంటూ కాంగ్రెస్ పెద్దలు డౌట్లు వ్యక్తం చేయడం మొదలెట్టారు. నిజానికి హర్యానా ఎన్నికల్లో కాంగ్రెస్ కి ఈసారి ఓట్లూ సీట్లూ బాగా పెరిగాయి. ఆ పార్టీ 40 శాతం ఓటు షేర్ ని సాధించింది. బీజేపీకి 39 శాతం ఓటు షేర్ దక్కింది. కానీ సీట్లలో మాత్రం రెండు పార్టీల మధ్య తేడా పదకొండు సీట్లుగా ఉంది. దీంతో ఏదో జరిగే ఉంటుందని కాంగ్రెస్ సీనియర్ నేత జై రాం రమేష్ నుంచి చాలా మంది అనుమానిస్తున్నారు. రాహుల్ గాంధీ అయితే దీని మీద ఈసీకి ఫిర్యాదు చేస్తామని చెబుతున్నారు. కాంగ్రెస్ వాదనకు ఇండియా కూటమిలో మద్దతు సంగతి పక్కన పెడితే భిన్న అభిప్రాయాలు వినిపించాయి. ఆప్ అయితే మితిమీరిన అతి విశ్వాసంతో కాంగ్రెస్ హర్యానాలో బొక్క బోర్లా పడింది అంటోంది. కాంగ్రెస్ తో కలసి కాశ్మీర్ లో కూటమి కట్టిన

## కొండా సురేఖకు

# నాంపల్లి కోర్టు సమన్లు

- తమ కుటుంబంపై మంత్రి సురేఖ అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ నాగార్జున పరువు నష్టం దావా
- పిటిషన్‌పై విచారణ చేసిన న్యాయస్థానం
- మంత్రి కొండా సురేఖకు నోటీసులు
- 23కు కేసు విచారణ వాయిదా



**హైదరాబాద్-నవభూమిబ్యూరో**

మంత్రి కొండా సురేఖకు నాంపల్లి స్పెషల్ మెజిస్ట్రేట్ కోర్టు నోటీసులు జారీ చేసింది. హీరో అక్కినేని నాగార్జున దాఖలు చేసిన క్రిమినల్ పరువునష్టం పిటీషన్‌పై గురువారం విచారణ జరిగింది. తమ కుటుంబంపై మంత్రి కొండా సురేఖ అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ నాగార్జున పరువు నష్టం కేసు వేశాడు. ఈ పిటిషన్ పై విచారణ జరిగిన న్యాయస్థానం మంత్రి కొండా సురేఖకు నోటీసులు జారీ చేసి విచారణను ఈ నెల 23కు వాయిదా వేసింది. ఈనెల 8వ తేదీన పిటిషన్‌దారుడు నాగార్జున, సాక్షిగా ఉన్న సుప్రియల స్టేట్మెంట్‌ను కోర్టు రికార్డు చేసింది.

కాగా ఈ నెల 23వ తేదీన మంత్రి కొండా సురేఖకు సంబంధించిన న్యాయవాదులు నోటీసులకు సంబంధించి సమాధానం ఇవ్వవలసి ఉంటుంది. సమాధానంకు సంబంధించి కోర్టు పూర్తి స్థాయిలో సంతృప్తి చెందితే ఆ తర్వాత విచారణ చేపడుతుంది. లేదంటే మంత్రి కొండా సురేఖ కోర్టుకు వచ్చి తన స్టేట్ మెంట్ ఇవ్వవలసి ఉంటుంది. ఈ కేసుకు సంబంధించిన అంశంలో మూడో సాక్షిగా వెంకటేశ్వర్లను ఉంచుకోవడం జరిగింది. గురువారం జరిగిన విచారణలో కేవలం సుప్రియ సాక్షి వరకూ చాలంటూ మిగతా వాదనలు కోర్టు పూర్తి స్థాయిలో వినింది.

## బ్యాంకులో అక్రమాలు

# వాస్తవమే!

- 72 ఖాతాల్లోని రూ.28 కోట్లు మాయం!

2

**నరసరావుపేట-నవభూమిబ్యూరో:** పల్నాడు జిల్లా చిలకలూరిపేట, నరసరావుపేట ఐసీఐసీఐ శాఖల్లో అక్రమాలు జరిగినట్లు ఏపీ సీఐడీ నిర్ధరించింది. చిలకలూరిపేట శాఖలో ఖాతాదారుల డబ్బు మళ్లించినట్లు సీఐడీ అదనపు ఎస్పీ ఆదినారాయణ వెల్లడించారు.

72 మందికి చెందిన రూ.28 కోట్లు మాయం చేశారన్నారు. విజయవాడ జోనల్ అధికారి ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టినట్లు తెలిపారు. బ్యాంకు సిబ్బంది, ఖాతాదారులను విచారిస్తున్నామని, బ్యాంకు శాఖలోనూ విచారణ చేస్తామన్నారు.

మోసపోయిన ఖాతాదారులకు చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు అండగా నిలిచారు. బాధితులకు న్యాయం చేయాలని బ్యాంకు అధికారులను ఆయన కోరారు. బాధితులు రెండు నెలలుగా ఫిక్స్‌డ్ డిపాజిట్ల వడ్డీ తమ ఖాతాకు జమ కాకపోవడంతో ఇటీవల బ్యాంకుకు వెళ్లి నిలదీసిన సంగతి తెలిసిందే. ఆ ఫిక్స్‌డ్ డిపాజిట్ల బాండ్లు చెల్లవని.. అందులో నగదు, బంగారం లేదని బ్యాంకు సిబ్బంది చెప్పడంతో హతాశులయ్యారు. మోసపోయామని గుర్తించి,

# అమ్రపాలికు భారీ షాక్

- అమ్రపాలికి ఏపీ క్యాడర్‌కు వెళ్లాలని కేంద్రం ఆదేశాలు!
- తెలంగాణ క్యాడర్లోనే కొనసాగించాలని అమ్రపాలి పెట్టుకున్న దరఖాస్తు తిరస్కరణ
- ఆమెతో పాటు కొంతమంది ఐఏఎస్,ఐపీఎస్ దరఖాస్తుల తిరస్కరణ

2



**హైదరాబాద్-నవభూమిబ్యూరో**

గ్రేటర్ హైదరాబాద్ కమిషనర్ పోస్టుతోపాటు పలు కీలక బాధ్యతలు నిర్వహిస్తున్న ఐఏఎస్ అధికారిణి కాటా అమ్రపాలికి కేంద్ర సిబ్బంది వ్యవహారాల మంత్రిత్వ శాఖ షాక్ ఇచ్చింది. తనను తెలంగాణ క్యాడర్లోనే కొనసాగించాలని పెట్టుకున్న దరఖాస్తును తిరస్కరించింది. ఆమెను విభజన సమయంలో ఆంధ్రప్రదేశ్ కు కేటాయిచారు. ఆంధ్రప్రదేశ్ క్యాడర్లో జాయిన వ్వాలని ఉత్తర్వులు జారీ చేసింది. 2010 బ్యాచ్ కు చెందిన ఐఏఎస్ అధికారిణి అయిన అమ్రపాలి తనను తెలంగాణ స్థానికత ఉన్న అధికారిగా గుర్తించాలని చేసిన విజ్ఞప్తిని తోసిపుచ్చారు. ఖండేకర్ కమిటీ చేసిన సిఫారసుల ఆధారంగా ఆమె ఆంధ్రప్రదేశ్ క్యాడర్కే చెందుతారని కేంద్ర సిబ్బంది వ్యవహారాల మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది.

రాష్ట్ర విభజన తర్వాత సివిల్ సర్వీసు

# ఏపీ నుంచి ఐదుగురు ఐఏఎస్‌లను రిలీవ్ చేస్తూ ఉత్తర్వులు

**అమరావతి-నవభూమిబ్యూరో**

ఏపీ, తెలంగాణ క్యాడర్ విభజనపై కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తెలంగాణ క్యాడర్ కు చెందిన ఐదుగురు ఐఏఎస్ అధికారులను ఏపీ నుంచి రిలీవ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. తమను ఏపీలోనే కొనసాగించాలని ఆ అధికారుల అభ్యర్ధనలను కేంద్రం తిరస్కరించింది. అనంతరాము, ఎస్ఎస్ రావత్, హరికిరణ్, సృజన, శివశంకర్ ఏపీ క్యాడర్ ను కోరుకోగా, కేంద్రం వారికి నో చెప్పింది.

కేటాయించిన క్యాడర్ రాష్ట్రాల్లోనే కొనసాగాలని తన ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. అటు, తెలంగాణ క్యాడర్ లోనే కొనసాగుతామన్న పలువురు ఉన్నతాధికారుల విజ్ఞప్తికి కూడా కేంద్రం అభ్యంతరం చెప్పిన సంగతి తెలిసిందే. దాంతో, తెలంగాణ నుంచి ఆమ్రపాలి, రొనాల్డ్ రాస్ వంటి ఐఏఎస్ లు ఏపీకి రానున్నారు.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in


## పండుగపూట విషాదం.. తండ్రీకొడుకులపై తేనెటీగల దాడి, తండ్రి మృతి



**హైదరాబాద్- నవ భూమి:** తండ్రీ కొడుకులపై తేనెటీగలు దాడి చేయగా.. దవాఖానలో చికిత్స పొందుతూ తండ్రి మృతిచెందాడు కొడుకుతోపాటు మరో ముగ్గురికి తీవ్ర గాయాలైన ఘటన రాజన్న సిరిసిల్లజిల్లా బోయినపల్లి మండలం స్తంభంపల్లిలో గురువారం చోటు చేసుకున్నది. వివరాల్లోకి వెళ్తే.. స్తంభంపల్లి గ్రామానికి చెందిన కందాడి లచ్చిరెడ్డి(61), కందాడి నవీన్‌రెడ్డి తండ్రీకొడుకులు. లచ్చిరెడ్డి రోజువారీ మాదిరిగా గురువారం తన వ్యవసాయ పొలం వద్దకు వెళ్లాడు. పత్తి చేను వద్ద వ్యవసాయ పనులు చేస్తున్నాడు. ఈ క్రమంలో అక్కడ ఓ చెట్టుకు ఉన్న తేనెటీగ తెట్టెపై చెట్టు కొమ్మ విరిగిపడడంతో తేనెటీగలు లేచాయి. సమీపంలో ఉన్న రైతులు కందాడి లచ్చిరెడ్డి, కందాడి నవీన్‌రెడ్డి, అల్లూరి రవీందర్‌రెడ్డి, నోముల రాజిరెడ్డితోపాటు కూలీ సుభాష్‌పై దాడి చేశాయి. స్థానికులు వెంటనే వీరిని వేములవాడలోని ఓ ప్రైవేట్ దవాఖానకు తరలించగా, అక్కడ చికిత్స పొందుతూ లచ్చిరెడ్డి మృతిచెందాడు. మిగిలిన రైతులు చికిత్స అనంతరం ఇంటికి చేరుకున్నారు. కొడుకు నవీన్‌రెడ్డి పుట్టెడు దుఃఖంతో దవాఖాన నుంచి ఇంటికి వచ్చి తండ్రి లచ్చిరెడ్డి అంత్యక్రియలు నిర్వహించాడు. కాగా, పండుగ పూట తేనెటీగల దాడిలో రైతు మృతి చెందడంతో స్తంభంపల్లిలో విషాదఛాయలు అలుముకున్నాయి.



## పువ్వులనే పూజించే అరుదైన పండుగ బతుకమ్మ : కేటీఆర్



**హైదరాబాద్-నవభూమి** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలంగాణ ఆడబిడ్డలకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. పువ్వులతో పూజించడం కాకుండా, పువ్వులనే పూజించే అరుదైన, అపురూపమైన పండగ బతుకమ్మ అని కేటీఆర్ పేర్కొన్నారు.
విభిన్నమైన తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించే గొప్ప వేడుక మన బతుకమ్మ పండుగ అని కేటీఆర్ కొనియాడారు. రంగురంగుల పూలతో బతుకమ్మను పేర్చి.. గత ఎనిమిది రోజుల పాటు తెలంగాణ ఆడపడుచులందరూ భక్తిశ్రద్ధలతో, ఆటపాటలతో సంబురంగా జరుపుకున్న బతుకమ్మ పండగ.. నేడు తొమ్మిదవ రోజుకు చేరుకుంది. తెలంగాణ మహిళలకు, ఆడపిల్లలకు ఎంతో ప్రీతిపాత్రమైన సద్దుల బతుకమ్మ పండుగ నేడు. బతుకమ్మ పాటలతో, కోలాటాలతో రాష్ట్రవ్యాప్తంగా సద్దుల బతుకమ్మ వేడుకలను ప్రజలందరూ వైభవోపేతంగా జరుపుకోవాలని ఆశిస్తూ.. ఆడబిడ్డలందరికీ సద్దుల బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు అని కేటీఆర్ పేర్కొన్నారు.

## బీజేపీ ఆఫీసుకు మల్లారెడ్డి.. ఎందుకు వెళ్లారంటే..

**హైదరాబాద్-నవభూమి** : మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే మల్లారెడ్డి బీజేపీ ఆఫీసుకు వెళ్లారు. అక్కడ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని కలిశారు. కాసేపు ఆయనతో ముచ్చటించారు. అనంతరం అక్కడి నుంచి తిరుగుపయనమయ్యారు. మరి మల్లారెడ్డి బీజేపీ ఆఫీసుకు ఎందుకెళ్లారు? ఏం పని మీద వెళ్లారు? కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని బీజేపీ ఆఫీసులోనే ఎందుకు కలిశారు? అసలేం జరుగుతోంది? ఇవన్ని ప్రశ్నలకు సమాధానం తెలియాలంటే ఈ వార్త మొత్తం చదవాల్సిందే.
ఇటీవలే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే మల్లారెడ్డి.. ఇప్పుడు బీజేపీ ఆఫీసుకు వెళ్లారు. అక్కడ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని కలిశారు. తన మనుమరాలు వివాహానికి రావాల్సిందిగా కిషన్ రెడ్డిని ఆహ్వానించేందుకు ఆయన పార్టీ కార్యాలయం వద్దకు వెళ్లారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి బీజేపీ ఆఫీసులో అందుబాటులో ఉండటంతో.. మల్లారెడ్డి నేరుగా పార్టీ ఆఫీసుకు వచ్చారు. మల్లారెడ్డి, ఆయన అల్లుడు మర్రి రాజశేఖర్ రెడ్డి ఇద్దరు కిషన్ రెడ్డిని కలిసి వివాహ ఆహ్వాన పత్రికను అందజేశారు. తన మనుమరాలు పెళ్లికి రావాల్సిందిగా ఆయన్ను కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని మల్లారెడ్డి కోరారు. ఇటీవలే ఏపీ సీఎం చంద్రబాబును కలిసిన మల్లారెడ్డి.. ఆ తరువాత రోజు సీఎం రేవంత్ రెడ్డిని కలిశారు. ఈ వరుస భేటీలతో ఏదో జరుగుతోందని అంతా అనుకున్నారు. ఎప్పటి నుంచో ఆయన కాంగ్రెస్‌లోకి వెళ్తారనే ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో.. ఈ భేటీలు మరింత ఉత్కంఠ రేపాయి. అయితే, ఈ ప్రచారంపై మల్లారెడ్డి క్లారిటీ ఇచ్చారు. అలాంటిదేమీ లేదని.. తన మనుమరాలు పెళ్లి ఉందని, పెళ్లికి రావాలని ఆహ్వాన పత్రిక అందజేసినట్లు మల్లారెడ్డి క్లారిటీ ఇచ్చారు.

## 20న కేబీఆర్ పార్కులో ప్రజా సంబురాలు



**హైదరాబాద్-నవభూమి** ప్రజా పాలనలో భాగంగా మన సంస్కృతి, వారసత్వ సంపద తెలిసేలా ఈనెల 20న కేబీఆర్ పార్కులో ప్రజా సంబురాలను నిర్వహిస్తున్నామని మేయర్ గద్వాల్ విజయలక్ష్మి తెలిపారు. ఖైరతాబాద్‌లోని జీహెచ్ఎంసీ కార్యాలయంలో బుధవారం ప్రజా సంబురాల నిర్వహణ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నేచర్, కల్చర్, ఆర్ట్, క్రాఫ్ట్, అడ్వెంచర్ తదితర కాంపిటీషన్స్ నిర్వహిస్తారని పేర్కొన్నారు.

## పోలీస్ కస్టడీకి మాజీ తహసీల్దార్ జయశ్రీ



**హుజూర్‌నగర్-నవభూమి:** ప్రభుత్వ భూముల అక్రమ బదలాయింపు కేసులో రిమాండ్‌లో ఉన్న సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ మాజీ తహసీల్దార్ వజ్రాల జయశ్రీని హుజూర్‌నగర్ కోర్టు పోలీసకస్టడీకి అనుమతిచ్చింది. జయశ్రీ 36.23 ఎకరాల ప్రభుత్వ భూమిని జగదీష్ అనే ?'ధరణి' కంప్యూటర్ ఆపరేటర్ కుటుంబసభ్యులకు బదలాయించి దాదాపు రూ.14 లక్షల మేర 'రైతుబంధు' లబ్ధి పొందిన సంగతి తెలిసిందే. జయశ్రీని 5 రోజులు తమ కస్టడీకి అప్పగించాలని పోలీసులు కోరగా.. ఇరువైపు వాదనలు విన్న కోర్టు శుక్రవారం ఉదయం 8.30 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు మాత్రమే ఆమెను పోలీస్ కస్టడీకి అనుమతించారు.
మరోవైపు జయశ్రీ బెయిల్ పిటిషన్‌పై విచారణను సోమవారానికి వాయిదా వేశారు. కాగా, జయశ్రీ భూ దందా వెలుగు చూసిన నేపథ్యంలో భూబదలాయింపులపై జిల్లా ఉన్నతాధికారులు దృష్టి సారించారు. గత ప్రభుత్వ హయాంలో ధరణి పేరుతో జరిగిన భూదందాలను సీరియస్‌గా పరిగణిస్తూ అక్రమ రిజిస్ట్రేషన్లపై జిల్లా రెవెన్యూ ఉన్నతాధికారులు సమాచారం సేకరించే పనిలో పడ్డారు.

## రేపటి నుంచే ఓపెన్ స్కూల్ పరీక్షలు

**సంగారెడ్డి-నవభూమి:** జిల్లాలో ఈ నెల 3 నుంచి ప్రారంభమయ్యే ఓపెన్ స్కూల్ సప్లిమెంటరీ పరీక్షలకు విద్యాశాఖ అధికారులు ఏర్పాట్లు పూర్తిచేశారు. ఈ నెల 9వ తేదీవరకు జరిగే ఈ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు అవసరమైన కేంద్రాలు, సిబ్బందిని నియమించారు. ఎస్ఎస్‌సీ ఉదయం 9 నుంచి 12 గంటల వరకు, మధ్యాహ్నం 2.30 నుంచి 5.30 గంటల వరకు, అదేవిధంగా ఇంటర్మీడియట్ ఉదయం 9 నుంచి 12 గంటల వరకు, మధ్యాహ్నం 2.30 నుంచి 5.30 గంటల వరకు పరీక్ష జరగనున్నది. సంగారెడ్డిలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి, ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఇంటర్మీడియట్ పరీక్ష జరగనున్నది.

## ఎస్సీ వర్గీకరణ తర్వాతే గ్రూప్-1 మెయిన్స్ నిర్వహించాలి..



**హైదరాబాద్-నవభూమి** ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ కోసం ప్రస్తుతం కొనసాగుతున్న నియామకాలకు ఎస్సీ వర్గీకరణ వర్తింపజేస్తామని కాంగ్రెస్ సర్కార్ స్పష్టమైన ప్రకటన చేయాలని ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ డిమాండ్ చేశారు. కమిటీల పేరుతో కాలయాపన చేసి, కమిషన్ల పేరుతో జాప్యం చేసి, ఉన్న ఉద్యోగాలను కొల్లగొడుతాం అంటే మాదిగ జాతి ప్రజలు ఊరుకోరు అని హెచ్చరించారు. ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో మందకృష్ణ మాదిగ మీడియాతో మాట్లాడారు. గ్రూప్-1 పోస్టులకు ఎస్సీ వర్గీకరణ అమలు చేయకపోతే తమ బిడ్డలు పదేండ్లు నష్టపోతారని, ఐఏఎస్‌లుగా అవకాశాలు కోల్పోతారని మందకృష్ణ మాదిగ ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి మాటలను నమ్మే పరిస్థితి లేదన్నారు. ఇప్పటికే ఇచ్చిన నోటిఫికేషన్లకూ వర్గీకరణ చేస్తామని, అవసరమైతే ఆర్డినెన్స్ తీసుకొచ్చి రిజర్వేషన్లు వర్తింపజేస్తామని సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీ వేదికగా ప్రకటించారని మందకృష్ణ గుర్తు చేశారు. అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన మాటను రేవంత్ రెడ్డి మరిచారు. వర్గీకరణ చేయకుండానే డీఎస్సీ పోస్టులు భర్తీ చేశారు. గ్రూప్-1 పోస్టులకు వర్గీకరణ వర్తింపజేయాలి. వర్గీకరణ తర్వాతే గ్రూప్-1 మెయిన్స్, గ్రూప్-2, గ్రూప్-3 పరీక్షలు నిర్వహించాలి. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ 2 నెలల్లో పూర్తి చేయాలని, అప్పటి వరకు కొత్తగా నోటిఫికేషన్లు జారీ చేయొద్దని రేవంత్ ఆదేశించారు. గ్రూప్-1, 2, 3 పరీక్షలు కూడా రెండు నెలలు ఆపి, రిజర్వేషన్లు పూర్తయ్యాకే పరీక్షలు నిర్వహించాలి. వర్గీకరణ చేయకుండా పరీక్షలు నిర్వహిస్తే ఉద్యమిస్తామని మందకృష్ణ మాదిగ హెచ్చరించారు.

## నాగార్జున పిటిషన్‌పై విచారణ.. మంత్రి కొండా సురేఖకు నాంపల్లి కోర్టు నోటీసులు..



**హైదరాబాద్-నవభూమి** రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు నాంపల్లి ప్రత్యేక కోర్టు నోటీసులు జారీ చేసింది. టాలీవుడ్ హీరో నాగార్జున దాఖలు చేసిన పరువు నష్టం కేసులో కొండా సురేఖకు నోటీసులు జారీ చేసినట్లు కోర్టు పేర్కొంది. తదుపరి విచారణను ఈ నెల 23వ తేదీకి కోర్టు వాయిదా వేసింది. నాగార్జున దాఖలు చేసిన పిటిషన్ విచారణ సందర్భంగా.. ఇవాళ రెండో సాక్షి స్టేట్‌మెంట్‌ను కోర్టు రికార్డు చేసింది. ఇప్పటికే నాగార్జున, మొదటి సాక్షి సుప్రియ స్టేట్‌మెంట్‌ను కోర్టు రికార్డు చేసిన సంగతి తెలిసిందే. కొండా సురేఖ తన కుటుంబ గౌరవాన్ని, ప్రతిష్టను దెబ్బతీసేలా నిరాధార వ్యాఖ్యలు చేశారని, చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని నాగార్జున పరువు నష్టం పిటిషన్ దాఖలు చేసిన విషయం విదితమే. సురేఖపై కేటీఆర్ కూడా పిటిషన్ దాఖలు..
నాంపల్లి ప్రత్యేక కోర్టులో రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరువు నష్టం పిటిషన్ దాఖలు చేశారు. కొండా సురేఖపై కేటీఆర్ తరఫు న్యాయవాది ఉమా మహేశ్వర్ రావు కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. తన ప్రతిష్టను దెబ్బతీసేలా కొండా సురేఖ వ్యాఖ్యానించారని కేటీఆర్ తన పిటిషన్‌లో పేర్కొన్నారు. బాల్క సుమన్, సత్యవతి రాథోడ్, తుల ఉమ, దాసోజు శ్రవణ్‌లను కేటీఆర్ సాక్షులుగా పేర్కొన్నారు.

## బెంగళూరు తరహాలో హైడ్రా

(1వపేజీ తరువాయి)ప్రభావాన్ని కోల్పోయాయన్నారు. చాలా చెరువులు కనుమరుగైతే.. ఉన్నవి కొన్ని మురికి కూపాలుగా మారాయని చెప్పారు. ప్రస్తుతం ఆ చెరువులకు పునరుజ్జీవనం ఇచ్చేందుకు హైడ్రా చర్యలు తీసుకుంటోందని ఏ.వి.రంగనాథ్ వెల్లడించారు.
గురువారం హైదరాబాద్‌లో హైడ్రా కార్యాలయంలో లేక్ మ్యాన్ ఆఫ్ ఇండియా ఆనంద్ మల్లిగవాడ్‌తో హైడ్రా కమిషనర్ శ్రీ ఏవీ రంగనాథ్ వీడియో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏ వీ రంగనాథ్ మాట్లాడుతూ.. చెరువుల పరిరక్షణ బాధ్యత ప్రతి ఒక్కరిదని ఆయన స్పష్టం చేశారు. పరిసర ప్రాంతాల్లో నివసిస్తున్న కాలనీ, బస్తీ వాసులు, స్వచ్ఛంద, కార్పొరేట్ సంస్థలు, ప్రభుత్వ విభాగాలను భాగస్వామ్యం చేసి చెరువులను పునరుద్ధరించనున్నామన్నారు.
హైదరాబాద్‌లోని హైడ్రా కార్యాలయం నుంచి నేరుగా బెంగళూరులో చెరువుల పునరుద్ధరణ జరిగిన తీరును కమిషనర్ రంగనాథ్ పరిశీలించారు. ఆ క్రమంలో బెంగళూరులో మురుగుతో, నీళ్లు లేకుండా ఉన్న వాటిని ఎలా మంచినీటి చెరువులుగా మార్చారో.. ఈ సందర్భంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఏవీ రంగనాథ్‌కు ఆనంద్ వివరించారు. అందులోభాగంగా బెంగళూరు మహానగరంలో మొత్తం 35 చెరువులను పునరుద్ధరించిన విధానాన్ని ఈ సందర్భంగా ఆనంద్ సోదాహరణగా తెలిపారు. అతి తక్కువ వ్యయంతో చెరువులకు పునరుజ్జీవనం కల్పించిన తీరును హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు ఆయన వివరించారు.
పేరుకు పోయిన వ్యర్థాలను తొలగించి స్వచ్ఛమైన నీరు చెరువులోకి వెళ్లేలా ఏర్పాట్లు సైతం చేశారు. అలాగే మురుగు నీటి కాలువల నుంచే శుద్ధి చేసే ప్రక్రియను ప్రారంభించి.. చెరువులోకి చేరే ముందు మూడు నాలుగు దశల్లో నీరు ఉంచి ఫిల్టర్ చేసిన తీరును హైడ్రా అధికారులు ఈ సందర్భంగా ఆసక్తిగా గమనించారు. ఇక మురుగు నీటి కాలువలకు రెండు వైపులా మొక్కలు నాటడం, చెరువులోకి నీరు చేరే లోపే కొంత మేర శుద్ధి జరిగేలా బెంగళూరులో అమలు చేసిన విధానంపై క్షేత్ర స్థాయిలో అధ్యయనం చేయాలని హైడ్రా అధికారులు నిర్ణయించారు.
అలాగే ఆనంద్ మల్లిగవాడ్‌ను హైదరాబాద్‌కు పిలిపించి.. ఇక్కడ చెరువుల పునరుద్ధరణకు ఆయన సహాయం కోరనున్నట్లు హైడ్రా కమిషనర్ తెలిపారు. అదే విధంగా కూల్చివేతల వ్యర్థాలను తొలగించి ముందుగా సున్నం చెరువు, అప్పా చెరువు, ప్రగతినగర్ వద్ద ఉన్న ఎర్రకుంట, కూకట్‌పల్లి చెరువులకు రక్షణ కల్పించాలని హైడ్రా నిర్ణయించింది. చెరువుల్లో శుద్ధ జలాలుంటే ఆయా పరిసరాలు చల్లగా ఉంటాయని హైడ్రా భావిస్తుంది.
ఏపుగా పెరిగిన మొక్కలతో చక్కటి పర్యావరణం స్థానికులకు అందుతుందన్నారు. అందుకే ఈ కార్యక్రమంలో స్థానికులను పెద్ద సంఖ్యలో భాగస్వామ్యం కల్పించి.. వారికే నిర్వహణ బాధ్యతలు స్వచ్ఛందంగా తీసుకునేలా కసరత్తు జరుగుతుందని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ వివరించారు.

## కొండా సురేఖకు నాంపల్లి కోర్టు సమన్లు

(1వపేజీ తరువాయి)అనంతరం మంత్రి కొండా సురేఖకు నోటీసులు జారీ చేసింది.
**అసలేం జరిగిందంటే..?**
రాజకీయ విమర్శల్లో భాగంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ నాగార్జున, నాగచైతన్య, సమంతల పేర్లను ప్రస్తావించారు. ఈ వ్యవహారం తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర దుమారం రేపింది. ఈ క్రమంలో నాగార్జున మంత్రిపై నాంపల్లి కోర్టులో క్రిమినల్ పరువునష్టం దావా వేశారు. ఆమె తమ కుటుంబ గౌరవాన్ని, ప్రతిష్ఠను దెబ్బతీసేలా నిరాధార వ్యాఖ్యలు చేశారని, ఆమెపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని పిటిషన్‌లో కోరారు. తనను సామాజిక మాధ్యమాల్లో బీఆర్ఎస్ పార్టీ వారు ట్రోల్ చేస్తున్నారంటూ మంత్రి కొండా సురేఖ, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్‌పై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన విషయం విదితమే. కెటిఆర్‌ను విమర్శించే క్రమంలో తెలుగు చిత్ర పరిశ్రమను కూడా ప్రస్తావించారు. ముఖ్యంగా సమంత, నాగచైతన్య, నాగార్జున పేర్లను ప్రస్తావించడం, వారి వ్యక్తిగత విషయాలను మీడియా ముఖంగా మాట్లాడడంతో అవి కాస్త హాట్ టాపిక్‌గా మారాయి. ఈ క్రమంలో నాగార్జున మంత్రిపై నాంపల్లి కోర్టులో క్రిమినల్ పరువునష్టం దావా వేశారు.
**వ్యాఖ్యలు ఉపసంహరించుకున్న మంత్రి కొండా సురేఖ**
అక్కినేని కుటుంబం, నటి సమంతపై చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేగడంతో మంత్రి కొండా సురేఖ ఆ వ్యాఖ్యలను ఉపసంహరించుకున్న విషయం తెలిసిందే.
తన వ్యాఖ్యల ఉద్దేశం మహిళల పట్ల ఒక నాయకుడి చిన్నచూపు ధోరణిని ప్రశ్నించడమే కానీ సమంత మనోభావాలను దెబ్బతీయడం కాదన్నారు. స్వయం శక్తితో ఆమె ఎదిగిన తీరు తనకు కేవలం అభిమానం మాత్రమే కాదు ఆదర్శం కూడా అని పేర్కొన్నారు. తన వ్యాఖ్యల పట్ల సమంత కానీ, ఆమె అభిమానులు కానీ మనస్తాపానికి గురైనట్లయితే బేషరతుగా ఆ వ్యాఖ్యలను ఉపసంహరించుకుంటున్నట్లు చెప్పారు. అన్యథా భావించవద్దని కొండా సురేఖ వెల్లడించారు.

## అమ్రపాలికు భారీ షాక్

(1వపేజీ తరువాయి)అధికారుల కేటాయింపు కోసం ఖండేకర్ కమిటీని నియమించారు. ఆ కమిటీ నిబంధనల ప్రకారం విభజించింది. అయితే ఆ నివేదికలో పేర్కొన్న పలువురు తమ క్యాడర్పై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ కేంద్రానికి,క్యాట్కు దరఖాస్తుకు పెట్టుకున్నారు. ఏపీకి కేటాయించిన ఎక్కువ మంది తాము తెలంగాణ స్థానికతతో ఉన్నామని తమకు తెలంగాణ క్యాడరే కావాలని ఉండిపోయారు. అలాంటి అధికారి అయిన సోమేష్ కుమార్ తెలంగాణలో సీఎస్గా ఉండగా కోర్టు ఏపీకి వెళ్లాల్సిందేనని స్పష్టం చేసింది. దాంతో ఆయన తెలంగాణ నంచి రిలీవ్ అయి ఏపీలో రిపోర్ట్ చేసి వాలంటరీ రిటైర్మెంట్ తీసుకున్నారు. ఇప్పుడు అమ్రపాలికి కూడా దాదాపుగా అదే పరిస్థితి వచ్చింది. హైదరాబాద్ కమిషనర్ గా ఉన్న ఆమె ఉన్న పళంగా ఏపీలో రిపోర్టు చేయాల్సిన పరిస్థితి వస్తోంది.
ఖండేకర్ కమిటీ సిఫారసులు చేసిన సమయంలో స్థిర నివాసం అనే కాలమ్ను కీలకంగా తీసుకున్నారు. యూపీఎస్సీకి దరఖాస్తు చేసిన సమయంలో కాట అమ్రపాలి తన పర్మినెంట్ అడ్రస్గా విశాఖ పట్నంను పేర్కొన్నారు. ఖండేకర్ కమిటీ నివేదిక ఇచ్చిన తర్వాత ప్రత్యూష్ సిన్హా కమిటీ ఆ నివేదిక ఆధారంగా క్యాడర్ ను కేటాయించింది. దీన్ని పరిగణనలోకి తీసుకున్న ఖండేకర్ కమిటీ ఆమెను ఏపీకి కేటాయించింది. అయితే తనను తెలంగాణ స్థానికురాలిగా పరిగణించి.. తెలంగాణకే కేటాయించాలని ఆమె అప్పీల్ చేసుకున్నారు. ప్రత్యూష్ సిన్హా కమిటీ మొదట్లోనే ఆమె అభ్యర్థనను తిరస్కరించింది. హైకోర్టు కూడా ఖండేకర్ కమిటీ ఆధారంగా ప్రత్యూష్ సిన్హా కమిటీ చేసిన సిఫారసులనే అమలు చేయాలని స్పష్టం చేసింది. కాట అమ్రపాలికి ప్రస్తుతం అన్ని మార్గాలు మూసుకుపోయినట్లేనని ఆమె ఖచ్చితంగా తెలంగాణలో రిలీవ్ అయ్యి.. ఏపీలో రిపోర్టు చేయాల్సిందేనని భావిస్తోంది. తెలంగాణ ఏర్పడిన తర్వాత వరంగల్ జిల్లాకు కలెక్టర్ గా చేసిన అమ్రపాలి తర్వాత కేంద్రమంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి ఓఎస్డీగా.. ప్రధానమంత్రి కార్యాలయంలోనూ పని చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మళ్లీ తెలంగాణకు వచ్చారు రేవంత్ సర్కార్ లో ఆమెకు కీలక పోస్టులు దక్కాయి. అయితే ఇప్పుడు ఏపీకి తప్పక వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది.

## కొండా సురేఖపై కెటిఆర్ పరువు నష్టం దావా

(1వపేజీ తరువాయి) ఆరోపణలు, అడ్డగోలు వ్యాఖ్యలు చేసినప్పుడు భారత ఎన్నికల సంఘం ఆమెకి చివాట్లు పెట్టి, మొట్టికాయలు వేసిన విషయాన్ని కెటిఆర్ కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. ఆమె తాజాగా చేసిన వ్యాఖ్యలు కేవలం రాజకీయపరమైన వ్యాఖ్యలు మాత్రమే కావని, తన పరువుకు భంగం కలిగించేలా ఉద్దేశపూర్వకంగా, ప్రణాళిక బద్ధంగా చేసిన కుట్రగా చూడాలని కెటిఆర్ కోర్టుకు విజ్ఞప్తి చేశారు. సురేఖ చేసిన వ్యాఖ్యలను, వాటి వెనుక ఉన్న నేరపూరిత దురుద్దేశాల పరిగణలోకి తీసుకొని, ఆమెకి చట్ట ప్రకారం శిక్ష వేయాలని ఆయన కోర్టుకు విజ్ఞప్తి చేశారు. సురేఖ గతంలో చేసిన వ్యాఖ్యల చరిత్రను పరిగణలోకి తీసుకొని క్రిమినల్ పరువు నష్టం చట్టాల ఆధారంగా కఠిన శిక్ష వేయాలని కోరారు. త్వరలోనే వీటితోపాటు పరువు నష్టం తాలూకు సివిల్ దావాను కూడా కెటిఆర్ నమోదు చేసే అవకాశం ఉన్నది.

## మీ జమిలి మాకొద్దు

(1వపేజీ తరువాయి)కుదించేందుకు అనేక మార్గాలు ఉన్నాయి. పరిపాలన సజావుగా సాగేందుకు వేరే చర్యలకు దిగవచ్చు. వీటిపై దృష్టి సారించకుండా జమిలికి కేంద్రం జై కొట్టడం దురుద్ధేశపూరితం అని తీర్మానంలో స్పష్టం చేశారు. రాజ్యాంగ హక్కులు, ప్రజల భావనలకు , ఇప్పటివరకూ నెలకొని ఉన్న సంవిధానానికి కేంద్రం ప్రతిపాదన విరుద్ధం అవుతోందని విమర్శించారు. జమిలి ఆలోచనలు అన్ని కూడా ఆర్ఎస్ఎస్ , బిజెపిల కలిసికట్టు కేంద్రీకృత అధికార చలామణి అజెండా కోణంలో రూపుదిద్దుకున్నవే అని మంత్రి రాజేష్ పేర్కొన్నారు. సెప్టెంబర్ 18వ తేదీన కేంద్ర కేబినెట్ రామ్‌నాథ్ కోవింద్ కమిటీ నివేదికకు ఆమోదం తెలిపింది. దేశంలో జమిలి ఎన్నికల నిర్వహణ కమిటీ ఏర్పాటు జరుగుతుందని పేర్కొంది. ఈ విధంగా దేశంలో ఒకే సారి ఎన్నికల విధానాన్ని వేగవంతం చేసేందుకు రంగం సిద్ధం చేసుకుంది.


## ఈవీఎంలపై పోరు

(1వపేజీ తరువాయి)నేషనల్ కాన్ఫరెన్స్ అయితే కాంగ్రెస్ ముందు హర్యానా ఓటమి మీద ఆత్మ పరిశీలన చేసుకోవాలని సూచించింది. ఇలా వేటికవే మాట్లాడుతున్న వేళ అనూహ్యంగా వైసీపీ నుంచి కాంగ్రెస్ కి మద్దతు స్వరం వినిపించడం విశేషం. జగన్ అయితే బీజేపీ మీద విమర్శలు డైరెక్ట్ గానే చేశారు. ఈవీఎంల పనితీరు బాలేదని అన్నారు. తమకు ప్రజలలో మద్దతు ఉన్నా ఘోరంగా ఓటమి ఎదురైంది అని ఆయన నాలుగు నెలల క్రితం నాటి ఫలితాలను గుర్తు చేసుకున్నారు. దేశంలో బ్యాలెట్ విధానం రావాలని కోరుతున్నారు విజయసాయిరెడ్డి అదే మాట అంటున్నారు. ఈవీఎంల మీద ఈ ఇద్దరు నేతలూ కాంగ్రెస్ తరహాలో డౌట్లు వ్యక్తం చేస్తున్నారు. దీంతో కాంగ్రెస్ కి వైసీపీ నుంచి ఫుల్ సపోర్టు వచ్చిందని అంటున్నారు. అయితే బీజేపీని ఇలా డైరెక్ట్ గా జగన్ వ్యతిరేకించడానికి కారణం ఆ పార్టీతో ఇక కలయిక ఉండదని చెప్పడమే అంటున్నారు. ఎటూ జనసేన సనాతన ధర్మం హిందూత్వ తో ఉంది. బీజేపీకి అలా శాశ్వత మిత్రుడు దొరికారు అని అంటున్నారు. మరో వైపు టీడీపీ కూడా తన అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఎన్డీయేను వీడదు అని అంటున్నారు. దాంతో వైసీపీకి జాతీయ స్థాయిలో ఇండియా కూటమి తోనే అంతా అని అంటున్నారు. కాంగ్రెస్ ఓటమి చెంది కొంత వీక్ అయిన వేళ ఆ పార్టీ వైపుగా ఉంటే ఫ్యూచర్ లో ఏపీలో పొత్తులకు అవకాశం ఉండొచ్చు అని అంటున్నారు. మరి ఈవీఎంల మీద పోరుకు కాంగ్రెస్ తో భుజం కలిపి వైసీపీ ముందుకు వస్తుందా అన్నది కూడా చూడాల్సి ఉంది అని అంటున్నారు. జగన్ చాలా కాలం తరువాత కాంగ్రెస్ కి అనుకూలంగా బీజేపీకి యాంటీగా బాహాటంగా ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు అని అంటున్నారు. హర్యానా ఫలితాలు ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా వచ్చాయని ఆయన చెప్పడం అంటే మోడీ సర్కార్ కి ఎదురు నిలవడమే అని అంటున్నారు. ఏపీ ఫలితాలు అలాగే వచ్చాయని ఆయన పోలిక కూడా పెట్టారు. ప్రజాస్వామ్యంలో ప్రజల విశ్వాసం ముఖ్యం అన్నారు. అభివృద్ధి చెందిన దేశాలు బ్యాలెట్ పేపర్ మీద ఎన్నికలు పెడుతూంటే భారత్ లో ఈవీఎంలు ఎందుకు అని ఆయన అంటున్నారు. ఈవీఎంల విషయంలో కాంగ్రెస్ మండిపడుతున్న వేళ జగన్ చేసిన ఈ కామెంట్స్ హస్తం పార్టీకి చాలా తీయగానే ఉంటాయని అంటున్నారు. దాంతో రానున్న రోజులలో ఏ రకమైన రాజకీయ పరిణామాలు సంభవిస్తాయన్నది చూడాల్సి ఉందని అంటున్నారు.

## కామారెడ్డిలో కీచక ఉపాధ్యాయుడు..


**కామారెడ్డి-నవభూమి:** జిల్లాలో దారుణ ఘటన వెలుగు చూసింది. కామారెడ్డి జీవధాన్ హైస్కూల్లో విద్యార్థిని పట్ల ఉపాధ్యాయుడు అసభ్యంగా ప్రవర్తించాడు. విద్యాబుద్ధులు నేర్పాల్సిన వ్యక్తి బాలికతో నీచంగా వ్యవహించాడు. ఈ దారుణాన్ని విద్యార్థిని ఇంట్లో చెప్పడంతో స్థానికంగా తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది.
కామారెడ్డి జీవధాన్ హైస్కూల్లో ఓ విద్యార్థిని 8వ తరగతి చదువుతోంది. అయితే అదే పాఠశాలలో టీచర్‌గా పని చేస్తున్న ఓ కామాంధుడు.. బాలికపై కన్నేశాడు. రోజూ అసభ్యంగా తాకుతూ నీచంగా ప్రవర్తించాడు. అయితే అతని ఆగడాలు పెచ్చుమీరి పోవడంతో బాలిక తట్టుకోలేక విషయం ఇంట్లో చెప్పింది. దీంతో కోపోద్రిక్తులైన తల్లిదండ్రులు, కుటుంబసభ్యులు బంధువులతో కలిసి పాఠశాల వద్దకు భారీగా చేరుకున్నారు. తమ కుమార్తె పట్ల ఉపాధ్యాయుడు ప్రవర్తించిన తీరుపై యాజమాన్యాన్ని నిలదీశారు. అనంతరం ఆందోళనకు దిగారు. దీంతో పాఠశాల ఆవరణలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. విషయం తెలుసుకున్న పోలీసులు హుటాహుటిన పాఠశాల వద్దకు చేరుకున్నారు. ఆందోళన విరమించాలని కోరారు.
ఈ నేపథ్యంలో పోలీసులు, ఆందోళనకారులకు మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. ఇరువర్గాల మధ్య తోపులాట జరగడంతో నిరసనకారులు రాళ్లదాడికి దిగారు. ఈ దాడిలో పట్టణ సీఐ చంద్రశేఖర్ రెడ్డి తలకు రాయి తగిలి గాయమైంది. తీవ్ర రక్తస్రావం జరగడంతో ఆయన్ని హుటాహుటిన స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. సీఐపై దాడి జరగడం, ఆందోళనకారులు రెచ్చిపోవడంతో పోలీసులు లాఠీఛార్జ్ చేశారు. నిరసనకారులను చెదరకొట్టేందుకు ప్రయత్నించారు.

భూమి అమ్మకం
షాద్‌నగర్ సమీపంలో 110 ఎకరాల భూమి అమ్మకానికి కలదు. క్లియర్ టైటిల్.
ఆసక్తి ఉన్న వారు వెంటనే సంప్రదించండి
9 2 4 6 2 1 3 4 9 3



## పోలీసుల అదుపులో 'గాలి' కారు!

**న్యూఢిల్లీ-నవభూమి:** మూడు రోజుల క్రితం కర్ణాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్య గంగావతి నుంచి బళ్ళారికి వచ్చే సమయంలో ఆయన కాన్వాయ్‌కు వ్యతిరేకదిశలో వాహనాన్ని నడిపినందుకు గంగావతి ఎమ్మెల్యే గాలి జనార్దన్ రెడ్డి కారును గంగావతి పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ముఖ్యమంత్రి వెళుతున్న దారిలో జీరో ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించి నేరుగా జనార్దన్ రెడ్డి కారు నడుపుతూ పుట్‌పాత్‌ను దాటి ముఖ్యమంత్రి ప్రయాణిస్తున్న రోడ్డుపైకి రావడంపై కేసు నమోదు చేశారు. అయితే ఎఫ్ఐఆర్‌లో ఎవరి పేర్లు నమోదు చేయలేదు. నియమాలు ఉల్లంఘించిన వాహనాలను మాత్రమే గంగావతి ట్రాఫిక్ పోలీసులు తీసుకొచ్చి పంచనామా చేశారు. ఈ వార్తను కూడా చదవండి:
ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషియల్ మీడియాలో హల్‌చల్ చేసింది. దీనిపై స్పందించిన గాలి జనార్దన్ రెడ్డి బళ్ళారిలో ఏర్పాటు చేసిన హెూమంలో పాల్గొనడానికి త్వరగా వెళ్లాల్సి రావడంతో ఇలా చేయాల్సి వచ్చిందన్నారు. అయినా అప్పటికే అరగంటకు పైగా ట్రాఫిక్‌లో వేచిచూడాల్సి వచ్చిందని, ముఖ్యమంత్రి అయినంత మాత్రాన ఎవరూ ప్రజలను ఇబ్బంది పెట్టరాదని సమర్థించుకున్నారు.



## పాత పాటే పాడుతున్న రాహుల్!

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ తాను చిన్న పిల్లాడి మనస్తత్వం ఉన్న 'పప్పూ'ను కాదని నిరూపించడానికి రొడ్డకొట్టుడు ప్రకటనలకు బ్రాండ్ అంబాసిడర్ అవుతున్నారు. ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న ఏ రాజకీయ పార్టీ అయినా పాలకపక్షం పక్షపాత ధోరణులను నిరంతరం ఎండగట్టవచ్చు. కేంద్రంలో సంకీర్ణ సర్కార్‌ను నడుపుతున్న బీజేపీపై గత ఆరు నెలలుగా నేరుగా విమర్శలు ఆయన గుప్పించడం లేదు. దేశంలో సంపద విలువలో, తమ పరిశ్రమల ఆదాయం, లాభార్జనలో అగ్రస్థానాల్లో ఉన్న ముకేష్ అంబానీ, గౌతమ్ అదానీల పేర్లతోనే నరేంద్ర మోదీ సర్కార్‌ను ఎక్కువగా ఎండగట్టడం రాహుల్‌కు ఇష్టమైన వ్యాపకమని దినపత్రికలు చదివేవారికి అర్థమవుతున్నది. వారంలో కనీసం మూడుసార్లు అదానీ, అంబానీల ప్రస్తావన లేకుండా కాంగ్రెస్ పార్టీ సమావేశాల్లో, ఎన్నికల ప్రచార సభల్లో రాహుల్ ప్రసంగం సాగడం లేదు. 2014 నుంచి కాంగ్రెస్ ప్రతిపక్ష హెూదా లేకుండా బతికింది. 2024 పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ 99 సీట్లు గెలుచుకోవడంతో రాహుల్‌కు లోక్‌సభలో ప్రతిపక్ష నేత అనే కొత్తహెూదా వచ్చింది. అప్పటి నుంచీ ఈ 'యువనేత'లో ఎనలేని తొందర ఎక్కువైంది. దేశాన్ని ఐదు దశాబ్దాలకు పైగా పరిపాలించిన ప్రభుత్వాలకు కాంగ్రెస్ నాయకత్వం వహించిందనే విషయం తెలియకుండా రాహుల్ మాట్లాడుతున్నారా? అనే అనుమానం వస్తున్నది. పదే పదే అంబానీ, అదానీల పేర్లు ప్రస్తావిస్తూ ప్రధాని మోదీని దుయ్యబట్టే ధోరణి చూస్తుంటే పాత తరం ప్రజలకు దేశంలో 1960లు, 70లు, 80ల చివరివరకూ సాగిన రోజులు గుర్తుకొస్తున్నాయి. దేశంలో మొదటిస్థానంలో ఉన్న పారిశ్రామిక కుటుంబంగా రిలయన్స్ ఇండస్ట్రీస్ గ్రూప్ స్థాపకుడు ధీరూభాయ్ అంబానీ పరివారం అవతరించకముందు దాదాపు 50 ఏండ్ల కిందట రెండు కమ్యూనిస్ట్ పార్టీలు, ఇతర ప్రతిపక్షాల నాయకులు 'టాటాలు బిర్లాలు' మాత్రమే దేశంలో ఆర్థికంగా బలపడుతున్నారని, సామాన్య ప్రజానీకం స్థితిగతులు మెరుగుపడడం లేదని తరచు నాటి పాలకపార్టీ కాంగ్రెస్‌పై విరుచుకుపడేవారు. కొన్ని దశాబ్దాలపాటు వ్యాపార లావాదేవీలు, లాభార్జనలో ముందుండి సంపద విలువలో మొదటి పది స్థానాల్లో ఉన్న పారిశ్రామిక గ్రూపుల ఆదాయ వివరాలు అప్పట్లో పత్రికల్లో ప్రచురించినప్పుడు గోద్రెజ్‌లు, సింఘానియాలు, గోయెంకాలు, దాల్మియాలు, కిర్లోస్కర్లు, మోదీలు తదితర కుటుంబాల నియంత్రణలోని పారిశ్రామిక గ్రూపుల పైన మొదటి రెండు ర్యాంకుల్లో టాటాలు, బిర్లాలు ఉండేవారు. అప్పట్లో గుత్తాధిపత్యాన్ని నిరోధించే ఎంఆర్‌టీపీ చట్టం అమలులో ఉండేది. అయినా, టాటాలు, బిర్లాలు సంపదలో, వ్యాపార పరిమాణంలో ఎవరికీ అందనంత దూరంలో ఉన్నత స్థానాల్లో ఉండేవారు. వామపక్షాలు, ఇతర ప్రతిపక్షాలు పదే పదే తమ పేర్లు ప్రస్తావించినా ఈ రెండు గ్రూపులూ స్పందించేవి కావు. పాలకపక్షమైన కాంగ్రెస్ పార్టీ మాత్రం కేంద్రంలో, రాష్ట్రాల్లో తిరుగులేని ఆధిపత్యంతో పరిపాలన కొనసాగిస్తూ ఏకైక అతిపెద్ద పాలక జాతీయపార్టీగా వ్యాపారసంస్థల నుంచి విరాళాలు మొదలుకొని అన్నివిధాలా లబ్ధి పొందేది. మాజీ ప్రధాని నెహ్రూ నాటి పరిస్థితులను తన దృక్పథంతో అంచనా వేసి ప్రవేశపెట్టిన 'లైసెన్స్ కోటా రాజ్' విధానాలు నిజంగానే కొన్ని పారిశ్రామిక గ్రూపులకే అవకాశాలు కల్పించేవి. ఎంఆర్‌టీపీ చట్టం దేశంలో గుత్తాధిపత్యాన్ని ఆశించిన రీతిలో కట్టడి చేయలేకపోయింది. అందుకే ఐదారు దశాబ్దాల కిందట కొన్ని పారిశ్రామిక గ్రూపులే అగ్రస్థానాల్లో కొనసాగాయి. 1991 నుంచీ ప్రధాని పీవీ, ఆర్థికమంత్రి మన్మోహన్‌సింగ్ ద్వయం ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణలు ప్రపంచీకరణ నేపథ్యంలో దేశంలో కొత్త కొత్త రంగాల్లో కొత్త పారిశ్రామికవేత్తల ఆవిర్భావానికి, అలాగే ఐటీరంగంలో ఇన్ఫోసిస్ ఎన్.ఆర్.నారాణయణ మూర్తి, విప్రో అజీమ్ ప్రేంజీ వంటి నూతన ఆంత్రపెన్యూర్లు అవతరించడానికి దోహదం చేశాయి. టాటాలు, బిర్లాలు మాత్రమే అగ్రస్థానాల్లో కొనసాగడానికి కాంగ్రెస్ సర్కార్లు ఎంతవరకు కారణమో చెప్పడం కష్టం. అయితే, 1980లు, 90ల ఆరంభంలో అంబానీలకు కాంగ్రెస్ ప్రభుత్వాల అండదండలున్నాయని, 1990ల చివరినుంచి 2004 వరకూ కేంద్రంలో బీజేపీ నేతృత్వంలోని రెండు ఎన్డీయే సంకీర్ణ ప్రభుత్వాలు సానుకూలంగా వ్యవహరించాయనే మాటలు వినిపించేవి. వాటిలో నిజం లేదని ఆ తర్వాత ఈ గ్రూపు కంపెనీలు, పరిణామాలు నిరూపించాయి. భారీ మొత్తాల్లో పెట్టుబడులు పెట్టగలిగే అనుభవం ఉన్న వ్యాపార గ్రూపులకు కొన్ని రంగాలు ఈ 'గ్లోబలైజ్డ్ వెల్ కనెక్టెడ్' ప్రపంచంలో ఎనలేని లాభావకాశాలు ఇస్తాయని మన అనుభవాలు చెప్తున్నాయి. 2024 ఆరంభం నుంచే 'అదానీ, అంబానీ' వ్యాఖ్యలతో బీజేపీ ప్రభుత్వంపై రాహుల్ విమర్శల జోరు పెంచారు. తోటి గుజరాతీలైన ముకేశ్ అంబానీ, గౌతమ్ అదానీలకు మోదీ సర్కార్ అడ్డగోలుగా ప్రయోజనాలు కల్పిస్తున్నదని కాంగ్రెస్ నేత విరుచుకుపడేవారు. కాంగ్రెస్, బీజేపీ మధ్య ఈ 'అంబానీ, అదానీ' ఆట ఎందాకా వెళ్లిందంటే కిందటి మే మొదటివారం పార్లమెంటు ఎన్నికల ప్రచారం సందర్భంగా ఒక సభలో ప్రధాని మోదీ ప్రసంగిస్తూ.. 'ఈ మధ్య అదానీ, అంబానీలపై రాహుల్ మౌనం పాటిస్తున్నారెందుకో మరి? సాధారణ ఎన్నికల షెడ్యూలు వచ్చినప్పటి నుంచీ ఆయన ఈ ఇద్దరి సంగతి ఎత్తడం లేదు. ఆటోల్లో కరెన్సీ కట్టలేమైనా అందుకున్నారా, కాంగ్రెస్ నేత?' అంటూ వ్యంగ్య బాణాలు సంధించారు. రాజస్థాన్‌లో అశోక్ గెహ్లాట్ నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండగా ఆ రాష్ట్రంలో భారీగా పెట్టుబడులు పెట్టడానికి ముఖ్యమంత్రి సమక్షంలోనే అదానీ గ్రూపు అంగీకారం తెలిపింది. అప్పటికే అదానీ గ్రూపుపై రాహుల్ ఆరోపణలు గుప్పిస్తున్నారు. న్యాయబద్ధమైన పోటీ మూలసూత్రంగా నడిచే పెట్టుబడిదారీ వ్యవస్థలో పాలకుల అడ్డగోలు అండదండలతో కొన్ని కంపెనీలు విశేష లబ్ధి పొందితే అలాంటి విషయాలను ఎండగట్టి, దిద్దుబాటు చర్యలకు దోహదం చేయడం ప్రతిపక్షాల బాధ్యత. 'ఆశ్రిత పెట్టుబడిదారీ విధానం' అంటే అమెరికాలోనైనా ఐరోపా దేశాల్లోనైనా ప్రజాస్వామిక వాదులు, పౌరులు వ్యతిరేకించే విధానమే. అలాంటప్పుడు రెండు పారిశ్రామిక కుటుంబాల నిర్వహణలోని రెండు గ్రూపులు ఎలా ప్రభుత్వ తోడ్పాటుతో ఎక్కువ లాభాలు సంపాదించాయో సాక్ష్యాధారాలు చూపించకుండా రాహుల్‌గాంధీ ఇటీవల ఒక ఊళ్లో, చూడండి అదానీ బ్యాంకు ఖాతాల్లోకి నగదు సునామీలా వచ్చిపడుతున్నది. పేదలు, బడుగువర్గాల అకౌంట్ల నుంచి తుఫాన్ మాదిరిగా సొమ్ము ఎగిరిపోతోందని క్లుప్తంగా చెప్పడం వల్ల ఎలాంటి ప్రయోజనం చేకూరదు. ఇలాంటి రాహుల్ గంభీర ప్రకటనల ద్వారా 1950లు, 60ల్లో పేదల పాలిట పెన్నిధులుగా ప్రజలు కొన్ని ప్రాంతాల్లోనైనా నమ్మిన కమ్యూనిస్టు నేతల తరహాలో మాట్లాడితే రాహుల్‌కు వచ్చే రాజకీయ ప్రయోజనం శూన్యమే.


# మానవాళి పట్ల ప్రాణాంతకంగా మారుతున్న ప్లాస్టిక్



సాంకేతికత అభివృద్ధి చెందుతున్నకొద్దీ అనేక ఆవిష్కరణలు వెలుగుచూస్తున్నాయి. ఇవి రెండు వైపులా పదునున్న కత్తి వలె మానవాళికి ప్రయోజనం చేకూరుస్తూనే ప్రమాదకారిగానూ పరిణమిస్తున్నాయి. 20వ శతాబ్దంలో ఆవిష్కరించిన ప్లాస్టిక్ కూడా ఆ కోవలోనిదే. నిత్య జీవితంలో భాగమైపోయిన ప్లాస్టిక్ రోజురోజుకు మానవాళి పట్ల ప్రాణాంతకంగా మారుతున్నది.
మానవుడి దైనందిన జీవితంలో ప్లాస్టిక్ భాగమైపోయింది. సాంకేతికత సాయంతో మనకు మరింతగా చేరువైన నానో ప్లాస్టిక్, మైక్రోప్లాస్టిక్ మన ప్రాణాలను హరిస్తున్నాయి. కంటికి కనిపించని పరిమాణంలో ఉండే ఇవి నీరు, ఆహారంలో కలిసిపోయి అక్కడి నుంచి మన శరీరంలోకి చేరుతున్నాయి. తాజాగా వెలుగుచూసిన ఓ పరిశోధనలో మన రక్తంలోనూ నానో ప్లాస్టిక్ ఉండటం ఆందోళన కలిగిస్తున్నది. మెదడులోకి చొచ్చుకుపోయి నాడీ వ్యవస్థను ప్లాస్టిక్ దెబ్బతీస్తున్నట్టు అందులో తేలింది. అతి సూక్ష్మ రూపంలో ఉండే ఇవి రక్షణ వ్యవస్థను చిన్నాభిన్నం చేస్తున్నాయి. మెదడులోకి చొచ్చుకుపోయిన నానో ప్లాస్టిక్ పార్కిన్సన్ వ్యాధికి కారకమవుతుండటం ఆందోళన కలిగించే విషయం. వాతావరణంలో ఉండే నానో ప్లాస్టిక్ పదార్థాలు ఆల్ఫా సినుక్లిన్ అనే ప్రొటీన్‌తో సంకర్షణ జరుపుతున్నట్టు పరిశోధకులు గుర్తించారు. నాడీ కణాల మధ్య కమ్యూనికేషన్‌కు ఉపయోగపడే ఇవి క్రమంగా పార్కిన్సన్ వ్యాధిగా రూపాంతరం చెందేలా దోహదం చేస్తున్నాయి. పార్కిన్సన్ అనేది ప్రపంచవ్యాప్తంగా అతివేగంగా విస్తరిస్తున్న నాడీ సంబంధిత రుగ్మత. కదలికలను నియత్రించే నాడీ కణాలను ఈ వ్యాధి నాశనం చేస్తుంది. దీనివల్ల క్రమంగా నాడీ వ్యవస్థ పని చేయడం మానేస్తుంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ లెక్కల ప్రకారం 2019లో ప్రపంచవ్యాప్తంగా 85 లక్షల మంది ఈ వ్యాధితో బాధపడుతున్నట్టు తేలింది. అయితే 25 ఏండ్లలో పార్కిన్సన్ బాధితుల సంఖ్య రెట్టింపు కావడం ఆందోళన కలిగించే విషయం. 2019 నాటికి పార్కిన్సన్ కారణంగా సుమారు 58 లక్షల మంది వైకల్యం బారినపడ్డారు. 2000తో పోలిస్తే ఇది 81 శాతం అధికం కావడం గమనార్హం. అదే సమయంలో మరణాలు కూడా భారీగా పెరిగాయి. 2019 నాటికి ఈ వ్యాధితో 3,29,000 మంది మృతిచెందారు. 2000తో పోలిస్తే 100 శాతం అధిక మరణాలు నమోదయ్యాయి. మన దేశంలోనూ పార్కిన్సన్‌తో బాధపడుతున్నవారు లక్షల మంది ఉన్నారు. అయితే ప్రపంచవ్యాప్తంగా చూసుకుంటే చైనాలో ఈ వ్యాధి బాధితులు ఎక్కువ మంది ఉన్నట్టు ప్రపంచ ఆరోగ్య సంస్థ లెక్కలు చెప్తున్నాయి. పార్కిన్సన్ వ్యాధి వేగంగా విస్తరిస్తున్నా.. ఆయా దేశాలు దీనిపై అంతగా దృష్టి సారించడం లేదు. అందుకే క్రమంగా ఈ వ్యాధి ప్రాణాంతకంగా మారుతున్నట్టు గణాంకాలు చెప్తున్నాయి. సరైన వైద్య సదుపాయాలు లేకపోవడం, చికిత్స అందకపోవడం తదితర కారణాల వల్ల అనేకమంది మృత్యువాతపడుతున్నారు. ముందుగానే వ్యాధిని గుర్తించకపోవడం, సరైన సమయంలో చికిత్స అందకపోవడం మరణాలకు కారణం. తక్కువ ఆదాయం కలిగిన దేశాల్లో న్యూరాలజిస్టులు చాలా తక్కువ సంఖ్యలో ఉండటం ఆందోళనకరం. ఈ దేశాల్లో ప్రతి లక్ష మంది జనాభాకు 0.03 మంది న్యూరాలజిస్టులు మాత్రమే అందుబాటులో ఉన్నారు. అధిక ఆదాయం కలిగిన దేశాల్లో ప్రతి లక్ష మందికి 4.75 మంది న్యూరాలజిస్టులు ఉన్నారు. యావత్ ప్రపంచంలో సమస్త మానవాళి అనారోగ్యం బారిన పడుతున్నా.. ప్లాస్టిక్ వాడకం తగ్గడం లేదు. ఏటా దీని వినియోగం పెరుగుతూనే ఉన్నది. హానికరమైన ఈ ప్లాస్టిక్‌ను ప్రభుత్వాలు నిషేధిస్తున్నట్టు ప్రకటనలు చేస్తూ చేతులు దులుపుకొంటున్నాయి. సరైన రీతిలో చర్యలు చేపట్టకపోవడంతో ప్లాస్టిక్ పెనుభూతంగా మారుతున్నది. 2021 లెక్కల ప్రకారం ప్రపంచవ్యాప్తంగా 400 మెట్రిక్ టన్నుల ప్లాస్టిక్ ఉత్పత్తి అయ్యింది. ఈ మొత్తం కొంతకాలానికి ప్లాస్టిక్ వ్యర్థాలుగా మారి వాతావరణంలో కలిసిపోయి మానవాళికి ప్రాణాంతకంగా పరిణమిస్తున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వాలు దీనిపై దృష్టి సారించి ప్లాస్టిక్ వాడకాన్ని గణనీయంగా తగ్గించాల్సిన అవసరం ఉన్నది.


# గోండు సూరీడు కుమ్రం భీం

జోడెఘాట్‌లో నాటి నిజాం బలగాలతో తలపడిన గోండు అమరవీరుడు కుమ్రంభీం చుట్టూ ఎన్నో కథనాలు, కల్పనలు అల్లుకున్నాయి. వాటిని ఛేదించే ప్రయాణంలో నేను భీం సతీమణి సోంబాయిని కలిసి మాట్లాడాను. అలాగే అప్పటి కలెక్టర్ (అవ్వల్ తాలూక్దార్) అబ్దుల్ సత్తార్ నివేదికలను పరిశోధించాను. వాటి ఆధారంగా రాసిన ఈ వ్యాసం ద్వారా కుమ్రంభీం వ్యక్తిత్వం, నాడు జరిగిన వాస్తవాలపై కొంత స్పష్టత వస్తుందని భావిస్తున్నాను.
కుమ్రం భీం దాదాపుగా 1901లో పుట్టి ఉంటాడు. భీం సాధారణ శరీర సౌష్ఠవం, మామూలు ఎత్తు కలిగిన వ్యక్తి. ఆయన చదువుకున్నాడు. తెలుగు, ఉర్దూ రెండు భాషలు చదవడం, రాయడం ఆయనకు వచ్చు. గోండులు అతనిని ఎంతో గౌరవించేవారు. భీం వృత్తిరీత్యా రైతు. ఇతర రైతుల మాదిరిగా భూమినే నమ్ముకుని పగలు, రాత్రి శ్రమించేవాడు. భీం దైవభక్తి గలవాడు. గోండు దేవతలను నిత్యం పూజించేవాడు. ముస్లింల పట్ల ద్వేషం, వైరం ఎన్నడూ ప్రదర్శించేవాడు కాదు. తన తోటి గోండులలా భీం ఎన్నడూ అణగిమణిగి ఉండలేదు. అందుకే తగిన కారణం లేకుండా సిద్దిఖీ దాడి చేసినప్పుడు దెబ్బకు దెబ్బ తీశాడు. భీం చేతిలో చావుదెబ్బలు తిన్న సిద్దిఖీ, ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని కాళ్లకు పనిచెప్పాడు. అణచివేతకు లొంగే తత్వం భీంలో ఏ కోశానా లేదు. అందుకే అటవీశాఖ అధికారులు బాబాజరీలో గోండుల గుడిసెలకు నిప్పు పెట్టి, వారి పొలాలు ధ్వంసం చేసినప్పుడు భీం ఎదురు తిరిగాడు. భీం దూకుడుకు అటవీ శాఖ అధికారులు తోకముడవక తప్పలేదు. భీం మోచేతి నీళ్లు తాగే రకం కాదు. అవినీతి అధికారులను చూసి అతడు ఎన్నడూ బెదరలేదు. భీం మూఢ నమ్మకాలను విశ్వసిస్తాడని అతడి గురించి ప్రచారం జరిగింది. భీం నాస్తికుడు కాదు. అతడు తన దేవుళ్లను భక్తిశ్రద్ధలతో పూజించేవాడు. తన తెగకు చెందిన అన్నిరకాల కర్మ-కాండలలోనూ పాల్గొనేవాడు. అయితే, అతనికి మూఢ నమ్మకాలు లేవు. యుద్ధానికి ముందురోజు, వందలమంది గోండులు గుమిగూడిన సభలో అతను ప్రసంగించాడు. పోరుకు ముందుకు దూకలేని పిరికివాళ్లు, ప్రాణభయం ఉన్నవాళ్లు వెనక్కి తిరిగి వెళ్లిపోవచ్చని అందరిముందు కుండబద్దలు కొట్టినట్టు చెప్పాడు. భీం దగ్గర కొన్ని అతీంద్రియశక్తులు, మంత్రశక్తులున్నాయని అతని గురించి కొమరం సూరు చెప్పిన కథలలో ఉన్నది. కానీ, అతని దగ్గర ఆ శక్తులున్నాయని అతని అనుచరులూ నమ్మలేదు. యుద్ధానికి ముందుకు కదులుతున్నప్పుడు, గోండులు తమని ఏదో మానవాతీత శక్తి ఆవహించి కదుపుతున్నట్టు కదులుతారు. అది ఒక రకమైన మంత్రంతో ముగ్ధులై ముందుకు కదిలినట్టు. దానివల్లే భీంకి అతీంద్రియ శక్తులున్నాయని వదంతులు వ్యాపించాయి. వీటిని పోలీసు కానిస్టేబుళ్లు కూడా నమ్మేవారు. 'నేను చావుకు సిద్ధపడే వచ్చానని' భీం ఎలుగెత్తి అరిచేవాడు. చేతిలో ఏ ఆయుధం లేకుండా కుమ్రం భీం నిజాం సైనికుల మీదికి యుద్ధానికి ముందుకు దూకాడని ఒక కథనం ఉంది. చేతిలో ఏ ఆయుధం లేకుండా భీం తమ వైపు సుడిగాలిలా దూసుకువచ్చాడన్నది పచ్చి అబద్ధం. భీం పుట్టుకతోనే యోధుడు. అతడు రాజగోండు. బాబాజరిలో భీం తన శత్రువుపై మెరుపుదాడి చేశాడు. ఇటువంటి గెరిల్లా తరహా దాడులు కేవలం కాకలు తీరిన యుద్ధవీరులే చేస్తారు. ఒక వీరుడు శత్రు సైన్యాన్ని ఎప్పుడూ తక్కువగా అంచనా వేయడు. భీం కూడా అంతే. అందుకే ఇతర బలవంతులైన గోండుల సహాయ సహకారాల కోసం భీం తన దూతలను వారి దగ్గరికి పంపించినట్టు తెలుస్తున్నది. పంగడి రాజు దగ్గరికి వెళ్లి భీం దూతలైన జాకో, కుమారలింగ, భీం సందేశం వినిపిస్తారు. ప్రాణాలకు తెగించిన దాదాపు 500 మంది గోండులు చేతికి అందిన ఆయుధాలను తీసుకుని జోడెఘాట్‌కి రావడానికి కారణం భీం వాస్తవిక యుద్ధనీతి, అతనిలోని యోధుడి లక్షణాలు, గోండు రాజ్యం స్థాపించాలనే అతని ఆశయం తప్ప మరొకటి కాదు. జోడెఘాట్‌లో యుద్ధం జరిగినరోజు గాని, లేక ఆ మరుసటి రోజు గాని కుమ్రం భీం వీర మరణం పొందాడు. ఆయన 1940 అక్టోబర్ 8న చనిపోయాడని ఒక అభిప్రాయం ఉంది. జోడెఘాట్‌లో జరిగిన యుద్ధం గురించి వివరాలు 1940 అక్టోబర్ 7న ముషీర్-ఏ-దక్కన్‌లో వచ్చాయని, హెూమ్ సెక్రటరీ మహ్మద్ అజర్ హసన్ (%జుంన%)కు అబ్దుల్ సత్తార్ రాసిన ఉత్తరంలో ఉన్నది. అంతకుముందు అక్టోబర్ 6న కాశీనాథరావు వైద్య, సిరాజుల్ తిర్మియాజీ, ఎం.నరసింగరావు, రామాచారి వాస్తవ పరిస్థితులను పరిశీలించడానికి ఆసిఫాబాద్ వెళ్లారు. అదే రోజు రాజకీయ నాయకులు, హిందూ ప్రజామండలికి చెందినవారు కూడా వెళ్లారు. కాబట్టి, కుమ్రం భీం 1940 అక్టోబర్‌లో అమరుడయ్యాడనేది వాస్తవమే. కానీ, సరైన తేదీ 5వ తేదీ కంటే ముందే ఉంటుందనేది నా నమ్మకం.



# శ్రుతి-స్మృతి-పురాణం

భక్తి



శ్రుతి (వేదం), స్మృతి (ధర్మశాస్త్రం), పురాణం... ఒకదాన్ని మరొకటి అనుసరిస్తాయి. ఈ మూడింటిలోనూ చెప్పిన విషయం ఒకటే. కానీ తెలుసుకునేవారి స్థాయిని బట్టి చెప్పే తీరు మారుతుంది.
శ్రుతి చెప్పిన విషయాన్ని బాగా అర్థమయ్యేలా, అది చిరకాలం జ్ఞాపకం ఉండేట్లుగా భూతద్దంలో చూపించినట్లు విస్తారమైన వివరణ ఇస్తుంది స్మృతి. స్మృతి చెప్పిన విషయాలను మరింత సరళతరం చేసి అందరికీ అర్థమయ్యే రీతిలో చెబుతాయి పురాణాలు. వేదవ్మాయం అత్యంత ప్రాచీనమైంది. వాటిని సృష్టించినవారు మానవులు కాదు (అపౌరుషేయాలు). కాబట్టి సంస్కృతి-ప్రవర్తన, నడక-నడత, జీవనవిధానం, విజ్ఞానం-వినాశనం, పురోగమనం-తిరోగమనం... లాంటి ఎన్నో విషయాలపట్ల కచ్చితమైన స్పృహ కలిగేటట్లు చేస్తాయవి. వాటిని చదవడానికి, అర్థం చేసుకోవడానికి విద్య, పరిజ్ఞానం, ఆసక్తి లాంటివి ఎక్కువ మోతాదులో ఉండాలి. చాలామందికి అవి సరిపోయినంత ఉండకపోవచ్చు. అందువల్ల వాటి ప్రయోజనం నెరవేరడానికి అవకాశం తక్కువ కావచ్చు. ఆ పరిస్థితి నుంచి తప్పించడానికి వేదాల సారాన్నంతా ధర్మశాస్త్రాల రూపంలోకి మార్చి చెప్పారు మహర్షులు. ఆ విషయాలనే సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా రాసినవి పురాణాలు. పురాణం అంటే పూర్వం (ఇంతకుముందు) జరిగిన విషయం అని ఒక అర్థం. పురుషార్థాలను సాధించడానికి, ఏది ధర్మం-ఏది అధర్మం... అనే స్పృహ కలిగించడానికి పురాణజ్ఞానం ఎంతైనా అవసరమని ఆర్యోక్తి.
'పురాపి నవం' (పాతదైనప్పటికీ కొత్తది) అని పురాణ పదానికి నిర్వచనం. అంటే ఎప్పుడో చెప్పినప్పటికీ ఇప్పటికీ ఉపయోగకరంగా ఉంటుందని భావం. అంటే ఏ కాలానికైనా సరిపోయే విషయాలు కలిగి ఉంటాయి అని అర్థం. అలాంటి పురాణాలు పద్దెనిమిది.
అవి- భాగవత, భవిష్య, మత్స్య, మార్కండేయ, బ్రహ్మ, బ్రహ్మ వైవర్త, బ్రహ్మాండ, విష్ణు, వరాహ, వామన, వాయు, అగ్ని, నారద, పద్మ, లింగ, గరుడ, కూర్మ, స్కాంద పురాణాలు. వీటితోపాటు అదే సంఖ్యలో ఉప పురాణాలు ఉన్నాయి. ఇవన్నీ వ్యాసుడు రచించాడని ప్రసిద్ధి.
జీవుడు ఏ శరీరం పొందాడు, ఈ శరీరంతో ఏం చెయ్యాలి, ఏం చేస్తున్నాడు? సన్మార్గంలో పయనిస్తే ఏం జరుగుతుంది లేకపోతే పరిణామాలు, వాటికి నివారణోపాయాలు ఏమిటి? ఏం చేస్తే ఈ శరీరం వదిలి ఇంకో శరీరంలోకి వెళ్తాడు? మళ్ళీ ఎలాంటి శరీరాన్ని పొందుతాడు? ఏం చేస్తే ఈ శరీర సంస్కారాలు (మంచి, చెడులు) అవతలి శరీరంలోకి వెళ్తాయి? మళ్ళీ ఆ సంస్కారం పోగొట్టుకోవడానికి లేదానిలబెట్టుకోవడానికి ఎలాంటి సాధన చెయ్యాలి? చేసిన పాపపుణ్యాలకు వాళ్ళు ఉత్తర జన్మల్లో ఏ శరీరం పొందుతారు? ఆ జన్మలో తరించిపోతారా? లేక ఇంకా జన్మలు ఎత్తవలసి ఉందా? ఇప్పటికీ ఏదైనా జన్మ వాసనా బలం వారిని వెంటాడుతూ ఉందా? ఉంటే అది ఎలా తొలగిపోతుంది...చివరిగా పరమేశ్వరుడిలో లీనమైపోవడానికి ఎంత కష్టపడవలసి ఉంటుంది? ఇటువంటి విషయాలను పురాణాలు వివరిస్తాయి అలాంటి పురాణాల్లో భాగవతాన్ని మొదటిదానిగా పేర్కొన్నారు. దానికి గల కారణాన్ని పరిశీలిస్తే- ఇందులో చెప్పిన విషయాలు, కథలు, విశేషాలు మొదలైనవన్నీ భక్తి, జ్ఞాన, వైరాగ్యభరితాలే. వాటితోపాటు చతుర్విధ పురుషార్థాల్లోని ధర్మార్థకామాలను నిర్వర్తిస్తూ మోక్షప్రాప్తికి మార్గం చూపేవి. ఈ మూడింటినీ వివరించి ఎవరు ఏ మార్గంలో పయనించాలో నిర్ణయించుకునే స్వాతంత్ర్యాన్ని వారివారి బుద్ధికుశలతకే వదిలేసి స్వేచ్ఛనిచ్చింది భాగవతం. అందుకే అది ఎక్కువ మంది చదివే పురాణం, అందునా వాటిలో మొదటిదైంది!



# శాకాహారం ప్రమాదమా?



మాంసాహారం శరీరాన్ని దెబ్బతీస్తుంది.. శాకాహారం తినాలని చాలామంది చెప్తుంటారు. కానీ ఇప్పుడొచ్చిన చిక్కేంటంటే.. శాకాహారమూ ప్రమాదమట. అదెలా?

బరువెక్కడం.. రోగాల బారిన పడటం.. సౌందర్యం దెబ్బతినడం వంటి సమస్యల నుంచి బయటపడాలంటే మాంసాహారం తగ్గించాలని నిపుణులు చెప్తుంటారు. శాకాహారం ఎక్కువగా తీసుకోవాలంటారు. కొవ్వులను తగ్గించడం.. కొలెస్ట్రాల్‌ను నిరోధించడమే కాకుండా మెదడు చురుగ్గా పనిచేయాలంటే కూరగాయలే ఉత్తమం అని సలహా ఇస్తుంటారు. కానీ అతిగా కూరగాయలు అసలుకే ఎసరు తీసుకొస్తాయంటున్నారు హార్వర్డ్ యూనివర్సిటీకి చెందిన నిపుణులు. ఏకరీతి కూరగాయల వల్ల పెద్దగా పోషక ప్రయోజనమేమీ ఉండదట. వారానికి సరిపడా కూరగాయలు తెచ్చుకుంటాం.. అవి అయిపోగానే మళ్లీ వారానికి సరిపడా తెచ్చుకుంటాం. కూరగాయల..ఆకు కూరల సంఖ్య మారుతుందే తప్ప.. వాటి స్థానం ఎప్పటికీ ఒకేలా ఉంటుంది. తిన్నవే మళ్లీ మళ్లీ తినడం వల్ల శరీరానికి కావాల్సిన పోషకాలు అందవట. శాకాహారపు వేపుళ్లు ఎక్కువగా తినడం వల్ల శరీరానికి ప్రమాదమని నిపుణుల అభిప్రాయం. క్రమం తప్పిన శాకాహారం తీసుకోవడం వల్ల మొదటగా తల వెంట్రుకలు రాలిపోతాయట. తల వెంట్రుకల గట్టిదనానికి ఏకరీతి ఆహారం కాకుండా అన్ని రకాలా పోషకాలున్న ఆహారం తీసుకోవడం మంచిది. శాకాహారం వల్ల మూడ్ మారుతుందట. శాకాహారం వల్ల 25శాతం గుండెకు మంచి జరిగితే 35 శాతం ప్రమాదకరమని సర్వేలు చెప్తున్నారు.

# సిగలో ఫ్యాషన్ పువ్వు..



ముడిలో మల్లెలు ముడవడం, జడలో గులాబీలు తురమడం అందానికి పందిరేసే సంగతులే అయినా, ఈ రోజుల్లో పువ్వులు అవుటాఫ్ ఫ్యాషన్ అలమరాలో చేరిపోయాయి. అలా అని ఇంతి మనసు పూబంతుల మీద నుంచి సాంతం దూరమైపోయిందనీ చెప్పలేము. ఆ అందాన్ని ఎలాగోలా తన అలంకారంలో అమరిస్తే బాగుంటుందనే ఆలోచన సాగుతూనే ఉంటుంది. అందుకే, ఇటు ఫ్యాషన్ మెరిసేలా, అటు విరుల సొగసు విరిసేలా 'ఫ్లవర్ క్లా క్లిప్'లు మార్కెట్లోకి వస్తున్నాయి.

జుట్టు విరబోసుకోవడం ఇప్పుడు ఫ్యాషన్. కాలేజీకో, ఆఫీసుకో వెళ్లేప్పుడు మాత్రం గాలితో పాటు గోల చేసే జుట్టును గారాబంగా కట్టేయడానికి క్లా క్లిప్పులు లేదా క్లచ్‌లకు పనిచెబుతారు అమ్మాయిలు. దానిని దిగ్విజయంగా పూర్తి చేసి ఆడపిల్లల అభిమానాన్ని చూరగొన్నాయి కాబట్టే, వీటికి గర్ల్ సర్కిల్‌లో యమా క్రేజ్. మన్మథుడు సినిమాలో హీరోయిన్ క్లిప్పును తీసి ఫైలుకు పెట్టినట్టు, వీళ్లు కూడా వీలుని బట్టి వీటిని వాడేస్తుంటారు. అందుకే ఎన్నెన్నో వర్ణాలతో, ఇంకెన్నో అందాలతో ఇవి ముస్తాబయి వస్తున్నాయి. వీటికీ ఆడపిల్లలకూ ఉన్న అనుబంధాన్ని చూసి పువ్వుల సోకునూ రంగరించి ఆమెకు సింగారానికి సిద్ధం చేశారు డిజైనర్లు.

నచ్చిన పువ్వు..ఒకరికి గులాబీ పువ్వు ఇష్టం. మరొకరికి మల్లెలంటే ప్రాణం. ఇంకొకరు చామంతుల అందాన్ని ఆరాధిస్తారు. తులిప్, బ్లూ బెల్స్‌లాంటి ప్రత్యేకమైన పువ్వులు నచ్చేవారు కొందరుంటారు. ఇలా ఎవరి అభిరుచిని బట్టి వారు ఎంచుకునేలా అచ్చం నిజమైన పువ్వులను తలలో పెట్టుకున్నట్టు కనిపించేలా ఈ ఫ్లవర్ క్లా క్లిప్పులు రూపొందుతున్నాయి. రంగు రంగుల పూల అందాన్ని జడకు అద్దుతూనే ఫ్యాషన్ లుక్‌ని తీసుకురావడం వీటి ప్రత్యేకత.ప్లాస్టిక్‌తో చేసిన వాటితోపాటు, మెటల్ మీద ఎనామిల్ రంగులు వచ్చి, రాళ్లు, పూసలు పొదిగినవి కూడా ఈ తరహాలో తయారు అవుతున్నాయి. విరబోసిన జుట్టులో చిన్నపాయ తీసి పెట్టుకునేందుకు, బన్, హాఫ్ బన్ మోడళ్లకూ, ట్రెండీ హెయిర్ ట్విస్టెల్స్‌కు ఇవి చక్కగా నప్పుతాయి. సౌకర్యం విషయంలో ఎలాంటి రాజీ లేకుండా రోజువారీ వాడే వాటిలాగే వీటినీ పెట్టుకోవచ్చు. ఎంచక్కా పువ్వులు అలంకరించుకున్నట్టు అందంగానూ కనిపించొచ్చు. ప్రత్యేకంగా అలంకరించుకోకుండానే స్పెషల్‌గా కనిపించాలంటే పూల క్లిప్పులు మంచి ఎంపికేమంటారు?

# ఊహలకు అందని రూపాలు

టీ కప్పులు, మగ్‌లను అందమైన కళారూపాలుగా మార్చుతూ, ఫంక్షనల్ ఆర్టిస్ట్‌గా రాణిస్తూ, మార్కెటింగ్ చేస్తూ, ఆర్ట్రప్రెన్యూర్‌గా మారింది శ్రీనియా చౌదరి. ఈ కళారూపం అంతగా సక్సెస్ కాదన్న వారి నోళ్లను మూయిస్తూ, ఛాలెంజ్‌గా తీసుకొని మరీ ఈ కళలో రాణిస్తోంది. ఢిల్లీలో సొంతంగా స్టూడియో ఏర్పాటు చేసుకోవడంతో పాటు తన కళారూపాలను వివిధ దేశాలకు ఎక్స్‌పోర్ట్ చేస్తోంది. ఎవరి ఊహకూ అందని కళారూపాలు శ్రీనియా చేతుల్లో రూపుదిద్దుకుంటాయి. పదేళ్లుగా సిరామిక్ మెటీరియల్‌తో మగ్‌లను తయారుచేస్తూ, వాటినే అందమైన కళాఖండాలుగా తీర్చిదిద్దుతోంది. యూరప్‌లోని లాట్వియాలో సిరామిక్స్ బియన్నాలే, మార్క్ రోత్కో మ్యూజియంలలోనూ తన కళారూపాలు స్థానాన్ని పొందాయంటే శ్రీనియా కృషి, పట్టుదల ఎంత బలమైనవో ఇట్టే తెలిసిపోతాయి.

**సాధనమున సమకూరిన కళ**

స్వతహాగా చిత్రకారిణి అయిన శ్రీనియా ఈ కళలో రాణించడానికి మట్టిపైనే చిత్రాలు వేసేది. ఆ తర్వాత మట్టితో కళారూపాలు తయారుచేసి వాటిపైనే చిత్రీకరించేది. తన ప్రతి చిత్రంలోనూ సమాజం గురించిన ఆలోచనలు ప్రతిబింబిస్తాయి. 'సెరామిక్స్‌తో రకరకాల కళాత్మక రూపాలను తయారుచేయడం అనేది శతాబ్దాలుగా ఉంది. కానీ, నేను ప్రత్యేకంగా ఎంచుకున్న మగ్గులతో డిజైన్లు, మగ్గులపై పెయింటింగ్.. ప్రజల్లో మంచి డిమాండ్ ఉంది. దీనిని అనుసరించే నేను నా దైన సృజనను జోడించాను. అభ్యాసనకు మట్టితోనే కళారూపాలను తీర్చడంలో కొన్నాళ్లు నిమగ్నమయ్యాను. ఎంతోమందిని అవి ఆకట్టుకున్నాయి. వీటికున్న డిమాండ్‌ను బట్టి ఆర్ట్రప్రెన్యూర్‌గా మారాలనుకున్నాను.

**నెలల సమయం..**కోవిడ్ టైమ్‌లోనూ నా ఆలోచనా విధానాన్ని నలుగురితో పంచుకోవడానికి, శిక్షణ ఇవ్వడానికి వెబ్‌షాప్‌ను ప్రారంభించాను. కొన్ని వారాల పాటు వెబ్‌షాప్‌ను నిర్వహించాను. వ్యూవర్స్‌లో మంచి ఆసక్తి కనపడింది. కానీ, నిత్యసాధనతోనే ఈ కళలో రాణించగలరు. ఏ కాలమైనా సరే యంత్రంతో తయారుచేసిన వస్తువుకన్నా, పూర్తిగా చేతితో తయారుచేసిన వస్తువు ఖరీదు ఎక్కువ. అందుకే, సిరామిక్‌తో మగ్ తయారీ నుంచి వాటి రూపాల్లో మార్పులతో పాటు.. ఒక కళాఖండంగా తయారుచేయడానికి చాలా సమయం పడుతుంది. ముందుగా నేను అనుకున్న కళారూపం స్కెచ్ వేసుకుంటాను. అది సంతృప్తిగా అనిపించాక దానిని వాస్తవ రూపానికి తీసుకు రావడానికి నెలల సమయం పడుతుంది. ఒక్కో సమయంలో అయితే ఒక చిన్న పీస్‌ను మాత్రమే తయారు చేస్తుంటాను. ఒకదానితో మరోటి అస్సలు పోలికే ఉండదు. దేనికదే ప్రత్యేకం. కానీ, అన్ని కళారూపాలకు మంచి డిమాండ్ ఉంది. ఆన్‌లైన్ వేదిక ద్వారా నా కళారూపాలను నేనే మార్కెటింగ్ చేస్తుంటాను. విదేశీయులు కూడా ఈ ఫంక్షనల్ ఆర్ట్‌ను బాగా ఇష్టపడుతున్నారు. వ్యాపారిగా మారినప్పటికీ ప్రతీ కళారూపాన్ని నేనే స్వయంగా సృష్టిస్తాను. ఎవరి సాయమూ తీసుకోను. అచ్చులు పోయడం అనేది నా ఆలోచనకు పూర్తి విరుద్ధం. అందుకే ప్రతీ కళాఖండం విభిన్నంగా ఉంటుంది' అని వివరిస్తారు శ్రీనియా.





క్రిస్మస్ సంబురాల్లో అలంకరణదే అగ్రస్థానం. తగ్గేదేలే అన్నట్టు ఉంటుంది అమ్మాయిల ముస్తాబు. అందులోనూ చేతిగోళ్ల సింగారింపులో రకరకాల థీమ్స్ వస్తున్నాయి. స్టార్స్, కేక్స్, క్యాండిల్స్, బెల్స్, క్రిస్మస్ తాత.. ఇలా అనేక బొమ్మలు గోటి మీదికి ఎక్కుతున్నాయి. వీటికి త్రీడీ ఎఫెక్ట్ కూడా ఇస్తున్నారు.

# హ్యాపీ.. మానిక్యూర్!





# వైఫల్యాన్ని గెలిచి... ప్రేరణగా నిలిచి...


పర్వతారోహకురాలు, పారాగ్లైడింగ్ పైలెట్, పర్యాటకురాలు, అన్వేషకురాలు... సురభీ ఛవ్దా గురించి ఇలాంటి విశేషాలు ఎన్నైనా చెప్పుకోవచ్చు. అనుకున్న లక్ష్యం నెరవేరకపోయినా...కొత్తదారుల్లో నడిచి విజయం సాధించారు. మోటివేషనల్ స్పీకర్‌గానూ తనదైన ముద్రవేస్తున్న సురభి తన గురించి ఏం చెబుతున్నారంటే...

"మాది గుజరాత్‌లోని జునాగఢ్. మా రాష్ట్రంలోనే అత్యంత ఎత్తైన గిర్నార్ పర్వతం ఉంది. దాన్ని చూస్తూ పెరిగిన నాకు పర్వతారోహణ మీద ఆసక్తి చిన్న వయసులోనే మొదలైంది. మా నాన్నతో అడవుల్లోకి, పర్వతాలపైకి వెళ్ళేదాన్ని. వాటి గురించి ఆయన ఎన్నో విషయాలు చెప్పేవారు. ప్రకృతి సౌందర్యంతో మమేకం ఎలా అవ్వాలో ఆయన నుంచే నేర్చుకున్నాను. మౌంట్ అబూలోని ఒక మౌంటెనీరింగ్ ఇనిస్టిట్యూట్‌లో చేరిన తరువాత... పర్వతారోహణ మీద నా ఆసక్తి మరింత పెరిగింది. బేసిక్ రాక్ క్లైంబింగ్ కోర్సు ద్వారా, పధ్నాలుగేళ్ళ వయసులో నా పర్వతారోహణ ప్రయాణం మొదలయింది. దానిలోని సాంకేతికమైన అంశాలన్నిటినీ అక్కడ తెలుసుకున్నాను. ఆ తరువాత అడ్వాన్స్ కోర్స్ చేశాను. రాక్ క్లైంబింగ్ ఇనస్ట్రక్టర్ హోదా సాధించాను.

దురదృష్టం వెంటాడింది... సాధారణ పర్వతాలకూ, మంచు పర్వతాలకూ అధిరోహణ విషయంలో చాలా వ్యత్యాసం ఉంటుంది. మంచులో మన ముందు ఏముందనేది తెలీదు. ప్రతి అడుగు ఆచితూచి వెయ్యాలి. ఏ చిన్న పొరపాటు జరిగినా ప్రాణాపాయం తప్పదు. వాతావరణం కూడా కఠినంగా ఉంటుంది. వాటన్నిటినీ తట్టుకుంటూనే... హిమాలయాల్లోని అనేక శిఖరాగ్రాల్ని అధిరోహించాను. ఆ తరువాత నా జీవిత ధ్యేయమైన ఎవరెస్ట్ అధిరోహణకు 2014లో సిద్ధమయ్యాను. సవాలుతో కూడుకున్న ఆ ప్రయాణం కోసం ఎంతో కష్టపడ్డాను. ఎన్నో జాగ్రత్తలు తీసుకున్నాను. కానీ దురదృష్టం నన్ను వెంటాడింది. బాల్యం నుంచి నాకు ఉన్న ఒక సమస్యే దానికి కారణం. చిన్నప్పటి నుంచీ నా కళ్ళు బలహీనంగా ఉండేవి. దానివల్ల ఎవరెస్ట్ ఎక్కుతున్నప్పుడు... స్నో బ్లయిండ్‌నెసకు గురయ్యాను.దాంతో రెండు, మూడు రోజుల పాటు క్యాంపుల్లోనే ఉండిపోవాల్సి వచ్చింది. ఇది భావోద్వేగపరంగా నామీద ప్రభావం చూపించింది. శారీరకంగానూ బలహీనమైపోయాను. 7,400 మీటర్ల ఎత్తువరకూ చేరుకున్నాక... వెనక్కి తిరిగి పోవాలనే క్లిష్టమైన నిర్ణయాన్ని తీసుకోవాల్సి వచ్చింది. అది నన్ను ఎంతో నిరాశకు గురిచేసింది. నా కలలన్నీ కుప్పకూలిపోయి నట్టనిపించింది. దేనికోసమైతే అన్ని ప్రయత్నాలు చేశానో... అది నెరవేరలేదనే ఆవేదన వెంటాడింది. ఆ బాధ నుంచి బయటపడడానికి పారాగ్లైడింగ్ వైపు దృష్టి మళ్ళించాను. హిమాచల్‌ప్రదేశ్‌లోని బిర్‌కు వెళ్ళి శిక్షణ తీసుకున్నాను. 2017 నుంచి 'భారత పారాగ్లైడింగ్ సంఘం'లో సభ్యురాలుగా ఉన్నాను. దేశంలోని అనేక ప్రాంతాల్లో పారాగ్లైడింగ్ చెయ్యడమే కాదు... చాలామందికి శిక్షణ ఇస్తున్నాను. అగ్రశ్రేణి పారాగ్లైడర్స్‌లో ఒకరుగా గుర్తింపు పొందాను.

వివిధ ప్రదేశాల్లో పర్యటించడం అంటే నాకెంతో ఇష్టం. అలాగే ట్రెక్కింగ్ కోసం కొత్త కొత్త ప్రదేశాలను అన్వేషిస్తూ ఉంటాను. ఔత్సాహిక పర్వతారోహకుల కోసం టూర్స్ కూడా నిర్వహిస్తున్నాను. అయితే ఇంకా నాలో ఏదో వెలితి మాత్రం కొనసాగుతూ వచ్చింది. మనం జీవితంలో ఎన్నో లక్ష్యాలను నిర్దేశించుకుంటాం. వాటిని సాధించడానికి ఎంతో కష్టపడతాం. కానీ ప్రతిసారీ అనుకున్నది నెరవేరకపోవచ్చు. దానివల్ల తీవ్రమైన నైరాశ్యం కలుగుతుంది. ఈ సమస్యను నేనూ ఎదుర్కొన్నాను. వేరే యాక్టివిటీసలో నిమగ్నం కావడం ద్వారా దాని నుంచి బయటపడ్డాను. ఇలాంటి పరిస్థితులు ఎందరికో ఎదురవుతూ ఉంటాయి. వారికి ధైర్యం చెప్పి, జీవితాన్ని కొత్తగా ప్రారంభించేందుకు ప్రేరణ కలిగిస్తే బాగుంటుందని పించింది. అందుకే 'మోటివేషనల్ స్పీకర్'గా మారాను. ఇది నాకు ఎంతో సంతృప్తినిస్తోంది. వివిధ సంస్థలు, పాఠశాలలు, స్పోర్ట్స్ ఇనిస్టిట్యూట్స్ నన్ను ఆహ్వానిస్తున్నాయి. పారాగ్లైడింగ్‌లో, మౌంటెనీరింగ్‌లో శిక్షణ, టూర్స్ నిర్వహణతో బిజీగా ఉన్నా... జీవితం పట్ల అస్పష్టత, ఆందోళన ఉన్నవారిలో స్ఫూర్తి నింపాలనే ఉత్సాహం ఎప్పుడూ ఉంటుంది.

# కిడ్నీలో రాళ్లకు హెూమియో చికిత్స



మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడటం ఈ మధ్య కాలంలో చాలా మందిలో కనిపిస్తున్న సమస్య. ఒక సర్వే ప్రకారం భారత్‌లోని పురుషుల్లో 10.6 శాతం, స్త్రీలలో 7.1 శాతం ఈ సమస్యతో బాధపడుతున్నారని తేలింది. మారిన జీవనశైలి, ఆహారపు అలవాట్లు, స్థూలకాయం వంటివి దీనికి ప్రధాన కారణాలు. మన శరీరం ఒక భారీ కర్మాగారం లాంటివి. ఇందులో నిరంతరం రకరకాల జీవక్రియలు జరుగుతుంటాయి. వీటిలో మూడు విసర్జక అవయవాలు కీలక పాత్ర పోషిస్తాయి. అవి మూత్రపిండాలు, ఊపిరితిత్తులు, చర్మం. వీటిల్లో 90 శాతం మలినాలను విసర్జించేది మూత్రపిండాలే. కిడ్నీలు రక్తంలోని విష పదార్థాలను, అదనపు నీటిని క్రమంగా తొలగిస్తుంటాయి. మన మూత్రపిండాలు రోజుకు 200 లీటర్ల రక్తాన్ని వడపోస్తాయి. నేటి ఆధునిక జీవన శైలిలో చాలామంది సరిపడా నీళ్లు కూడా తాగలేకపోతున్నారు. ఫలితంగా మూత్రపిండాల్లో రాళ్ల సమస్య పెరుగుతోంది. చాలా సందర్భాల్లో ఈ రాళ్లు చిన్నవిగా ఉండి, మూత్రంతో విసర్జింపబడతాయుయి. కొన్నిసార్లు రాళ్ల పరిమాణం పెద్దవిగా ఉండి, మూత్ర నాళాల్లో చిక్కుకుని తీవ్రమైన నొప్పి కలిగిస్తాయి.

కారణాలుజి
అధిక బరువు, ద్రవపదార్థాలు సరిపడా తీసుకోకపోవడం
మూత్రావయవాల్లో వచ్చే ఇన్‌ఫెక్షన్
జన్యుపరమైన ఇన్‌ఫెకనుథ్ల
ఎక్కువగా వేడి వాతావరణంలో ఉండటం
వంశపారంపర్యం
కొన్ని రకాల మందుల వాడకం

లక్షణాలుజి
పొత్తి కడుపులో తీవ్రమైన నొప్పి
నీరసం, వికారం, తీవ్రమైన జ్వరం
మూత్రంలో రక్తం పడటం (దీన్ని హిమచ్యూరియా అంటారు)
మూత్రంలో మంట, చీము రావడం


జాగ్రత్తలుజి
నీటిని ఎక్కువగా తాగాలి. కనీసం రోజుకు 4 లీటర్ల ద్రవ పదార్థాలు తీసుకోవాలి.
కిడ్నీలో ఆక్సలేట్ రాళ్లు ఉంటే, ఆక్సలేట్ ఉండే పదార్థం, అంటే చాక్‌లెట్, పాలకూర, సోయా, ఎండు చిక్కుడు వంటివి తీసుకోకూడదు.
కాల్షియం సిట్రేట్‌కు కిడ్నీలో రాళ్లు ఏర్పడకుండా నివారించే లక్షణం ఉంది. కాబట్టి అవి శరీరానికి అందేలా ఆహార నియమాలు పాటించాలి.
కూల్‌డ్రింక్‌లను అసలు ముట్టుకోకూడదు

**నిర్ధారణ పరీక్షలు**
కిడ్నీ ఎక్స్‌రే, అల్ట్రాసౌండ్ స్కాన్, కిడ్నీ పరీక్ష రక్త పరీక్ష, మూత్ర పరీక్ష

**హెూమియో చికిత్స**
హెూమియోపతిలో శారీరక, మానసిక లక్షణాలను పరిగణనలోకి తీసుకుని ఎలాంటి సర్జరీ అవసరం లేకుండానే కిడ్నీలో రాళ్లు తొలగించవచ్చు. రాళ్ల పరిమాణం, అవి ఏ వైపు ఏర్పడ్డాయో వంటి వివరాల ఆధారంగా మంచి మందులు అందుబాటులో ఉన్నాయి. ముఖ్యంగాఆ బెరిబెరి వల్గరీస్, సరసపరిల్ల, కలెబారియకార్బ్, పెరిర బ్రావ, కొలొసింత్ మందులను డాక్టర్ పర్యవేక్షణలో వాడాలి.

# హస్తకళాభరణం!

బంగారపు హంగులు లేవు. వెండికే సొంతమైన ధగధగల్లేవు. ముత్యాల మెరుపుల్లేవు. రత్నాల రాచ మర్యాదలూ లేవు. అయితేనేం, ఆ నగల వగలు చూడాల్సిందే. ధర తక్కువ. వైవిధ్యం ఎక్కువ. కళాత్మకతా అధికమే. ఏ చీర కట్టుకుంటే ఆ వన్నె హారం ధరించవచ్చు. అదే రంగు ఇయర్ రింగ్స్ సింగారించుకోవచ్చు. అంతేనా, ఎకోఫ్రెండ్లీ కూడా. బంకమన్ను, గుడ్డ పేలికలు, పూసలు, దారాలు, సహజమైన రంగులు.. ఇవే ముడి సరుకు. హ్యాండ్ మేడ్ హారాలే కాదు.. జుంకాలు, ముక్కుపుడకలు, గాజులు కూడా లభిస్తాయి.





## ఆమె అడుగు పెట్టడంతోనే కాంగ్రెస్‌కు ఓటమి.. వినేష్ ఫోగట్‌పై బ్రిజ్ సంచలన వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ-నవభూమి:** చండీగఢ్: హరియాణా అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓటమికి ఆ పార్టీ ఎమ్మెల్యే, స్టార్ రెజ్లర్ వినేష్ ఫోగటే కారణమని డబ్ల్యూఎఫ్ఐ మాజీ అధ్యక్షుడు, బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. వినేష్ వల్లే కాంగ్రెస్ పార్టీ సర్వ నాశనమైందని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఆమె కాంగ్రెస్‌లో ఉండటమే హరియాణా అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ ఓటమికి కారణమని పేర్కొన్నారు. "వో జహా జహా జాయేగీ, సత్యనాష్ హోగా (ఆమె ఎక్కడికి వెళ్లినా విధ్వంసమే)" అని విమర్శించారు.తన పేరు వాడుకుని వినేష్ జులానా సీటు నుంచి గెలుపొందారని, అందుకే తాను గొప్ప వ్యక్తినని పేర్కొన్నారు. "చాలా మంది %దీభ్రీ% అభ్యర్థులు 'జాట్' జనాభా అత్యధికంగా ఉన్న స్థానాల్లో గెలిచారు. ఆందోళనలు చేసిన రెజ్లర్లు హరియాణాకు చెందిన హీరోలు కాదు. జూనియర్ రెజ్లర్లందరికీ కూడా వారు విలన్‌లే. వినేష్ గెలవడానికి నా పేరు వాడుకున్నారు. అందుకు నేను కారణమంటే నాకంటే గొప్ప వ్యక్తి ఎవరు. కానీ ఆమె గెలిచిం కాంగ్రెస్‌ను ఓడించింది" అని బ్రిజ్ భూషణ్ అన్నారు. హరియాణా అసెంబ్లీ ఎన్నికలలో జులానా అసెంబ్లీ నియోజకవర్గం నుంచి వినేష్ గెలిచిన కొన్ని గంటల తరువాత బ్రిజ్ భూషణ్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సంవత్సరం ప్రారంభంలో వినేష్ ఫోగట్, తోటి రెజ్లర్ బజరంగ్ పునియాతో కలిసి అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్‌లో చేరారు. అనంతరం కాంగ్రెస్.. వినేష్‌కు ఎమ్మెల్యే టికెట్ ఇచ్చింది.

## ఏ రంగు కారు కొంటే మంచిది.. మెయింటనెన్స్ కూడా తక్కువ




**న్యూఢిల్లీ-నవభూమి:** దేశవ్యాప్తంగా దసరా, దీపావళి పండుగల సీజన్ వచ్చేసింది. ఈ సమయంలో అనేక మంది కొత్త వాహనాలు కొనుగోలు చేయాలని భావిస్తుంటారు. అయితే వాహనాల రంగు ఎంపికలో మాత్రం ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని నిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే కొన్ని కలర్ల వాహనాలను ఎంపిక చేసుకుంటే వాటికి మెయింటనెన్స్ ఖర్చు ఎక్కువ అవుతుందని చెబుతున్నారు. ఇలాంటి సమయంలో ఎలాంటి రంగు వాహనాలను ఎంపిక చేసుకోవాలి. ఏది తీసుకుంటే తక్కువ ఖర్చు అవుతుందనే విషయాలను ఇక్కడ తెలుసుకుందాం. ఇక కార్ల కొనుగోలు విషయానికి వస్తే మీకు నచ్చిన కలర్ తీసుకోవచ్చు. కానీ కొన్ని రంగుల కార్లు తీసుకుంటే మాత్రం ఎండాకాలంలో ఇబ్బందులు ఎదుర్కొవాల్సి వస్తుంది. నలుపు లేదా ముదురు రంగు కార్లు సూర్యరశ్మిని త్వరగా గ్రహిస్తాయి. దీంతో ఎండాకాలంలో కార్ లోపల ఏసీ లేకుండా ప్రయాణించడం కష్టమవుతుంది. వేసవిలో కారు లోపల చల్లగా ఉండాలంటే మీరు %ూజ%ని తప్పక వినియోగించాల్సి ఉంటుంది. ఇది కారు మైలేజ్, పనితీరుపై ప్రభావం చూపుతుంది. చల్లని వాతావరణంలో కార్లు ఎక్కువ మైలేజీని ఇవ్వడానికి ఇది కూడా ఓ కారణం. అదే తెలుపు, సిల్వర్ లేదా ఏదైనా లేత రంగు కార్లు తక్కువ సూర్యకాంతిని గ్రహించి ఎక్కువ ప్రతిబింబిస్తాయి.

## 2024 అక్టోబర్ 15న ప్రారంభం కానున్న మోటార్ ఇండియా లిమిటెడ్ ఇనీషియల్ పబ్లిక్ ఆఫరింగ్




**న్యూఢిల్లీ-నవభూమి:** పూర్తి వివరాల కోసం దయచేసి అటాచ్‌మెంట్‌గా షేర్ చేసిన ప్రైస్ బ్యాండ్ ప్రకటనను లేదా 2024 అక్టోబర్ 09 నాటి "ఫైనాన్షియల్ ఎక్స్‌ప్రెస్" దినపత్రికలోని 10,11,12 పేజీల్లో ప్రచురించిన ప్రైస్ బ్యాండ్ ప్రకటనను చూడండి.ముంబై మోటర్ ఇండియా (కంపెనీ) తమ షేర్ల ఇనీషియల్ పబ్లిక్ ఆఫరింగ్‌ను 2024 అక్టోబర్ 15, మంగళవారం నాడు ప్రారంభించనుంది. యాంకర్ ఇన్వెస్టర్ బిడ్డింగ్ తేదీ దానికి ఒక పని రోజు ముందున, 2024 అక్టోబర్ 14 సోమవారం నాడు ఉంటుంది. బిడ్/ఆఫర్ ముగింపు తేదీ 2024 అక్టోబర్ 17, గురువారంగా ఉంటుంది. క్రిసిల్ నివేదిక ప్రకారం 2023లో ప్యాసింజర్ వాహనాల అమ్మకాలపరంగా ప్రపంచంలోనే మూడో అతి పెద్ద ఓఈఎంగా ఉన్న %ఎబఅఝఱ% మోటర్ గ్రూప్‌లో %ఎబఅఝఱ% మోటర్ ఇండియా లిమిటెడ్ భాగంగా ఉంది.ఐపీవోకి సంబంధించి ఒక్కో షేరుకు ధర శ్రేణి రూ. 1,865 నుంచి రూ. 1,960 వరకు ఉంటుంది. కనీసం 7 ఈక్విటీ షేర్లకు, ఆ తర్వాత 7 ఈక్విటీ షేర్ల గుణిజాల్లో బిడ్లు దాఖలు చేయాల్సి ఉంటుంది.ఐపీవో కింద ఆఫర్ ఫర్ సేల్ విధానంలో 1,42,194,700 షేర్లను %ఎబఅఝఱ% మోటర్ కంపెనీ ("ప్రమోటర్ సెల్లింగ్ షేర్‌హోల్డర్") విక్రయించనుంది. ఆఫర్ ద్వారా సమీకరించే నిధులేవీ ("ఆఫర్ ప్రొసీడ్స్") కంపెనీకి లభించవు.కంపెనీ యొక్క షేర్లు బీఎస్ఈ లిమిటెడ్ (బీఎస్ఈ) మరియు నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఎన్ఎస్ఈ) స్టాక్ ఎక్స్ఛేంజీల్లో లిస్ట్ చేయబడతాయి.కోటక్ మహీంద్రా క్యాపిటల్ కంపెనీ లిమిటెడ్, సిటీగ్రూప్ గ్లోబల్ మార్కెట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, హెచ్ఎస్‌బీసీ సెక్యూరిటీస్ అండ్ క్యాపిటల్ మార్కెట్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్, జేపీ మోర్గాన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ మరియు మోర్గాన్ స్టాన్లీ ఇండియా కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలు ఈ ఆఫర్‌కు బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్లుగా వ్యవహరిస్తున్నాయి.మరింత సమాచారం కోసం hyundai.co.in లో లాగిన్ అవ్వండి.

## రతన్ టాటా నోబల్ సన్ ఆఫ్ ఇండియా.. దాతృత్వానికి ప్రతిరూపం



**న్యూఢిల్లీ-నవభూమి:** దేశంలో అతిపెద్ద పారిశ్రామిక వేత్తల్లో ఒకరైన టాటా సన్స్ ఎమెరిటస్ ఛైర్మన్ రతన్ టాటా (86)బుధవారం రాత్రి మరణించారు. రతన్ టాటా గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రపంచవ్యాప్తంగా ఉన్న అనేక మంది ప్రముఖులు ఆయన మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ తన చివరి సమావేశాన్ని గుర్తు చేసుకున్నారు. భారతదేశంలో ఆధునిక వ్యాపార నాయకత్వాన్ని మార్గనిర్దేశం, అభివృద్ధి చేయడంలో ఆయన కృషి మరువలేనిదని సోషల్ మీడియా ఎక్స్ వేదికగా పేర్కొన్నారు.

## దక్షిణాసియా కోసం సిద్ధం చేసిన విభిన్న వాస్తవిక వినోద కంటెంట్‌ను ఆవిష్కరించిన వార్నర్ బ్రదర్స్ డిస్కవరీ



**న్యూఢిల్లీ-నవభూమి:** వాస్తవిక, జీవనశైలి వినోదాన్ని అందించడంలో అగ్రగామిగా ఉన్న వార్నర్ బ్రదర్స్ డిస్కవరీ, స్ట్రీమింగ్ మరియు లీనియర్ ఛానెల్‌ల కోసం, భారతీయ ఒరిజినల్‌లకు చక్కని ప్రాధాన్యత ఇచ్చేలా తన కంటెంట్ స్లేట్‌ను ప్రకటించింది. డిస్కవరీ ఛానెల్, యానిమల్ ప్లానెట్ మరియు టీఎల్‌సీతో సహా డిస్కవరీం వ్యాప్తంగా ప్రోగ్రామింగ్‌ను గణనీయంగా మెరుగుపరచాలని కంపెనీ యోచిస్తోంది. ఈ ఏడాది చివరి నాటికి, వాస్తవిక, జీవనశైలి క్లస్టర్ లీనియర్ ఛానెళ్లు, డిస్కవరీం వ్యాప్తంగా 3,000 గంటల తాజా కంటెంట్‌ను అందుబాటులో ఉంచుతోంది. వీక్షకులను ఆకర్షింస్తూ, ఆకట్టుకునేలా ఈ కంటెంట్‌ను రూపొందించారు. అదనంగా, పునర్నిర్మించిన డితమిళ్ (%ఋఎఅశ్రీ%) ఛానెల్ తమిళ భాషలో హాలీవుడ్ బ్లాక్‌బస్టర్ సినిమాలు మరియు సిరీస్‌లతో సహా టాప్ గ్లోబల్ ఎంటర్‌టైన్‌మెంట్ కంటెంట్‌ను ప్రదర్శిస్తూ డబ్బింగ్ చిత్రాలకు గో-టు డెస్టినేషన్‌గా నిలువనుంది. ఆర్మాక్స్ (%ూతీఝఞ%) మీడియా ద్వారా వార్నర్ బ్రదర్స్ డిస్కవరీచే నియమించబడిన ఒక అంతర్గత అధ్యయనం ప్రకారం జాతీయత, సాంస్కృతిక పరిరక్షణ మరియు విభిన్నమైన అనుభవాలను నొక్కిచెప్పడం ద్వారా నాన్-ఫిక్షన్ జానర్‌లో కీలక పోకడలను వెల్లడించింది. ఇది చరిత్ర, మనుగడ, వన్యప్రాణులు, ఆహారం వంటి ఉప-శైలులపై బలమైన వీక్షకుల ఆసక్తిని కూడా గుర్తించింది. ముఖ్యంగా, విశ్వసనీయత అనేది ఒక కీలకమైన అవసరంగా ఉద్భవించింది. ఎందుకంటే, డిజిటల్ మీడియాపై విశ్వాసం తగ్గడం టెలివిజన్‌కు ప్రత్యేకంగా నిలిచే అవకాశాన్ని హైలైట్ చేస్తుంది. వార్నర్ బ్రదర్స్ డిస్కవరీ, అధిక-నాణ్యత వాస్తవిక కంటెంట్‌కు దాని ఖ్యాతిని కలిగి ఉంది. ఈ డిమాండ్‌ను అందుకునేందుకు మరియు వీక్షకుల నమ్మకాన్ని బలోపేతం చేయడానికి ఉత్తమ స్థానంలో ఉంది.

డిస్కవరీం మరియు డిస్కవరీ ఛానెల్‌లో ఇండియా ఒరిజినల్స్ జాబితా కింద మొదటి టెంట్‌పోల్ షో సీక్రెట్స్ ఆఫ్ ది బుద్ధ రిలిక్స్ ప్రసారం అవుతుంది. దీనికి మనోజ్ బాజ్‌పేయి వ్యాఖ్యాతగా వ్యవహరించగా, నీరజ్ పాండే రూపొందించారు. తప్పనిసరిగా చూడవలసిన ఈ డాక్యుమెంటరీ గౌతమ బుద్ధుని చివరి రోజులు మరియు ఆయన పవిత్ర అవశేషాల మూలాలను పరిశీలిస్తుంది.రియాలిటీ రాణిస్ ఆఫ్ ది జంగిల్ ప్రేక్షకులను చాలా చక్కగా ఆకట్టుకుంది. ఇది సెప్టెంబరు 23న ప్రారంభం కాగా, వరుణ్ సూద్ వ్యాఖ్యాతగా వ్యవహరించారు. ఈ సంతోషకరమైన ప్రదర్శన పన్నెండు మంది రియాలిటీ స్టార్‌లను అనుసరిస్తుంది-పవిత్ర పునియా, ఎక్షా కెరుంగ్ తదితరులతో సహా-వారు అడవిలో సాహసోపేతమైన ఆఫ్-గ్రిడ్ అనుభవం కోసం తమ విలాసవంతమైన జీవనశైలిని వ్యాపారం చేస్తారు.

చరిత్ర మరియు అన్వేషణను అభిమానించే వారి కోసం, డిస్కవరీం మరియు డిస్కవరీ ఛానెల్ త్వరలో మిస్టరీ హంటర్‌ను ఆవిష్కరించనుంది. ఇది ప్రతిభావంతుడైన రణ్‌విజయ్ సింఘా హోస్ట్ చేశారు. ఇది గత రహస్యాలను పరిశోధిస్తుంది. కంటెంట్ లైనప్‌లో హాస్య, బాలీవుడ్ మరియు క్రికెట్‌కు చెందిన ప్రముఖ వ్యక్తులు కార్తిక్ ఆర్యన్, శిఖర్ ధావన్, మునవర్ ఫరూకీ మరియు శ్రియా శరణ్ తదితరులు ఉన్నారు. స్టార్ వర్సెస్ ఫుడ్ సర్వైవల్ సీజన్ 2 అనే సీక్వెల్‌లో చెఫ్ రణవీర్ బ్రార్ వ్యాఖ్యాతగా తిరిగి వచ్చారు. లెజెండ్స్ ఆఫ్ ది రామాయణం విత్ అమిష్ మెగా హిట్ ప్రీమియర్ అనంతరం, లెజెండ్స్ ఆఫ్ శివ పేరుతో ఒక సీక్వెల్ 2025 ప్రారంభంలో విడుదల కానుంది. అదనంగా, కల్ట్ రెండవ సీజన్‌ను పునరుద్ధరించారు. అంతకు మునుపే మై డాటర్ జాయిన్డ్ ఎ కల్ట్ ప్రసారమైంది. వీటన్నింటితో పాటు ఈ ప్రదర్శనలు యాక్షన్, ఆవిష్కరణ మరియు సాంస్కృతిక ఇన్‌సైట్ల ఆకర్షణీయమైన సమ్మేళనాన్ని అందిస్తాయి.దక్షిణాసియాలోని వార్నర్ బ్రదర్స్ డిస్కవరీలో ఫ్యాక్చువల్ మరియు లైఫ్‌స్టైల్ క్లస్టర్ హెడ్ సాయి అభిషేక్ దీని గురించి మాట్లాడుతూ, "నాన్ ఫిక్షన్ కంటెంట్ జానర్‌లో కేటగిరీ లీడర్‌లుగా, వీక్షకుల ఎంగేజ్‌మెంట్‌ను మెరుగుపరచడం, మా కంటెంట్ ఆఫర్‌ను విస్తరించడంపై మేము దృష్టిసారించాము. కొత్తగా ప్రకటించిన ఇండియా ఒరిజినల్‌లు, లీనియర్ మరియు స్ట్రీమింగ్ ప్లాట్‌ఫారమ్‌లలో మా వ్యూహాత్మక ప్రోగ్రామింగ్ క్రాస్-ప్లాట్‌ఫారమ్ అనుభవాలను రూపొందించడంలో మా నిబద్ధతకు నిదర్శనం. డితమిత్ ఇటీవలి పునరుద్ధరణ కాగా, తమిళ ప్రేక్షకులకు ప్రాంతీయ భాషలలోని అత్యుత్తమ గ్లోబల్ కంటెంట్‌ని తీసుకురావడంపై మా అంకితభావాన్ని తెలియజేస్తుంది. మేము మా కంటెంట్ లైబ్రరీని బలోపేతం చేయడం, భారతీయ వీక్షకుల ప్రయోజనాలను ప్రతిబింబించే, భారతదేశం మరియు దక్షిణాసియా వ్యాప్తంగా విలువను సృష్టించే బలమైన మరియు ఆకట్టుకునే కథనాలను అందించడం కొనసాగిస్తాము" అని వివరించారు.

## రతన్ టాటా మృతి.. ఈ కంపెనీల షేర్లు తగ్గాయా, పెరిగాయా..



**న్యూఢిల్లీ-నవభూమి:** ప్రముఖ వ్యాపారవేత్త, టాటా సన్స్ ఎమెరిటస్ ఛైర్మన్ రతన్ నావల్ టాటా %) కన్నుమూశారు. బుధవారం రాత్రి 11 గంటల ప్రాంతంలో ఆయన ముంబైలో తుది శ్వాస విడిచారు. ఈ నేపథ్యంలో ఈ ప్రభావం టాటా గ్రూప్ కంపెనీలపై పండిందా, పడితే ఏ మేరకు ప్రభావం ఉంది. ఎంత మేరకు ఆయా కంపెనీల స్టాక్స్() తగ్గాయా లేదా పెరిగాయానే అనే విషయాలను ఇక్కడ తెలుసుకుందాం. ప్రస్తుతం టాటా గ్రూప్ స్టాక్స్ ట్రేడింగ్ మిశ్రమంగా కొనసాగుతోంది.

ఈ నేపథ్యంలో టాటా మోటార్స్ దాదాపు 2 శాతం క్షీణించగా, టాటా కెమికల్స్, ఇండియన్ హోటల్స్ కంపెనీ బీఎస్ఈలో 4 శాతం వరకు పెరిగాయి. మార్కెట్ క్యాపిటలైజేషన్ పరంగా టాప్ 15 టాటా గ్రూప్ లిస్టెడ్ కంపెనీలలో 13 స్టాక్‌లు గ్రీన్‌లో ట్రేడవుతుండగా, మిగిలిన రెండు టాటా మోటార్స్ (1.6 శాతం క్షీణించి రూ. 924.35 వద్ద), ట్రెంట్ (0.10 శాతం క్షీణించి రూ. 8,211.45 వద్ద) స్థాయిలో ఉన్నాయి. దీంతోపాటు టాటా కెమికల్స్, ఇండియన్ హోటల్స్ కంపెనీ, తేజస్ నెట్‌వర్క్స్, వోల్టాస్, టాటా ఎల్క్సి, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (%ఴజూ%) 1 శాతం నుంచి 4 శాతం వరకు పెరిగాయి.

నేడే ఫలితాలు

అయితే అతిపెద్ద టెక్ కంపెనీ %ఴజూ% 2024-25 ఆర్థిక సంవత్సరం (%ు2ఖీ%25) జులై-సెప్టెంబర్ త్రైమాసికానికి తన ఆర్థిక పనితీరును అక్టోబర్ 10న వెల్లడించనుంది. %ఖీ%24 సెప్టెంబర్ త్రైమాసికంతో పోలిస్తే దాని టాప్‌లైన్, బాటమ్‌లైన్‌లో సింగిల్ డిజిట్ పెరుగుదల ఉంటుందని ఆర్థిక నిపుణులు భావిస్తున్నారు.

ఇక నేడు భారతీయ బెంచ్‌మార్క్ సూచీలైన %దీూజు% సెన్సెక్స్, నిఫ్టీ 50 లాభాలతో మొదలయ్యాయి. ఆసియా పసిఫిక్ ప్రాంతంలో లాభాలతో పాటు వాల్ స్ట్రీట్ కూడా రాత్రిపూట లాభాలను ట్రాక్ చేసింది. ఈ ప్రభావం భారత మార్కెట్లపై కనిపిస్తోంది. ఈ క్రమంలో ఉదయం 10 గంటలకు బీఎస్ఈ సెన్సెక్స్ 393 పాయింట్లు పెరిగి 81,860 వద్ద, నిఫ్టీ 50 108 పాయింట్లు పెరిగి 25,092 స్థాయికి చేరుకున్నాయి. మరోవైపు బ్యాంక్ నిఫ్టీ, నిఫ్టీ మిడ్ క్యాప్ 100 సూచీలు వరుసగా 308, 381 పాయింట్లు పుంజుకున్నాయి. సెక్టార్లలో ఫార్మా, హెల్త్‌కేర్ సూచీలు ఒత్తిడికి లోనవుతుండగా, మిగతా అన్ని రంగాల సూచీలు లాభాల్లో ట్రేడవుతున్నాయి. నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 సూచీ 0.43 శాతం, నిఫ్టీ స్మాల్‌క్యాప్ 100 సూచీ 0.49 శాతం లాభపడటంతో విస్తృత మార్కెట్ సూచీలు కూడా ఎక్కువగా ట్రేడవుతున్నాయి.హాంకాంగ్ హాంగ్‌సెంగ్ ఇండెక్స్ 2.68 శాతం, చైనాలోని షాంఘై కాంపోజిట్ 0.81 శాతం, %జూ×% 300 0.54 శాతం పెరిగింది. ఇంకోవైపు జపాన్‌కు చెందిన నిక్కీ 225 0.5 శాతం ఎగబాకగా, దక్షిణ కొరియాకు చెందిన కోస్పి 0.52 శాతం ఆధిక్యంలో ఉంది. ఆస్ట్రేలియా %ూడ్రూ/ూూశ% 200 0.66 శాతం ఎగబాకింది. బుధవారం సెన్సెక్స్ 167.71 పాయింట్లు క్షీణించి 81,467.10 వద్ద స్థిరపడింది. ఆర్‌బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ పాలసీ రేట్లను 6.5 శాతం వద్ద ఉంచుతామని ప్రకటించిన తర్వాత బుధవారం నిఫ్టీ ఇండెక్స్ 31.20 పాయింట్లు తగ్గి 24,981.95 వద్ద ముగిసింది.

## UPIలో తక్షణ క్రెడిట్ కోసం ఫోన్‌పేతో ICICI బ్యాంక్ భాగస్వామ్యం

PhonePe

**న్యూఢిల్లీ-నవభూమి:** ఫోన్‌పే యాప్‌లో తన ప్రీ-అప్రూవ్డ్ కస్టమర్లకు %ఖూ×%లో తక్షణ క్రెడిట్‌ను అందించడం కోసం ఆ సంస్థతో భాగస్వామ్యం కుదుర్చుకున్నామని %×జ×జ×% బ్యాంక్ నేడు ప్రకటించింది. ఈ భాగస్వామ్యం ద్వారా లక్షలాది మంది %×జ×జ×% బ్యాంక్ ప్రీఅప్రూవ్డ్ కస్టమర్లు ఫోన్‌పే యాప్‌లో షార్ట్ టెర్మ్ క్రెడిట్ లైన్‌ను తక్షణమే యాక్టివేట్ చేసుకుని, %ఖూ×% లావాదేవీలను సజావుగా, సురక్షితమైన పద్ధతిలో చేసుకోవడం కోసం దీనిని ఉపయోగించుకోవడానికి వీలవుతుంది. బ్యాంక్ %ఖూ×%లో ?2 లక్షల వరకు క్రెడిట్ లైన్‌ను 45 రోజుల రీపేమెంట్ తో ఇచ్చేందుకు సిద్ధమైంది.

పండగ సీజన్ లో ఎలక్ట్రానిక్స్, ట్రావెల్, హోటల్ బుకింగ్స్, బిల్ పేమెంట్లు లాంటి ఎన్నో అధిక ధర వస్తువులను కొనే శక్తిని కస్టమర్లకు ఇచ్చేలా ఈ సౌకర్యాన్ని ప్రకటించింది. %×జ×జ×% బ్యాంక్ ప్రొడక్ట్ హెడ్ నీరజ్ ట్రాయిషావాలా దీనిపై మాట్లాడుతూ, "లక్షలాది మంది కస్టమర్లకు సాఫీగా, సులభంగా క్రెడిట్ సౌకర్యం కల్పించడానికి ఫోన్‌పేతో జట్టు కట్టడం మాకు ఎంతో ఆనందంగా ఉంది. పండుగ సందర్భాన్ని పురస్కరించుకుని, ఫోన్‌పేలో తమ పండగ షాపింగ్ అవసరాలకోసం పేమెంట్లు చేసేందుకు మా %×జ×జ×% బ్యాంక్ ప్రీ-అప్రూవ్డ్ కస్టమర్లు తక్షణమే క్రెడిట్ లైన్‌ను యాక్టివేట్ చేసుకోవచ్చు. నిరంతరాయంగా డిజిటల్ క్రెడిట్‌ను అందించాలనే ఆశయానికి తగ్గట్టు ఈ కొత్త సౌకర్యం మా కస్టమర్ల పర్సనల్ బ్యాంకింగ్ అనుభవంలో క్రియాశీల పాత్ర పోషించగలదు.." అని అన్నారు.ఫోన్‌పేలోని పేమెంట్ల విభాగం హెడ్ దీప్ అగర్వాల్ మాట్లాడుతూ, "మా వేదికలో %×జ×జ×% బ్యాంక్ ప్రీ అప్రూవ్డ్ కస్టమర్లకు %ఖూ×% ఆఫరింగ్ లో క్రెడిట్ లైన్‌ను విస్తరించడానికి %×జ×జ×% బ్యాంక్‌తో భాగస్వామ్యం ఏర్పరచుకోవడం మాకు ఆనందంగా ఉంది. ఫోన్‌పే యాప్ లోపల తక్షణమే డిజిటల్ యూజర్ అనుభవం ద్వారా సరళీకృత షార్ట్ టెర్మ్ క్రెడిట్ అందుకోవడానికి ఈ భాగస్వామ్యం కస్టమర్లకు వీలు కల్పిస్తుంది. %ఖూ×%లో క్రెడిట్ లైన్ అనేది దేశంలోక్రెడిట్‌కు యాక్సెస్, వినియోగానికి దారులు తెరచి, విప్లవీకరణ చేసేందుకు ఉపయోగపడే మరో వినూత్నమైన ప్రొడక్ట్. ఫోన్‌పే ద్వారా మేము,ఈ ప్రొడక్ట్ చేరువ లభ్యతను పెంచే దిశగా దృష్టి సారించాము. %×జ×జ×% బ్యాంక్‌తో ఏర్పడిన ఈ భాగస్వామ్యం ఆ యాత్రలో కీలకమైలురాయి అవుతోంది" అని అన్నారు.

ఈ క్రెడిట్ లైన్ అనేది వివిధ %ఖూ×% పేమెంట్ అప్లికేషన్లలో ఇంటరాపరబుల్ గా పని చేస్తుంది. ఏ %ఖూ×% పేమెంట్ యాప్‌ను ఉపయోగించి అయినా లావాదేవీ జరిపే సౌకర్యాన్ని కస్టమర్లకు అందిస్తుంది..ఫోన్‌పేలో క్రెడిట్ లైన్ యాక్టివేట్ చేసేందుకు అనుసరించాల్సిన దశలు:

మీ ఫోన్‌పే యాప్‌కు లాగిన్ కండి

యాప్‌లో చూపించిన క్రెడిట్ యాక్టివేషన్ బ్యానర్ పైన క్లిక్ చేయండి.

ప్రొడక్ట్ ఫీచర్లు, ఛార్జీలను చెక్ చేసుకుని, యాక్టివేషన్ కోసం ముందుకు వెళ్లండి.

అన్ని అంగీకార దశలను పూర్తి చేయండి.

క్రెడిట్ లైన్ ఆమోదం పొందిన తర్వాత, కస్టమర్ %ఖూ×%కు దీనిని లింక్ చేసి, %ఖూ×% పిన్ సెట్ చేసి, దానిని %ఖూ×%

## కృత్రిమ మేధస్సు త్వరిత వాణిజ్యం, మైక్రో-ఇన్‌ఫ్లుయెన్సర్‌లు మరియు ప్రాంతీయ భాషా కంటెంట్ ఈ ఏడాది పండగ షాపింగ్‌కు ఇంధనం: నివేదిక

**న్యూఢిల్లీ-నవభూమి:** పండగ సీజన్ పూర్తి ఊపులో ఉండడంతో, మెటా పండగ పోకడలపై తన అధ్యయనంలో గుర్తించిన విషయాలను వెల్లడించింది. ప్రముఖ వినియోగదారు పరిశోధన ప్లాట్‌ఫారమ్‌లలో ఒకటైన కన్స్యూమర్ ఇన్‌సైట్స్ ప్లాట్‌ఫారమ్ %+ఔ×% ద్వారా సెప్టెంబరులో మెటా ద్వారా నిర్వహించిన అధ్యయనం, ఈ ఏడాది పండగ షాపింగ్ పోకడలను అర్థం చేసుకునేందుకు అవకాశం కల్పించింది.మెటాలో యాడ్స్ బిజినెస్ (ఇండియా) డైరెక్టర్ మరియు హెడ్ అరుణ్ శ్రీనివాస్ మాట్లాడుతూ, "ఏఐ, క్విక్-కామర్స్‌ని స్వీకరించడం, మైక్రో ఇన్‌ఫ్లుయెన్సర్‌ల వృద్ధి, ప్రాంతీయ ప్రాబల్యంతో భారతదేశంలో పండుగ షాపింగ్ పోకడలు నాటకీయంగా మారుతున్నాయని అధ్యయనం స్పష్టంగా చూపిస్తుంది. పండగ కొనుగోళ్లను ప్రభావితం చేయడంలో భాషా కంటెంట్ ప్రముఖ పాత్ర పోషిస్తోంది. మా ప్లాట్‌ఫారమ్‌లలో ప్రత్యేకంగా, ఈ పండగ సీజన్‌లో మా అన్ని కీలక ఉత్పత్తులను బలంగా స్వీకరించడాన్ని మేము చూస్తున్నాము- ఏఐ ఆధారిత ప్రకటన ఫార్మాట్‌ల నుంచి వ్యాపార సందేశాలు, రీల్స్ వరకు పోకడల్లో మార్పులు వచ్చాయి" అని వివరించారు.ఇ-కామర్స్ వృద్ధి చెందుతుందని, త్వరిత వాణిజ్యం ఎలక్ట్రానిక్స్ కొనుగోలుదారులలో ప్రతి నలుగురు (4)లో ఒకరు (1) మరియు వ్యక్తిగత సంరక్షణ కొనుగోలుదారులలో ముగ్గురి (3)లో ఒకరు (1) క్విక్ కామర్స్ ద్వారా కొనుగోలు చేయడంతో త్వరిత వాణిజ్యం కొత్త విభాగాలకు విస్తరిస్తోందని అధ్యయనం నుంచి వచ్చిన అద్భుతమైన పోకడలలో ఒకటి సూచిస్తుంది. ఈ ఏడాది పండుగ సీజన్‌లో సగానికి పైగా కొనుగోలుదారులు ఇ-కామర్స్ ప్లాట్‌ఫామ్‌ల ద్వారా ఎక్కువ షాపింగ్ చేయాలని భావిస్తున్నారని ఇన్‌సైట్లు వెల్లడిస్తున్నాయి.

## ఈ నవంబర్‌లో 'పెప్పా పిగ్స్ ఎడ్వెంచర్'తో హైదరాబాద్‌లో ఉత్తేజకరమైన ప్రయాణాన్ని ప్రారంభించండి. భారతదేశంలో ప్రత్యక్ష ప్రదర్శనలను బుక్‌మైషో ఏర్పాటు చేస్తోంది




**న్యూఢిల్లీ-నవభూమి:** ది పెప్పా పిగ్, ఆమె స్నేహితులు భారతదేశంలోని 7 నగరాలకు చక్కగా ఆకట్టుకునే పాటలు, సందడితో కూడిన సరదాలతో, సరికొత్త కథనాలను తీసుకువస్తుండగా, వాటిని ఆస్వాదించేందుకు సిద్ధంగా ఉండండి దిది కోటక్ క్రెడిట్ కార్డ్ వినియోగదారుల కోసం టిక్కెట్‌ల ప్రత్యేక ప్రీ-సేల్ అక్టోబరు 8, 2024న మధ్యాహ్నం 12కు ప్రారంభమవుతుందిబీ సాధారణ ఆన్-సేల్ టిక్కెట్ల విక్రయాలు అక్టోబరు 10, 2024న మధ్యాహ్నం 1 గంటలకు ప్రారంభమవుతాయి. ప్రత్యేకంగా బుక్‌మైషో %దీశీశీనీవీూ్టశీష ౧%దిలో ఇవి అందుబాటులో ఉంటాయి.నేషనల్, అక్టోబరు , 2024: పెప్పా పిగ్‌తో కలిసి హాస్యం, స్నేహం మరియు వినోదంతో మరపురాని సాహసయాత్ర చేసేందుకు సిద్ధంగా ఉండండి! బుక్‌మైషో లైవ్ ఎంటర్‌టైన్‌మెంట్ ఎక్స్‌పీరియన్స్‌కు చెందిన బుక్‌మైషో లైవ్ నిర్మించి, ప్రమోట్ చేస్తున్న సరికొత్త లైవ్ స్టేజ్ షో 'పెప్పా పిగ్స్ ఎడ్వెంచర్'ను ప్రదర్శించేందుకు ప్రముఖ టాయ్ అండ్ గేమ్ కంపెనీ హస్బ్రో, ఇంటర్నేషనల్ కంపెనీ నుంచి అనుమతి పొందింది.బాలలకు ఇష్టమైన, అత్యంత మనోహరమైన, యానిమేషన్ పాత్రలలో ఒకటైన పెప్పా పిగ్, తన స్నేహితులను, కుటుంబ సభ్యులను విహారయాత్రకు తీసుకువస్తోంది. ఒక సరికొత్త వినోదభరితమైన తన మూడవ సీజన్‌ను భారతదేశంలోని ప్రేక్షకులకు ఆశ్చర్యాల్ని, వినోదాన్ని అందించేందుకు వస్తోంది.భారతదేశంలోని నగరాల్లో హాస్యాన్ని, చక్కని అభ్యాసాన్ని అందించేలా కార్యక్రమాన్ని రూపకల్పన చేశారు. 'పెప్పా పిగ్స్ ఎడ్వెంచర్' నవంబరు 23-24, 2024 తేదీల్లో శిల్పకళా వేదిక ఆడిటోరియంలో ప్రతిరోజూ మూడు ప్రదర్శనలను ఇస్తుండగా, ఈసారి సరికొత్త స్క్రిప్ట్‌తో హైదరాబాద్ ప్రేక్షకులను ఇది అలరించనుంది!

కోటక్ క్రెడిట్ కార్డ్ వినియోగదారుల కోసం ప్రత్యేకమైన ప్రీ-సేల్ టిక్కెట్‌ల ప్రీ-సేల్ అక్టోబరు 8, 2024 మధ్యాహ్నం 12 నుంచి %దీశీశీనీవీూ్టశీష% లో ప్రారంభమవుతుంది. కోటక్ వైట్ మరియు వైట్ రిజర్వ్ క్రెడిట్ కార్డ్ హోల్డర్ల కోసం అధిక డిమాండ్ కలిగిన ఈ షోకు టిక్కెట్‌లకు మొదటి యాక్సెస్‌ను ప్రత్యేక ఆఫర్లతో అందిస్తోంది. 'పెప్పా పిగ్స్ ఎడ్వెంచర్' టిక్కెట్‌ల సాధారణ ఆన్-సేల్ అక్టోబరు 10, 2024 మధ్యాహ్నం 1 నుంచి ప్రత్యేకంగా భారతదేశంలోని ప్రముఖ మనోరంజన గమ్యస్థానం ప్రారంభమవుతుంది. ప్రీ-సేల్, జనరల్ ఆన్-సేల్ రెండింటికీ టిక్కెట్లు హైదరాబాద్‌లోని అన్ని షోలకు అందుబాటులో ఉంటాయి.

దీని గురించి బుక్‌మైషో బిజినెస్- లైవ్ ఈవెంట్స్ చీఫ్ ఓవెన్ రాన్‌కాన్ మాట్లాడుతూ, "పెప్పా పిగ్ ప్రపంచవ్యాప్తంగా ఉన్న బాలల, కుటుంబాల హృదయాలను కొల్లగొట్టింది. ఈ లైవ్ స్టేజ్ షో అభిమానులకు పెప్పా ప్రపంచాన్ని ఆస్వాదించేందుకు ఒక అద్భుతమైన అవకాశాన్ని అందిస్తుంది. గత రెండు సీజన్‌లలో అద్భుతమైన విజయాన్ని సాధించిన అనంతరం, ప్రేక్షకులను ఆకట్టుకునేలా హామీ ఇచ్చే సరికొత్త కథాంశాన్ని పరిచయం చేస్తున్నాము. 'పెప్పా పిగ్స్ ఎడ్వెంచర్'తో భారతదేశానికి ప్రతి ఒక్కరికి ఇష్టమైన పాత్రను తిరిగి తీసుకువస్తున్నామని ప్రకటించేందుకు మేము సంతోషిస్తున్నాము. అందరికీ ప్రియమైన థియేట్రికల్ ప్రొడక్షన్ ఈ తాజా విడత అన్ని వయసుల వారికి ఆకర్షణీయమైన, లీనమయ్యే వినోదాన్ని అందించాలనే మా నిబద్ధతకు అనుగుణంగా ఉంటుంది. ఇది సృజనాత్మకతను, ఊహాశక్తిని రేకెత్తించడమే కాకుండా, పిల్లలకు విలువైన జీవిత పాఠాలను కూడా అందిస్తుంది. కుటుంబాలన్నింటికీ మాయా మరియు భాగస్వామ్య అనుభవాలను సృష్టించడం, కాలక్రమేణా శాశ్వతంగా ఉండే ప్రతిష్టాత్మకమైన జ్ఞాపకాలను సృష్టించడమే మా లక్ష్యం.

## మొదటి రోజున 15,176 బుక్కింగ్స్ రికార్డ్‌తో భారతదేశపు మొదటి ప్యాసింజర్ %జుఎ%గా మారిన విండ్సర్

**న్యూఢిల్లీ-నవభూమి:** నిముషాలలోనే భారతదేశపు మొదటి ఇంటెలిజెంట్ విండ్సర్ కస్టమర్ల నుండి అనూహ్యమైన ప్రతిస్పందన లభించింది. 24 గంటల లోగా, కంపెనీ 15,176 బుక్కింగ్స్ సంపాదించింది, అలాంటి విజయం సాధించిన ఎంజి విండ్సర్‌ను భారతదేశపు 1వ ప్యాసింజర్ ఈవిగా చేసింది. ఈ సాధించిన విజయం భారతదేశపు మార్కెట్ లో ఫోర్-వీలర్ ఈవీల కోసం పెరుగుతున్న డిమాండ్ ను మరియు ఎలక్ట్రిక్ సంచారం వైపుగా మార్పును సూచిస్తోంది. సతీందర్ సింగ్ బజ్వా, ఛీఫ్ కమర్షియల్ ఆఫీసర్, జేఎస్ డబ్ల్యూ ఎంజి మోటార్ ఇండియా దీని గురించి వ్యాఖ్యానిస్తూ ఇలా అన్నారు, "ఎంజి విండ్సర్ ను మనస్ఫూర్తిగా స్వీకరించిన మరియు కేవలం ఒక రోజులోనే 15,176 బుక్కింగ్స్ మైలురాయికి చేరుకోవడానికి కారణమైన కస్టమర్లకు మేము ధన్యవాదాలు తెలుపుతున్నాం. ఈ విజయం భారతదేశంలో ఎలక్ట్రిక్ వాహన మార్కెట్ లో ఒక పురోగమించే శక్తిగా ఎంజి విండ్సర్ స్థానాన్ని దృఢతరం చేసింది.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
7 హైదరాబాద్ శుక్రవారం 11 । అక్టోబర్ । 2024



## హర్యానాలో అనూహ్య ఫలితాలపై విశ్లేషణ చేస్తున్నాం : రాహుల్ గాంధీ



**న్యూఢిల్లీ-నవభూమి:**హర్యానా, జమ్ము కశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయి. జమ్ము కశ్మీర్‌లో నేషనల్ కాన్ఫరెన్స్ కాంగ్రెస్ కూటమి విజయం సాధించిన విషయం తెలిసిందే. ఇక హర్యానాలో బీజేపీ హ్యాట్రిక్ విజయం నమోదు చేసింది. ఇక్కడ హస్తం పార్టీ ఓటమి చవిచూడాల్సి వచ్చింది. ఈ నేపథ్యంలో హర్యానా ఎన్నికల ఫలితాలపై కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తాజాగా స్పందించారు. హర్యానాలో అనూహ్య ఫలితాలపై విశ్లేషణ చేస్తున్నట్లు చెప్పారు. కౌంటింగ్ ప్రక్రియపై తమకు అందిన ఫిర్యాదుల గురించి ఎన్నికల కమిషన్‌కు తెలియజేస్తామన్నారు. 'హర్యానాలో అనూహ్య ఫలితాలపై మేం విశ్లేషణ చేస్తున్నాం. చాలా అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయి. వాటి గురించి ఎన్నికల సంఘానికి తెలియజేస్తాం. హర్యానాలో పార్టీ గెలుపుకోసం తీవ్రంగా శ్రమించిన కార్యకర్తలు, నేతలు.. ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు. ప్రజల హక్కులు, సామాజిక, ఆర్థిక న్యాయం కోసం కాంగ్రెస్ పోరాడుతూనే ఉంటుంది' అని రాహుల్ పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ట్వీట్ పెట్టారు.హర్యానా అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడిన విషయం తెలిసిందే. ఎగ్జిట్ పోల్స్ అంచనాలను తలకిందులు చేస్తూ బీజేపీ వరుసగా మూడోసారి విజయం సాధించింది. మంగళవారం వెలువడిన ఫలితాల్లో మొత్తం 90 అసెంబ్లీ స్థానాలకు గానూ 48 చోట్ల కమలం పార్టీ విజయం సాధించింది. కాంగ్రెస్ కేవలం 37 సీట్లకే పరిమితమైంది. ఈ ఫలితాలపై కాంగ్రెస్ నేతలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఈసీ పనితీరుతోపాటు ఈవీఎంలపైనా ఆరోపణలు చేస్తున్నారు.

## ఇండియా కూటమికి బీటలు.. స్వరం మార్చిన మిత్రపక్షాలు ఇక..



**న్యూఢిల్లీ-నవభూమి:**హర్యానా సర్వేలన్నీ కాంగ్రెస్‌కే గెలుపు అవకాశాలు అని రిపోర్టులు ఇవ్వడంతో ఆ పార్టీ ఎక్కడలేని ఆశలు పెట్టుకుంది. ఫలితాల రోజు కూడా మొదట్లో ట్రెండింగ్ కాంగ్రెస్‌కు అనుకూలంగానే కొనసాగాయి. దాంతో కాంగ్రెస్ శ్రేణులంతా సంబరాల్లో మునిగాపోయారు. రౌండ్‌లు పెరుగుతున్న కొలదీ ఫలితాలు రివర్స్ అయ్యాయి. కంప్లీటుగా బీజేపీకి అనుకూలంగా వచ్చాయి. ఇక.. ఈ ఫలితాలతో కాంగ్రెస్ పార్టీ ఒక్కసారిగా ఖంగుతింది. ఫైనల్లీ హర్యానాలో అధికారం చేపట్టలేకపోయింది. బీజేపీనే హ్యాట్రిక్ విజయం సాధించింది. రతన్ టాటా వారసుడి రేసులో ముగ్గురి పేర్లు! ముందు నుంచి హర్యానాలో తామే గెలుస్తున్నామని నమ్మకం పెట్టుకున్న కాంగ్రెస్ ఫలితాలు చేదు మిగిల్చడంతో ఆ పార్టీ నేతలు ఏవేవో ఆరోపణలు కూడా చేశారు. ఫలితాలను సరిగా లెక్కించలేదని, ఈవీఎంలలో లోపాలు ఉన్నాయంటూ ఆరోపించారు. కానీ.. వాటిని ఎన్నికల సంఘం ఖండించింది. అవన్నీ నిరాధార ఆరోపణలని తేల్చిచెప్పింది. ఇప్పటికే హర్యానా ఫలితాలతో సతమతం అవుతున్న కాంగ్రెస్ పార్టీకి మూలిగే నక్కపై తాటికాయ పడ్డ చందంగా మరో భారీ షాక్ తగిలింది. ఈ సారి మిత్రపక్షాల నుంచి ఆ సెగను ఎదుర్కోవాల్సి వచ్చింది. ! ఒక్కో ప్రాంతీయ పార్టీ జాతీయ పార్టీపై విమర్శలు చేయడం ప్రారంభించాయి. ప్రాంతీయ పార్టీలతో కాంగ్రెస్ అవకాశవాద ధోరణితో వ్యవహరిస్తున్నదని ఇండియా కూటమిలోని మిత్రపక్షాలు ఆరోపిస్తున్నాయి. హర్యానాలో గెలిచే అవకాశాలు ఎక్కువ ఉన్నా మిత్రపక్షమైన ఆప్‌ను కాంగ్రెస్ దూరం పెట్టిందని, అదే జమ్ముకశ్మీర్‌లో బలం లేదని ప్రాంతీయ పార్టీ నేషనల్ కాన్ఫరెన్స్‌తో చేతులు కలిపిందని విమర్శలున్నాయి. హర్యానాలో ఆప్‌తో పొత్తు పెట్టుకుని కాంగ్రెస్ బరిలోకి దిగి ఉంటే ఫలితాలు మరోలా ఉండేవని చెబుతున్నారు. అవకాశవాదంతోనే ఒంటరిగా బరిలోకి దిగి బొక్కాబోర్లా పడిందని మండిపడుతున్నాయి. అందాల కశ్మీర్ లో మెలిక.. లోయ ఒకరిది.. జమ్మూ మరొకరిది! ఇదిలా ఉంటే.. ఆప్ కూడా కాంగ్రెస్‌కు కటీఫ్ చెప్పే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఆప్‌తోపాటు సమాజ్‌వాదీ పార్టీ కూడా కాంగ్రెస్ పార్టీకి దూరం కానున్నట్లుగా తెలుస్తోంది. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఒంటరిగానే పోటీచేస్తామని ఇప్పటికే ఆప్ అధినేత, మాజీ సీఎం కేజ్రీవాల్ ప్రకటించారు. మరోవైపు.. యూపీ బైపోల్స్ కోసం సమాజ్‌వాదీ పార్టీ ఇప్పటికే ఐదుగురు అభ్యర్థులను ప్రకటించింది. ఇంకా అక్కడ ఎన్నికల నోటిఫికేషన్ రాకముందే పార్టీ ముందస్తుగానే అనౌన్స్ చేసింది. అయితే ఈ ప్రకటన వెనుక కాంగ్రెస్ పార్టీపై సమాజ్‌వాదీ పార్టీకి ఉన్న ఆగ్రహమేనని అర్థం అవుతోంది. సొంతకాళ్లపై నిలబడాలి.. చంద్రబాబు వ్యాఖ్యల బ్యాక్‌గ్రౌండ్ ఇదే..! హర్యానా ఎన్నికలకు ముందు కాంగ్రెస్, ఆప్ మధ్య పొత్తు కోసం చర్చలు కొనసాగాయి. సీట్ల సర్దుబాటులో కాంగ్రెస్ కాస్త పట్టుదలగా వ్యవహరించింది. దాంతో ఇరు పార్టీల మధ్య పొత్తు కుదరలేదు. హర్యానాలో పదేళ్లుగా బీజేపీ అధికారంలో ఉండడంతో ప్రభుత్వ వ్యతిరేకత, సాగు చట్టాలపై రైతుల ఆందోళన, రెజ్లర్ల ధర్నాలు, అగ్నివీర్‌పై నిరసనలు వెల్లువెత్తాయి. దాంతో అవి బీజేపీని ఓడిస్తాయని కాంగ్రెస్ గట్టి నమ్మింది. దాంతో ఆప్‌తో సీట్ల సర్దుబాటుకు వెనుకడుగు వేసిందని ఆ పార్టీ నేతలు చెప్పారు. ఇక మహారాష్ట్రలో ఈ ఏడాది చివరలో లేదంటే వచ్చే ఏడాది ప్రారంభంలో ఎన్నికలు జరగబోతున్నాయి. ఇప్పటివరకు మహారాష్ట్రంలోని శివసేన (యూబీటీ) కూడా ఇండియా కూటమిలో భాగస్వామిగా ఉంది. కానీ.. మొదటి సారి ఆ పార్టీ కూడా కాంగ్రెస్ పార్టీపై విరుచుకుపడింది. కాంగ్రెస్ పార్టీలోని అంతర్గ కుమ్ములాటల వల్లనే ఎన్నికల్లో ఓడిపోవాల్సి వస్తోందని అభిప్రాయపడ్డారు. మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ అలాగే జరిగిందని, ఇప్పుడు హర్యానాలోనూ కుమ్ములాటల వల్లే ఓడిపోవాల్సి వచ్చిందని ఆరోపించింది. ఓవర్ కాన్ఫిడెన్స్, అహంకారం వల్లే కాంగ్రెస్ ఓడిపోయినట్లు శివసేన తన అధికారిక పత్రిక సామ్నాలో పేర్కొంది. అటు.. తృణమూల్ కూడా కాంగ్రెస్ పార్టీపై ఫైర్ అయింది. కాంగ్రెస్ పార్టీ ప్రాంతీయ పార్టీలను తన అవసరాలకు మాత్రమే వాడుకుంటున్నదని, ఈ విషయాన్ని ప్రాంతీయ పార్టీలు గుర్తించాలని టీఎంసీ ఎంపీ సాకేత్ గోఖలే ట్వీట్ చేయడం సంచలనానికి దారితీసింది. తాము గెలుస్తామని అనిపిస్తే మరో పార్టీకి అవకాశం ఇవ్వం అన్నట్లుగా కాంగ్రెస్ పార్టీ వైఖరి ఉందని పేర్కొన్నారు. ఆ చిన్నచూపే కాంగ్రెస్ పార్టీని ఓడించిందని చెప్పుకొచ్చారు.

## మొబైల్ కూడా వాడని రతన్ టాటా సోదరుడు.. ఈయన మీకు తెలుసా

**న్యూఢిల్లీ-నవభూమి:** అంతర్జాతీయ స్థాయి సంస్థను నెలకొల్పి ఎందరికో ఉపాధి అవకాశాలు కల్పించి, తన సంపాదనలో 60 శాతానికిపైగా పేదల సంక్షేమానికి ఖర్చు పెట్టిన టాటా గ్రూప్ మాజీ ఛైర్మన్ రతన్ నావల్ టాటా(86) బుధవారం రాత్రి మరణించారు. రెండు దశాబ్దాలకు పైగా టాటా గ్రూప్‌నకు అధిపతిగా ఉన్న రతన్ ఇటీవల తీవ్ర అనారోగ్యంతో దక్షిణ ముంబైలోని బ్రీచ్ క్యాండీ హాస్పిటల్‌లో చేరారు. అక్కడ చికిత్స పొందుతూ.. పరిస్థితి విషమించి బుధవారం రాత్రి 11.30 గంటలకు తుది శ్వాస విడిచారు. న్యూయార్క్‌లోని ఇథాకాలోని కార్నెల్ యూనివర్సిటీలో చదువుకున్న రతన్ టాటా 1962లో భారత్‌కు తిరిగి వచ్చి కుటుంబాన్ని పోషించడానికి ఓ దుకాణంలో పనిచేశారు.డిసెంబర్ 28, 1937న నావల్ టాటా, సూని టాటా దంపతులకు పార్సీ జొరాస్ట్రియన్ కుటుంబంలో రతన్ టాటా జన్మించారు. రతన్‌కు జిమ్మీ నావల్ టాటా, నోయెల్ టాటా అనే సోదరులున్నారు. రతన్ టాటా, ఆయన తమ్ముడు జిమ్మీ ముంబయి డౌన్‌టౌన్‌లో నివసించే అమ్మమ్మ నవాజ్‌బాయి దగ్గర పెరిగారు.నిరాడంబర జీవితం..రతన్ సోదరుడు జిమ్మీ నావల్ టాటాకు డబ్బుపై కానీ, విలాసాలపై కానీ పెద్దగా ఆసక్తి లేదు. టాటా గ్రూప్ లో జిమ్మీకి కూడా వాటా ఉంది. అయితే కుటుంబ వ్యాపారంపై జిమ్మీకి అస్సలు ఆసక్తి లేదు. సోదరుడు రతన్ టాటాలాగే అరుదైన వ్యక్తిత్వం కలిగిన జిమ్మీ..ముంబైలో ఓ డబుల్ బెడ్ రూమ్ ఫ్లాట్‌లో నిరాండబర జీవితాన్ని గడుపుతున్నారు. ఆయన మొబైల్ ఫోన్ కూడా వినియోగించరు. పుస్తకాలు, వార్త పత్రికల ద్వారా సమాచారం తెలుసుకునేందుకు ఆసక్తి చూపుతారు. ఇల్లు వదిలి బయటకు వెళ్లే సందర్భాలు కూడా తక్కువే. గతేడాది జనవరిలో జిమ్మీ పుట్టినరోజున రతన్ టాటా తన తమ్ముడితో కలిసి దిగిన ఫొటోను సోషల్ మీడియాలో షేర్ చేయడంతో జిమ్మీ గురించి బయటి ప్రపంచానికి తెలిసింది.

## గుడ్ బై మై డియర్ లైట్‌హౌస్.. రతన్ టాటా యువ ఆప్తుడు శంతను నాయుడు పోస్ట్



**న్యూఢిల్లీ-నవభూమి:** దిగ్గజ పారిశ్రామికవేత్త, టాటా గ్రూప్ గౌరవ చైర్మన్ రతన్ టాటా మరణం యావత్తు దేశాన్ని దిగ్భ్రాంతికి గురి చేస్తోంది. రతన్ టాటా మృతిపట్ల పలువురు తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నారు. వ్యాపార రంగంతోపాటు దాతృత్వంలో ఆయన సేవలకు గుర్తు చేసుకుంటున్నారు. ఇదే సమయంలో రతన్ టాటాకు అత్యంత ఆప్తుడు, టాటా ట్రస్ట్‌లో పిన్న వయస్కుడైన జనరల్ మేనేజర్‌గా, అసిస్టెంట్‌గా వ్యవహరించిన శంతను నాయుడు తన స్నేహితుడి (రతన్ టాటా) మరణంపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు. 'గుడ్ బై మై డియర్ లైట్‌హౌస్' అంటూ వీడ్కోలు పలికారు.మీ మరణంతో మన స్నేహంలో శూన్యం మిగిలింది. మీరు లేని లోటును అధిగమించేందుకు ఈ జీవితాంతం ప్రయత్నిస్తాను. ఈ ప్రేమ దూరమవడంతో కలుగుతోన్న దుఃఖం పూడ్చలేనిది. గుడ్ బై.. మై డియర్ లైట్‌హౌస్' అంటూ శంతను ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు గతంలో తీసుకున్న ఫొటోలను కూడా షేర్ చేశాడు 30 ఏళ్ల శంతను. ప్రస్తుతం ఈ ట్వీట్ వైరల్ అవుతోంది.80 ఏళ్ల రతన్ టాటాకు.. ఈ శంతనుతో మంచి అనుబంధం ఏర్పడింది. 2018 నుంచి రతన్ టాటాకు శంతను అసిస్టెంట్‌గా ఉంటున్నారు. వీరిద్దరినీ కలిపింది వీధి శునకాలే. రతన్ టాటా, శంతను మధ్య భారీగా వయోబేధం ఉన్నా.. అది స్నేహానికి, వ్యాపారానికి ఏమాత్రం అడ్డుకోలేదు. ఒకరిపై మరొకరు చేతులు వేసుకుని మాట్లాడేంత సాన్నిహిత్యం ఏర్పడింది. వీరిద్దరి బంధాన్ని అర్థం చేసుకున్నవారు 'ఏజ్.. జస్ట్ ఎ నంబర్' అని తేల్చేస్తారు.

వ్యాపారంతోపాటు సామాజిక సేవలోనూ పరిచయం అక్కర్లేని పేరు రతన్ టాటాది. అలాంటి వ్యాపార దిగ్గజం భుజంపై చేయి వేసి 'ఇంకేంటి డ్యూడ్! ట్విటర్‌లో ఏం ట్వీటావు? ఇన్‌స్టాలో ఫాలోవర్స్ సంగతేంటి?' అంటూ ఆప్యాయంగా పలకరించేంత చనువు, స్నేహం శంతనుకు మాత్రమే ఉంది. రతన్ సేవా కార్యక్రమాలు, ఆయన సోషల్ మీడియా ఖాతాల వెనుక ఈ 30 ఏండ్ల యువకుడి ప్రతిభా నైపుణ్యాలు ఉన్నాయి. కాబట్టే, టాటా పితామహుడి డిప్యూటీ జనరల్ మేనేజర్ (ఛైర్మన్ ఆఫీస్)గా వ్యవహారాలు చక్కబెడుతున్నాడు శంతను.

**వయోభేదం లేని స్నేహం**

మూగజీవాల సంరక్షణతో మొదలైన ఇద్దరి పరిచయం తర్వాత స్నేహంగా మారింది. సేవా కార్యక్రమాల గురించి తరచూ చర్చించుకునేవారు. ఈమెయిల్స్ ద్వారా అభిప్రాయాలు పంచుకునేవారు. ఇదే సమయంలో రతన్ టాటాకు సోషల్ మీడియాను పరిచయం చేసింది శంతనుబాబే. ఇన్‌స్టాగ్రామ్, ట్విట్టర్, హ్యాష్ ట్యాగ్, ఎమోజీలు వాడటం.. సామాజిక మాధ్యమాలను మెరుగ్గా వినియోగించడంలో ఉండే మెలకువలన్నీ రతన్‌కు నేర్పించాడు నాయుడు. దానితోపాటుగా వ్యాపార నిర్వహణకు సంబంధించి రతన్‌కు ఎన్నో విలువైన సలహాలు కూడా అందిస్తూ నమ్మకంగా ఉంటున్నాడు.

రతన్ టాటా, శంతను మధ్య భారీగా వయోబేధం ఉన్నా.. అది స్నేహానికి, వ్యాపారానికి ఏమాత్రం అడ్డుకాలేదు. ఒకరిపై మరొకరు చేతులు వేసుకుని మాట్లాడేంత సాన్నిహిత్యం ఏర్పడింది. మెటోపాస్ కంపెనీ బాధ్యతలను చూసుకుంటూనే, పెద్ద చదువుల కోసం అమెరికా వెళ్లాడు శంతను. ఆ కుర్రాడు చదువుకుంటున్న కార్నెల్ విశ్వవిద్యాలయ గ్రాడ్యుయేషన్ వేడుకలకు రతన్ టాటా కూడా హాజరయ్యారు. ఇండియాకు వచ్చిన తర్వాత రతన్ ఆహ్వానం మేరకు బిజినెస్ అసిస్టెంట్‌గా ఉద్యోగంలో చేరాడు.

'వయసులో చిన్నవాడే అయినా ఆలోచనా ధోరణిలో మాత్రం శంతను పెద్దవాడే' అంటూ రతన్ టాటా కాంప్లిమెంట్స్ కూడా ఇచ్చారు. కరోనా కాలంలో ఎన్నో సహాయక కార్యక్రమాలు నిర్వహించారు రతన్ టాటా. ఆ పనులను దగ్గరుండి పర్యవేక్షించాడు శంతను.

**అప్పుడేం జరిగిందంటే..**

ఒకరోజు, ఆఫీసు నుంచి ఇంటికి వస్తూ.. ఓ కుక్క రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోవడం కండ్లారా చూశాడు శంతను. ఆ సంఘటన ఎంతగానో కలచివేసింది. మరోసారి ఇలాంటి ప్రమాదాలు జరగకుండా స్నేహితులతో కలిసి రంగురంగుల రేడియం బెల్ట్‌లను రూపొందించాడు. ఈ బెల్ట్ ధరించిన కుక్క రోడ్డు మీదికి వెళ్లినప్పుడు.. బెల్టులోని రంగులు వాహనాల హెడ్‌లైట్స్‌కు మెరిసి పోతాయి. దీంతో వాహనదారులు నెమ్మది కావడమో, బండిని ఆపేయడమో చేస్తారు. ఫలితంగా, ఆ మూగజీవాలకు ఎలాంటి ప్రమాదం జరగదు. చాలామంది అలాంటి బెల్టులు కావాలన్నారు.


అయితే, శంతను దగ్గర వాటి తయారీకి డబ్బు లేదు. తండ్రి సలహా మేరకు నిధుల కోసం టాటా ఇండస్ట్రీస్‌కు లేఖ రాశాడు. ముంబైకి రమ్మంటూ వాళ్లు ఆహ్వానం పంపారు. వెంటనే ఈ ప్రాజెక్టుకు నిధులు ఇవ్వడానికి ఒప్పుకొన్నారు. అలా శంతను 'మోటోపాస్' అన్న స్టార్టప్‌ను మొదలెట్టాడు. ఔత్సాహిక ఆంత్రపెన్యూర్స్ కోసం 'ఆన్ యువర్ స్పార్క్' అనే కౌన్సెలింగ్ ప్లాట్‌ఫామ్‌ను ప్రారంభించాడు. ప్రస్తుతం వృద్ధుల కోసం 'గుడ్‌ఫెలోస్' అనే స్టార్టప్‌ను నిర్వహిస్తున్నాడు శంతను నాయుడు.

## అనవసరం జగన్.. ఈ లొల్లి..!



**న్యూఢిల్లీ-నవభూమి:** ఉన్న సమస్యలు చాలవన్నట్టుగా మాజీ సీఎం, వైసీపీ అధినేత జగన్ కొత్త విమర్శలను, కొత్త వివాదాలను భుజాలపై ఎత్తుకుంటున్నారు. దీనివల్ల ఆయన మరింతగా రాజకీయ వర్గాల నుంచి విమర్శలు ఎదుర్కొ నడంతోపాటు.. కీలక పార్టీల నేతలకు కూడా టార్గెట్ అవుతున్నారు. తాజాగా హరియాణాలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలకు-ఏపీలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలకు పోలుస్తూ.. ఈవీఎంలపై అనుమానం వ్యక్తం చేశారు. అయితే.. రాజకీయంగా జగన్ ఉద్దేశం ఏదైనా.. ఈ వ్యాఖ్యలు ఆయనకు నెగిటివ్ అయ్యాయి.ప్రస్తుతం వైసీపీ పరిస్థితి సంక్లిష్టంగా ఉంది. ఎక్కడ ఏ చిన్న అవకాశం వచ్చినా.. పార్టీని, పార్టీ అధినేతను కూడా ఇతర పార్టీలు టార్గెట్ చేస్తున్నాయి. మరీ ముఖ్యంగా టీడీపీ అనేక రూపాల్లో వైసీపీని లక్ష్యంగా చేసుకుని దూకుడు ప్రదర్శిస్తోంది. మరోవైపు.. 11 అసెంబ్లీ స్థానాలకే పరిమితం కావడం.. లోక్‌సభలో 4 సీట్లకే పరిమితం కావడం వంటివి జగన్‌కు ఇబ్బందిగా మారింది. ఇంకోవైపు.. రాజ్యసభ సభ్యులు ఎప్పుడు ఎవరు ఉంటారో.. ఎవరు పోతారో తెలియని పరిస్థితి కూడా ఏర్పడింది.ఇలాంటి కీలక సమయంలో గతంమరిచిపోయి.. భవిష్యత్తుపై జగన్ దృష్టి పెట్టాల్సి ఉంది. ముఖ్యంగా కేంద్రంలోని బీజేపీ నాయకత్వానికి ఆయన చేరువ కావాల్సి కూడా ఉంది. లేకపోతే.. ఇప్పటికిప్పుడు కాకపోయినా.. రాబోయే రోజుల్లో అయినా కేంద్రంలోని బీజేపీ పెద్దలు జగన్‌ను టార్గెట్ చేస్తే అప్పుడు సమీకరణలు పూర్తిగా మారిపోయే అవకాశం ఉంది. ఇదే జరిగితే.. వైసీపీపైనా పెను ప్రభావం పడుతుందని పరిశీలకులు చెబుతున్నారు. ఇలాంటి సమయంలో ఈవీఎంలు, హరియాణాలో బీజేపీ విజయం, కాంగ్రెస్ ఓటమి వంటివాటిని ప్రస్తావించడం ద్వారా జగన్‌కుఏపీలో పెరిగే ఓటు బ్యాంకు అంటూ ఏమీ ఉండదు. పోనీ.. కాంగ్రెస్ పార్టీకి దన్నుగా నిలిస్తే.. అప్పుడేమైనా ప్రయోజనం ఉంటుందా? అంటే.. అది కూడా కష్టమనే అంటున్నారు. ఇలాంటి సమయంలో జగన్ ఆచి తూచి వ్యవహరించాలనేది మేధావుల సూచన. అలా కాకుండా..లేనిపోని విషయాలను భుజాన వేసుకుంటే అంతిమంగా నష్టపోయేది వైసీపీనేనని ఆయన గుర్తించాలి.

## అద్భుతః... అంతరిక్షం నుంచి మిల్టన్ హరికేన్ ఇలా ఉంది!



**న్యూఢిల్లీ-నవభూమి:**తర్వాత పశ్చిమ తీరాన్ని తాకనున్న బలమైన నాలుగో కేటగిరీ తుఫాను.. మిల్టన్ హరికేన్ రాక కోసం ఫ్లోరిడా సిద్ధమైందని అంటున్నారు. ఈ సమయంలో లక్షలాది మంది ఫ్లోరిడా ప్రజలు రాష్ట్రాన్ని ఖాళీ చేయాలనే ఆదేశాలు అందుకున్నారు. ఈ హెచ్చరికను విస్మరించినవారు భయంకరమైన పోరాటాన్ని ఎదుర్కోవలసి ఉంటుందని అధికారులు తెలిపారు.సుమారు 3.3 మిలియన్ల కంటే ఎక్కువ మంది ప్రజలు నివసించే టంపా బే ప్రాంతంలో మిల్టన్ హరికేన్ తాకినప్పుడు విస్తృతంగా విధ్వంసం జరిగే అవకాశం ఉందని అంటున్నారు. ఈ సందర్భంగా స్పందించిన ప్రభుత్వం... 100 సంవత్సరాలలో అత్యంత ఘోరమైన తుఫాన్ లలో ఇది ఒకటి అని ప్రకటించింది.ప్రస్తుతం గల్ఫ్ ఆఫ్ మెక్సికో మీదుగా సన్ షైన్ స్టేట్ కి ఎదురుగా ఉన్న అట్లాంటిక్ మహాసముద్రం వైపు తూర్పు దిశగా పయనిస్తోందని చెబుతున్నారు. ఇదే సమయంలో మిల్టన్ పరిమాణం పెరుగుతోందని, తుఫాను గాలులు గత 24 గంటల్లో 105 నుంచి 125 మైళ్ల వరకూ విస్తరించారయని అంటున్నారు. బలమైన గాలులతో వర్షం మొదలవ్వనుందని చెబుతున్నారు.మరోపక్క ఫ్లోరిడాలో భారీ హరికేన్ తో పోరాడుతున్న వారిలో వేలాది మంది బ్రిటీషర్లు ఉన్నారని అంటున్నారు. దీంతో విదేశాంగ కార్యాలయం ఫ్లోరిడాలో ఉన్నవారికి, అటుగా ప్రయాణిస్తున్నవారిని హెచ్చరించింది. ఆ సంగతి అలా ఉంటే... మిల్టన్ హరికేన్ అంతరిక్షం నుంచి చేస్తే ఎలా ఉంటుందో ఓ వ్యోమగామి వీడియో తీసి పంపించారు. ఇది వైరల్ గా మారింది.అవును... ఇంటర్నేషనల్ స్పేస్ స్టేషన్ లో స్పేస్ ఎక్స్ క్రూ-8 మిషన్ కు కమాండర్ గా ఉన్న మాథ్యూ డొమినిక్.. మిల్టన్ హరికేన్ తుఫాను ఎలా ఉంటుందో వీడియో తీసి, ఆ ఫుటేజీని ఎక్స్ ద్వారా పంచుకున్నారు. ఈ సందర్భంగా... మేము ఈ రోజు సుమారు రెండు గంటల క్రితం మిల్టన్ హరికేన్ మీదుగా ప్రయాణించాము.. ఇది నిన్న స్పష్టంగా లేదు కానీ ఈ రోజు మాత్రం పెద్దదిగా కనిపించింది అని తెలిపారు.ప్రస్తుతం దీనికి సంబంధించిన వీడియో కింద కామెంట్ సెక్షన్ లో నెటిజన్లు తమ అద్భుత వీక్షణ అనుభవాన్ని పంచుకుంటున్నారు. ఇదొక అద్భుతం అని నొక్కి చెబుతున్నారు. ఇప్పుడు ఈ వీడియో నెట్టింట వైరల్ గా మారింది!

## పార్సీ మతస్తుడైన రతన్ టాటా అంత్యక్రియలు ఎలా చేస్తున్నారు.. ఎందుకు..?



**న్యూఢిల్లీ-నవభూమి:**రతన్ టాటా అంత్యక్రియలు మహారాష్ట్ర ప్రభుత్వ లాంఛనాలతో చేయనున్నట్లు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి షిండే ప్రకటించారు. ఆ సంగతి అలా ఉంటే... పార్సీ మతస్తుడైన రతన్ టాటా అంత్యక్రియలు జొరాస్ట్రియన్ సంప్రదాయాల ప్రకారం నిర్వహిస్తారా.. లేక, హిందూ సంప్రదాయం ప్రకారం చేస్తారా అనే సందేహానికి తెర దించారు. దీనిపై క్లారిటీ వచ్చిందని తెలుస్తోంది. అవును... రతన్ టాటా పార్సీ మతస్తుడు అవ్వడం వల్ల జొరాస్ట్రియన్ సంప్రదాయాల ప్రకారమే అంత్యక్రియలు నిర్వహించాలి! అయితే... నేడు రతన్ టాటా అంత్యక్రియలు హిందూ సంప్రదాయంలోనే నిర్వహించనున్నట్లు తెలిస్తోంది. 2022 సెప్టెంబర్ లో టాటా సన్స్ మాజీ ఛైర్మన్ సైరస్ మిస్త్రీ అంత్యక్రియలు కూడా హిందూ ఆచారాల ప్రకారమే చేశారు. అయితే అందుకు ఓ ప్రత్యేక కారణం ఉంది. నాడు కోవిడ్-19 మహమ్మారి సమయం కావడంతో మృతదేహాలను దేహాలను దహనం చేసె పద్ధతుల్లో మార్పులు వచ్చాయి. ఆ సమయంలో అంత్యక్రియల ఆచారలపై పార్సీ సమాజం నిషేధం విధించింది. దీంతో... సైరస్ మిస్త్రీ అంత్య క్రియలు నాడు హిందూ ఆచారాల ప్రకారమే జరిగాయి. అయితే... ఇప్పుడు అలాంటి నిషేధాలు, కండిషన్లూ ఏమీ లేనప్పటికీ రతన్ టాటా అంత్యక్రియలు హిందూ సంప్రదాయం ప్రకారమే చేస్తున్నారని అంటున్నారు. వాస్తవానికి పార్సీలలో అంత్యక్రియల సంప్రదాయం 3 వేల సంవత్సరాల నాటిదని చెబుతారు. అయితే ఈ పార్సీ సమాజంలో అంత్యక్రియల విధానం చాలా విభిన్నంగా ఉంటుంది. ఈ సాంప్రదాయం ప్రకారం... మృతదేహాన్ని కాల్చడం కానీ పాతిపెట్టడం కానీ ఉండదు. ఈ మతాచారం ప్రకారం... మరణం తర్వాత టవర్ ఆఫ్ సైలెన్స్ అని పిలవబడే సంప్రదాయ స్మశానవాటికలో డేగలు, రాబందులు తినడానికి శరీరాన్ని బహిరంగం ప్రదేశంలో వదిలేస్తారు. ఇది పార్సీ సమాజ ఆచారంలో ఓ భాగం! అయితే... టవర్ ఆఫ్ సైలెన్స్ కు సరైన స్థలం లేకపోవడంతో పాటు డేగలు, రాబందులు వంటి పక్షులు దాదాపుగా అంతరించిపోవడంతో.. గత కొన్నేళ్లుగా పార్సీ సమాజంలో ప్రజలు అంత్యక్రియల తీరును మార్చుకొవడం ప్రారంభించారు. వాస్తవానికి వీరి పద్ధతి ప్రకారం అంత్యక్రియల్లో 6 దశలు ఉంటాయి. ఇందులో భాగంగా ముందుగా భౌతికకాయానికి స్నానం చేయించి.. తెలుగు రంగు దుస్తులు ధరింపచేస్తారు. దుష్టశక్తులు దాడిచేయకుండా ప్రార్థనలు చేస్తారు. ఆ సమయంలో ప్రేతాత్మలను ఎదుర్కోవడానికని ఓ శునకాన్ని తీసుకొచ్చి భౌతికకాయం పక్కన ఉంచుతారు. ఇక రెండో దశలో.. మృతదేహాన్ని కుటుంబ సభ్యులు, స్నేహితులు, బంధువుల సందర్శనార్థం ఉంచుతారు. ఈ సమయంలో అతడు చేసిన తప్పులేమైనా ఉంటే క్షమించాలని కోరతారు. ఇక మూడోదశలో ఆ మృతదేహాన్ని అంత్యక్రియల కోసం ఊరేగింపుగా తీసుకెళ్తారు. ఇక నాలుగో దశలో... జొరాస్ట్రియన్ సంప్రదాయం ప్రకారం టవర్ ఆఫ్ సైలెన్స్ కి తీసుకెళ్లి.. అక్కడ ఏకాంత ప్రదేశంలో మృతదేహాన్ని ఉంచుతారు. ఆ సమయంలో మృతదేహాన్ని డేగలు, రాబందులు ఆరగిస్తాయి. ఇక ఐదో దశలో మూడు రోజుల పాటు ప్రార్థనలు నిర్వహిస్తారు. ఆ మూడు రోజుల్లోనూ శరీరం నుంచి ఆత్మ వేరుపడుతుందని ఫారసీలు నమ్ముతారు. ఇక చివరి దశలో భాగంగా... ఆ వ్యక్తి మరణించిన నాలుగో రోజు, పదో రోజు, పదమూడో రోజు సంతాప కార్యక్రమాలు నిర్వహిస్తారు.

## ఆమె అడుగు పెట్టడంతోనే కాంగ్రెస్‌కు ఓటమి.. వినేష్ ఫోగట్‌పై బ్రిజ్ సంచలన వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ-నవభూమి:**హరియాణా అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓటమికి ఆ పార్టీ ఎమ్మెల్యే, స్టార్ రెజ్లర్ వినేష్ ఫోగటే కారణమని డబ్ల్యూఎఫ్ఐ మాజీ అధ్యక్షుడు, బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. వినేష్ వల్లే కాంగ్రెస్ పార్టీ సర్వ నాశనమైందని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఆమె కాంగ్రెస్‌లో ఉండటమే హరియాణా అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ ఓటమికి కారణమని పేర్కొన్నారు. "వో జహా జహా జాయేగీ, సత్యనాష్ హోగా (ఆమె ఎక్కడికి వెళ్లినా విధ్వంసమే)" అని విమర్శించారు.

తన పేరు వాడుకుని వినేష్ జులానా సీటు నుంచి గెలుపొందారని, అందుకే తాను గొప్ప వ్యక్తినని పేర్కొన్నారు. "చాలా మంది %దీజ్రూ% అభ్యర్థులు 'జాట్' జనాభా అత్యధికంగా ఉన్న స్థానాల్లో గెలిచారు. ఆందోళనలు చేసిన రెజ్లర్లు హరియాణాకు చెందిన హీరోలు కాదు. జూనియర్ రెజ్లర్లందరికీ కూడా వారు విలన్‌లే. వినేష్ గెలవడానికి నా పేరు వాడుకున్నారు. అందుకు నేను కారణమంటే నాకంటే గొప్ప వ్యక్తి ఎవరు. కానీ ఆమె గెలిచిం కాంగ్రెస్‌ను ఓడించింది" అని బ్రిజ్ భూషణ్ అన్నారు. హరియాణా అసెంబ్లీ ఎన్నికలలో జులానా అసెంబ్లీ నియోజకవర్గం నుంచి వినేష్ గెలిచిన కొన్ని గంటల తరువాత బ్రిజ్ భూషణ్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సంవత్సరం ప్రారంభంలో వినేష్ ఫోగట్, తోటి రెజ్లర్ బజరంగ్ పునియాతో కలిసి అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్‌లో చేరారు. అనంతరం కాంగ్రెస్.. వినేష్‌కు ఎమ్మెల్యే టికెట్ ఇచ్చింది.

## సచివాలయాల బాధ్యత ఎవరిది...కూటమి డెసిషన్ అదే ?

**న్యూఢిల్లీ-నవభూమి:** వైసీపీ అపర సృష్టి అయిన సచివాలయ వ్యవస్థను ఏమి చేయాలి అన్నది ఆలోచించు కునేందుకు టీడీపీ కూటమి ప్రభుత్వానికి నాలుగు నెలల సమయం పట్టింది. గురువారం ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగే మంత్రివర్గ సమావేశంలో ఏపీలోని సచివాలయాల విషయంలో కీలకమైన నిర్ణయం తీసుకుంటుంది అని అంటున్నారు. ఏపీలో లక్షా పాతిక వేలమంది పనిచేసే సచివాలయాలు ఏకంగా పదిహేను వేల దాకా ఉన్నాయి. వీటిలో ఒక్కో దానిలో పది మంది దాకా సిబ్బంది పనిచేస్తున్నారు. అక్టోబర్ 2021 నాటికి, 15,004 గ్రామ, వార్డు సచివాలయాలు 2,54,832 వాలంటీర్లతో సేవలను ప్రారంభించింది. దాదాపు 3.2 కోట్ల మందికి సేవ చేయడానికి పెన్షన్‌లు, నెలవారీ ప్రభుత్వ పథకాలతో సహా అందించేందుకు వీటిని ఏర్పాటు చేశారు. రాకెట్ విడిచిన స్పెయిన్ టెన్నిస్ బుల్! ఈ సచివాలయాల నిర్వహణ అన్నది కూటమి ప్రభుత్వానికి భారంగా ఉంది. ఎందుకు అంటే సిబ్బంది ఎక్కువగా ఉన్నారు. పైగా ప్రతీ రెండు వేల మందికి ఒక సచివాలయం ఏర్పాటు చేశారు. దాంతో సచివాలయాలలో పది మందికి ఇద్దరు ముగ్గురుకి మాత్రమే పని ఉంది అని అంటున్నారు. వీరి విషయంలో ఎట్టకేలకు కూటమి ప్రభుత్వం తేల్చబోతోంది. సచివాలయాలను పంచాయతీలను అప్పగించాలని అనుకుంటోందిట.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in



# మన దేశం కోసం పుట్టినందుకు ధన్యవాదాలు సార్.. రతన్ టాటాకు టాలీవుడ్ ప్రముఖుల నివాళి



ప్రముఖ వ్యాపార దిగ్గజం, టాటా సన్స్ గౌరవ ఛైర్మన్ రతన్ టాటా (86) వృద్ధాప్య సమస్యలతో ఐసీయూలో చికిత్స పొందుతూ బుధవారం రాత్రి తుదిశ్వాస విడిచారని తెలిసిందే. ఆయన మృతి పట్ల ప్రజలతోపాటు రాజకీయ వేత్తులు, సినీ ప్రముఖులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు. దేశానికి రతన్ టాటా సేవలను గుర్తు చేసుకుంటూ ఘనంగా నివాళులర్పిస్తున్నారు. భారతీయులందరికీ ఇది బాధాకరమైన రోజు.

తరతరాలుగా ఏ ఒక్క భారతీయుడు కూడా ఆయన సేవలను ఏదో రకంగా అందుకోని వ్యక్తి లేడు. మన దేశం చూసిన గొప్ప దార్శనికులలో ఒకరు. నిజమైన పురాణ పారిశ్రామికవేత్త, పరోపకారి అని చిరంజీవి ట్వీట్ చేశాడు.

నవచిత్ర





## యానిమల్ బ్యూటీ.. కాబోయేవాడు ఇలా ఉండాలి


సందీప్ రెడ్డి వంగా యానిమల్ చిత్రంలో రణబీర్ సరసన నటించింది త్రిప్తి డిమ్రీ. ఓవర్ నైట్ లో అసాధారణ పాపులారిటీ సంపాదించింది. అప్పటి నుండి ఈ బ్యూటీ వెంటపడేవాళ్లు ఎక్కువయ్యారు. సూట్ కేసులతో నిర్మాతలు అడ్వాన్సులు అందిస్తున్నారు. కొత్త ప్రాజెక్టులకు ఒప్పందాలు కుదుర్చుకుంటున్నారు. ఇటీవల బ్యాడ్ న్యూజ్ లో నటించింది. ఈ సినిమా కూడా చెప్పుకోదగ్గ విజయం సాధించింది. మునుముందు వరుసగా సినిమాలు రిలీజ్ కానున్నాయి. వీటిలో త్రిప్తీ గ్లామర్ షో పై అంచనాలు భారీగా ఉన్నాయి. ఖేల్ ఖతమ్ దర్వాజా బంద్.. రానా ఇంట్రెస్టింగ్ అప్డేట్..ఇక వ్యక్తిగత విషయాలు టచ్ చేస్తే... త్రిప్తీ చాలా కాలంగా సామ్ మర్చంట్‌తో రిలేషన్ లో ఉందన్న కథనాలొచ్చాయి. కానీ దానిని ఈ భామ కన్ఫామ్ చేయలేదు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో తన లవ్ లైఫ్ గురించి మాట్లాడింది. తనకు కాబోయేవాడు ఎలా ఉండాలో కూడా ఈ సందర్భంగా ప్రస్తావించింది. ఇంతకీ త్రిప్తీకి కాబోయేవాడు ఎలా ఉండాలి? అంటే... 1993 రొమ్-కామ్ కభీ హాన్ కభీ నాలో షారుఖ్ ఖాన్ తన ప్రియురాలిపై ఎలాంటి ప్రేమను కనబరుస్తారో అలాంటి స్వచ్ఛమైన ప్రేమను అనుభవించాలనుకుంటున్నట్లు పేర్కొంది. ధూమ్‌లో ఉదయ్ చోప్రా పాత్రలాగే తాను కూడా ఉంటానని త్రిప్తీ దిమ్రీ పేర్కొన్నారు.మెయిన్ ఫిల్మోన్ వాలీ రొమాంటిక్ హన్అని త్రిప్తీ డిమ్రీ తన యూట్యూబ్ ఛానెల్‌లో రణ్‌వీర్ అల్లాబాడియాతో ఇంటరాక్షన్‌లో చెప్పారు. షారుఖ్ ఖాన్-సుచిత్రా కృష్ణమూర్తిల కభీ హాన్ కభీ నా%-% తనకు ఇష్టమైన రొమాంటిక్ సినిమా అని పేర్కొంది. రొమాంటిక్ కామెడీలో %-%కింగ్ ఆఫ్ రొమాన్స్ పాత్ర గురించి మాట్లాడుతూ..ఆ సినిమాలో ఉన్న అమాయకత్వం నిజమైన ప్రేమకు చిహ్నం అని పేర్కొంది. %వా=ఖ% పాత్ర (సునీల్)కు అన్నపై ఉన్న ప్రేమ స్వచ్ఛమైనది.. అమాయకమైనది.. అందువల్ల కాబోయే వాడి నుంచి అలాంటి ప్రేమను పొందాలనుకుంటోంది. నిజానికి మన మనసుకు దగ్గరయ్యే వాడిని ఎప్పటికీ కనుగొనలేమని త్రిప్తీ అంది. ప్రతి ఒక్కరిలో లోపాలు ఉన్నాయని..తనకు కూడా కొన్ని ఉన్నాయని పేర్కొంది. కానీ ఒక జంట ఇలాంటి వాటిని దాటి వెళ్ళే విధానం, ఒకరికొకరు రాజీపడటం, అర్థం చేసుకోవడం, మంచిపై దృష్టి పెట్టడం ముఖ్యం.. అని అంది. అదే ఇంటర్వ్యూలో త్రిప్తీ తాను సంబంధాల విషయంలో ఎప్పుడూ సీరియస్‌గా ఉంటానని, 2004 యాక్షన్ థ్రిల్లర్ చిత్రం ధూమ్ 2లోని ఉదయ్ చోప్రా పాత్ర సబ్ ఇన్‌స్పెక్టర్ అలీ అక్బర్ ఫతే ఖాన్‌తో ఎలా ప్రవర్తిస్తుందో అలానే ఉంటానని అంది. తాను ప్రేమించే యువతితో పిల్లల్ని కనాలని కలలు గనే కుర్రాడిగా ఉదయ్ చోప్రా పాత్రను ధూమ్2 లో చిత్రీకరించారు.

## ప్రభాస్ సినిమాలో విలన్‌గా గోపీచంద్ కన్‌ఫర్మ్!

కథానాయకులు ప్రభాస్ గోపీచంద్‌ల స్నేహబంధం గురించి అందరికి తెలిసిందే. ముఖ్యంగా గోపీచంద్‌కు, ఆయన కెరీర్‌కు ప్రభాస్ ఎప్పుడు తన వంతు సహకారం అందిస్తుంటాడు. ప్రస్తుతం గోపీచంద్ విశ్వం(అనే సినిమాలో నటించాడు. కావ్యథాపర్(హీరోయిన్‌గా శ్రీనువైట్ల దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం రేపు ప్రేక్షకుల ముందుకు రానుంది. పీపుల్స్‌మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మించారు. కాగా ఈ చిత్రం ప్రమోషన్స్‌లో పాల్గొన్న గోపీచంద్‌కు.. 'మళ్లీ మీరు విలన్‌గా నటించే అవకాశం వుందా?' అని అడిగితే.. హీరోగా చాలా కంఫర్ట్‌గా వున్నానని ఇప్పట్లో అలాంటి వుద్దేశం లేదని చెప్పాడు, అయితే 'ఒకవేళ మీ స్నేహితుడు ప్రభాస్ సినిమాలో పవర్‌ఫుల్ విలన్ పాత్ర వస్తే చేస్తారా' అన్నప్పుడు మాత్రం తప్పకుండా చేస్తాను. అలాంటి కథ కోసం మేమిద్దరం ఎదురుచూస్తున్నాం అని సమాధానమిచ్చాడు గోపీచంద్. కాగా ప్రస్తుతం ప్రభాస్ రాజాసాబ్‌తోపాటు హను రాఘవపూడిచిత్రంలో ఫౌజీ అనే వర్కింగ్ టైటల్‌తో రూపొందుతున్న ఓ చిత్రంలో నటిస్తున్నాడు. ఇటీవల ఈ చిత్రం ఓ షెడ్యూల్‌ను కూడా పూర్తిచేసుకుంది. ఈ చిత్రంలో ప్రభాస్ బ్రిటిష్ సైనికుడిగా కనిపిస్తాడు. అయితే ఈ చిత్రంలో ఓ నెగెటివ్ రోల్‌కు గోపీచంద్‌ను అనుకున్నాడట దర్శకుడు. ఇటీవల గోపీచంద్‌కు హను రాఘవపూడి ఆ కథను కూడా నెరేషన్ ఇచ్చేశాడట. అయితే ఇంకా గోపీ నుంచి పూర్తి గ్రీన్‌సిగ్నల్ రాలేదని తెలిసింది. మైత్రీ మూవీమేకర్స్ పతాకంపై నవీన్ ఎర్నని, రవిశంకర్ ఈ పాన్ ఇండియా చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇంతకు ముందు గోపీచంద్ తేజ దర్శకత్వంలో తెరకెక్కిన జయం, నిజం సినిమాలతో పాటు ప్రభాస్ హీరోగా తెరకెక్కిన వర్షం చిత్రాల్లో కూడా ప్రతినాయకుడిగా కనిపించిన సంగతి తెలిసిందే.




## ఖేల్ ఖతమ్ దర్వాజా బంద్..
# రానా ఇంట్రెస్టింగ్ అప్డేట్..




ఖేల్ ఖతమ్ దర్వాజా బంద్.. టైటిల్ వింటేనే ఇంట్రెస్టింగ్ ఉంది కదా! ఇప్పుడు ఆ టైటిల్ తో మంచి ఎంటర్టైనింగ్ మూవీ రెడీ అవుతోంది. డియర్ మేఘా, భాగ్ సాలే వంటి విభిన్నమైన సినిమాలతో తెలుగు సినీ ప్రియులను అలరించిన ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ వేదాన్ష్ క్రియేటివ్ వర్క్స్ నిర్మిస్తోంది. హిలారియస్ ఫన్ రైడ్ గా నిర్మాత అర్జున్ దాస్యన్ రూపొందిస్తున్నారు. తన బ్యానర్ పై నాలుగో చిత్రంగా ఖేల్ ఖతమ్ దర్వాజా బంద్ ను ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు. ఖేల్ ఖతమ్ దర్వాజా బంద్ లో హీరో హీరోయిన్లుగా రాహుల్ విజయ్, నేహా పాండే నటిస్తున్నారు. అశోక్ రెడ్డి కడడోరి దర్శకత్వం వహిస్తున్నారు. కొద్ది రోజుల క్రితం మేకర్స్ షూటింగ్ స్టార్ట్ చేసినట్లు తెలుస్తోంది. తాజాగా సినిమా నుంచి క్రేజీ అప్డేట్ ఇచ్చారు. టాలీవుడ్ హల్క్ రానా దగ్గుబాటి చేతుల మీదుగా ఫస్ట్ లుక్ పోస్టర్ ను ఆవిష్కరించి టైటిల్ ను రివీల్ చేశారు. ప్రస్తుతం ఫస్ట్ లుక్ పోస్టర్.. సోషల్ మీడియాలో మంచి రెస్పాన్స్ అందుకుంటోంది. మూవీపై సాలిడ్ బజ్ క్రియేట్ చేస్తోంది. రానా రిలీజ్ చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్ లో హీరో రాహుల్ విజయ్, హీరోయిన్ నేహా పాండే ఒక చిన్న ఇంట్లో దాక్కున్నట్టు కనిపించారు. డోర్ దగ్గర ఎవరి కోసమో చూస్తున్నట్లు నిలుచున్నారు. ఆ ఇంటి చుట్టూ గ్రామీణ నేపథ్యం కనిపిస్తుంది. పచ్చటి పొలాలు, కోళ్లు ఉన్నాయి. క్రేజీ టైటిల్ తో పాటు ఆహ్లాదకరమైన వాతావరణంతో ఉన్న పోస్టర్ అందరినీ ఆకట్టుకుంటోంది. సినిమా కచ్చితంగా థియేటర్లలో సినీ ప్రియులను మెప్పించనుందని మేకర్స్ ధీమా వ్యక్తం చేస్తున్నారు. యమా స్టైలిష్ గా బాక్సాఫీస్ హీరో.. ఫిదా అవ్వాల్సిందే! ఖేల్ ఖతం దర్వాజా బంద్ మూవీలో రాహుల్ విజయ్, నేహాతో పాటు గెటప్ శ్రీను, అజయ్ ఘోష్, మురళీధర్ గౌడ్, గంగవ్వ, రచ్చ రవి, రవి వర్మ తదితరులు నటిస్తున్నారు. సురేష్ బొబ్బిలి మ్యూజిక్ అండ్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నారు. త్వరలో మరిన్ని వివరాలు మేకర్స్ ప్రకటించనున్నారు. 2024లోనే సినిమా రిలీజ్ అయ్యే అవకాశం ఉందని వార్తలు వస్తున్నాయి. మరి ఖేల్ ఖతం దర్వాజా బంద్ మూవీ ఎప్పుడు విడుదల అవుతుందో వేచి చూడాలి.


## రతన్ టాటా లెజెండరీ ఐకాన్.. ప్రతి క్షణాన్ని గుర్తుంచుకుంటా : రజినీకాంత్





రతన్ టాటా మరణంపై స్టార్ నటుడు రజినీకాంత్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తన విజన్, అభిరుచితో భారతదేశాన్ని ప్రపంచ వేదికపై నిలిపిన గొప్ప లెజెండరీ ఐకాన్ రతన్ టాటా అని కొనియాడారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు.'తన విజన్, అభిరుచితో భారతదేశాన్ని ప్రపంచ వేదికపై నిలిపిన గొప్ప లెజెండరీ ఐకాన్ రతన్ టాటా. వేలాది మంది పారిశ్రామికవేత్తలకు స్ఫూర్తినిచ్చిన వ్యక్తి. ఎన్నో తరాలుగా లక్షలాది ఉద్యోగాలు సృష్టించిన వ్యక్తి. అందరి నుంచి ప్రేమ, అభిమానం, గౌరవం పొందిన వ్యక్తి. ఆయనతో గడిపిన ప్రతి క్షణాన్ని ఎప్పటికీ గుర్తుంచుకుంటా. ఆయనకు నా ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నా' అని పేర్కొన్నారు.

## బ్రూక్ ఫాస్టెస్ట్ ట్రిపుల్ సెంచరీ.. చరిత్ర సృష్టించిన ఇంగ్లండ్



**న్యూఢిల్లీ-నవభూమి:** ఇంగ్లండ్ జట్టు రికార్డులు బద్దలు కొడుతోంది. సుదీర్ఘ ఫార్మాట్‌లో బజ్‌బాల్ ఆటతో ప్రకంపనలు సృష్టించిన ఆ జట్టు ఇప్పుడు పాకిస్థాన్‌పై రికార్డు స్కోర్ కొట్టింది. యువకెరటం హ్యారీ బ్రూక్ (317) తొలి ట్రిపుల్ సెంచరీతో చెలరేగాడు. మాజీ కెప్టెన్ జో రూట్(262) ద్విశతం బాదేశాడు. ఈ ఇద్దరూ నాలుగో వికెట్‌కు రికార్డు భాగస్వామ్యంతో చరిత్ర సృష్టించాడు. దాంతో తొలి ఇన్నింగ్స్‌ను ఇంగ్లండ్ 823-7 వద్ద డిక్లేర్ చేసింది. ముల్తాన్ వేదికగా జరుగుతున్న తొలి టెస్టులో పరుగుల వరద పారుతోంది. పాకిస్థాన్, ఇంగ్లండ్ ఆటగాళ్లు పోటాపోటీగా సెంచరీలతో కదం తొక్కారు. తొలుత షాన్ మసూద్(151), అబ్దుల్లా షఫీక్(102), అఘా సల్మాన్(104)ల శతకమోతతో పాక్ తొలి ఇన్నింగ్స్‌లో 556 పరుగులకు ఆలౌటయ్యింది. ఆ తర్వాత బ్యాటింగ్‌కు దిగిన ఇంగ్లండ్ సైతం దీటుగా బదులిచ్చింది. మాజీ సారథి జో రూట్(262 : 375 బంతుల్లో 17 ఫోర్లు).. హ్యారీ బ్రూక్(317: 322 బంతుల్లో 29 ఫోర్లు, 3 సిక్సర్లు)లు విధ్వంసక ఇన్నింగ్స్‌తో పాక్ బౌలర్లను ఉతికేశారు. క్రీజులో పాతుకుపోయిన ఈ ఇద్దరూ ఇంగ్లండ్ ఇన్నింగ్స్‌కు వెన్నెముకలా నిలుస్తూ.. రికార్డు స్కోర్ అందించారు. బ్రూక్ అయితే.. టెస్టుల్లో వేగవంతమైన రెండో ట్రిపుల్ సెంచరీ నమోదు చేశాడు.

## గాయాలతో వేగలేక వీడ్కోలు.. టెన్నిస్ దిగ్గజం రికార్డులివే..!



**న్యూఢిల్లీ-నవభూమి:** మాజీ వరల్డ్ నంబర్ 1 రఫెల్ నాదల్ టెన్నిస్‌కు వీడ్కోలు పలికాడు. కోట్లాది మంది అభిమానులను ఆశ్చర్యానికి గురి చేస్తూ సుదీర్ఘ కెరీర్‌కు స్పెయిన్ బుల్ చరమగీతం పాడాడు. 22 గ్రాండ్‌స్లామ్ టైటిళ్లు గెలుపొందిన రఫా గాయాలతో వేగలేక ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. ఆఖరి సారిగా దేశం తరఫున డేవిస్ కప్‌లో ఆడతానని 38 ఏండ్ల నాదల్ వెల్లడించాడు. 'నవంబర్‌లో మలగాలో జరుగబోయే డేవిస్ కప్‌లో స్పెయిన్ తరఫున చివరిసారి ఆడుతా. నిజం చెప్పాలంటే.. గత కొన్ని ఏండ్లు చాలా కష్టంగా గడిచాయి. మరీ ముఖ్యంగా గత రెండు ఏండ్లు ఎన్నో బాధలు పడ్డాను. ఎంతో ఇష్టమైన ఆటకు వీడ్కోలు పలకడం ఎంతో కష్టమైన నిర్ణయం. అందుకు నాకు ఎంతో సమయం పట్టింది. అయితే.. జీవితంలో ప్రతిదానికి ఆరంభం ఉన్నట్టే ముగింపు కూడా ఉంటుంది' అని నాదల్ తన వీడ్కోలు ప్రకటనలో తెలిపాడు.

**దిగ్గజాలను ఓడిస్తూ..**

స్పెయిన్ బుల్‌గా పేరొందిన నాదల్ టెన్నిస్ దిగ్గజ ఆటగాళ్లలో ఒకడు. రోజర్ ఫెదరర్, ఆండీ రాడిక్, లీటన్ హెవిట్.. వంటి దిగ్గజాలు టెన్నిస్‌ను ఏలుతున్న రోజుల్లో నాదల్ అరంగేట్రం చేశాడు. సంచలనంగా దూసుకొచ్చిన నాదల్ అద్భుత విజయాలతో అందర్నీ ఆశ్చర్యపరిచాడు.

నవక్రీడ

## భారత్ కొత్త చరిత్ర.. ఏషియన్ టీటీ చాంపియన్‌షిప్‌లో మహిళల జట్టుకు కాంస్యం



**అస్తానా-నవభూమి:** ఏషియన్ టీటీ చాంపియన్‌షిప్‌లో భారత మహిళల జట్టు కొత్త చరిత్ర లిఖించింది. టోర్నీ చరిత్రలో తొలిసారి కాంస్య పతకాన్ని ఖాతాలో వేసుకుంది. బుధవారం జరిగిన సెమీఫైనల్లో జపాన్ చేతిలో 1-3 తేడాతో ఓటమితో భారత్‌కు కాంస్య దక్కింది. మరోవైపు పురుషుల క్వార్టర్స్‌లో భారత్ 3-1తో కజకిస్థాన్‌పై గెలిచి వరుసగా మూడోసారి కాంస్య ఖాయం చేసుకుంది. గురువారం జరిగే సెమీస్‌లో చైనీస్ తైపీ లేదా జపాన్‌తో భారత్ తలపడుతుంది. మహిళల పోరు విషయానికొస్తే నాలుగో సీడ్ జపాన్ జట్టుకు భారత్ దీటైన పోటీనివ్వలేకపోయింది. దీనికి తోడు విదేశీ కోచ్ మాసిమో కొస్టాటినీ లేకపోవడం, టాప్ ర్యాంకర్ ఆకుల శ్రీజను బెంచ్‌పై ఉంచడం భారత్ గెలుపు అవకాశాలను దెబ్బతీసింది.

Printed,Published & Owned by SHAIK SHAHANAZ, Printed at SUPER PRINTERS Web offset Printers 2-3-655/C/118,Azad Nagar,Amberpet Circle 23,HYDERABAD -500113(T.S.), and Published D.No: 10-2-287/1/,Ground Floor,Santhinagar,A.C Guards,Masabtank,HYDERABAD - 500028,State TELANGANA (India). Editor: **SHAIK SHAHANAZ**, Phone: 9246213493,Email : navabhoomidaily@gmail.com,navabhoomi1@gmail.com **RNI No: TEL TEL: 82083**